

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 167 పేజీలు : 10+4 వెల : 6.50


మంత్రులతో వచ్చి పవార్‌ను కలిసిన అజిత్ 5లో

లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయేలోకి జెడిఎస్

## బెంగళూరు.. ఢిల్లీలో
# మెగా'రాజకీయ'షో







**ఇటు విపక్షాలు, అటు అధికార పక్షం 'బల ప్రదర్శన'కు సిద్ధం**

**విపక్ష శిబిరంలో 24, అధికార పక్ష శిబిరంలో 30 పార్టీలు!**

**పాత, కొత్త మిత్రుల కలయికగా రెండు సమావేశాలు**

**నేటి విపక్ష కూటమి భేటీకి రానున్న సోనియా గాంధీ, కేజ్రీవాల్**

రేపటి ఎన్డీఎ సమావేశానికి ఎన్సీపి అజిత్, జనసేన, లోక్ జనశక్తి పార్టీలు కూడా..







**న్యూఢిల్లీ, జులై 16:** సార్వత్రిక ఎన్నికలకోసం అధికారవిపక్షాలు ఇప్పటినుంచే తమ రాజకీయ విన్యాసాలనుప్రారంభించాయి. ప్రధానిమోడీ నేతృత్వంలోని ఎన్డీయే మిత్రపక్షాలకూటమి భారీ వ్యూహానికి శ్రీకారంచుడుతుంటే ఇప్పటికే తొలివిడత సమావేశం ముగించి రెండో విడత సమావేశానికి సిద్ధం అవుతోంది 24 విపక్షాల కూటమి. ఎన్డీయేకు ప్రధాని మోడీ నేతృత్వం వహిస్తుంటే విపక్షాలకూటమి మొన్నటివరకూ బీహార్ సీఎం నితీష్‌కుమార్ సారథ్యం వహించారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీప్రకంపనలు చోటుచేసుకోవడం ఎన్సీపీ నిట్టనిలువనా చీలి అజిత్‌పవార్ ఆధ్వర్యంలో 39 మంది ఎమ్మెల్యేలు షిండే బిజెపి ప్రభుత్వంలో కలిసి పదువులు పొందడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ చెక్కుచెదరని విపక్షం తమకు 24 ప్రధాన రాజకీయ పార్టీలు హాజరవుతున్నాయని ప్రకటించింది. ఢిల్లీఅధికారుల బదలీలు, నియామకాలపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆర్డినెన్స్‌కు ≫2



ఆదివారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై

# వైభవంగా బోనాలు వేడుక

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్

బంగారు బోనం సమర్పించిన మేయర్ విజయలక్ష్మి

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), జూలై 16 ప్రభాతవార్త:** బొట్ల బొట్ల బోనాలు, శివసత్తి, పోతరాజుల నృత్యాలు, డప్పు దరువులు, బ్యాండ్ మేళాలు, వేషాధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వచ్ఛంద సంస్థల ఆహ్వానాలతో పాతనగరంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు అద్ధం పట్టే లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి బోనాల జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగాభక్తిశ్రద్ధలతో జరిగాయి. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులు, ప్రత్యేక ≫2

## మెండుగా కరెంటు
# నిండుగా పంటలు



ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

బిఆర్ఎస్ హయాంలో అన్నపూర్ణగా మారిన తెలంగాణం

కాంగ్రెస్ హయాంలో ఎప్పుడైనా కరెంటు బాగుందని అన్నారా?

**ఉచిత విద్యుత్‌పై ఎంత చర్చ జరిగితే బిఆర్ఎస్‌కు అంత మేలు: మంత్రి హరీష్‌రావు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై16:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని బిఆర్ఎస్ నేత,మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హరీశ్‌రావు సమక్షంలో జహీరాబాద్,సంగారెడ్డి జిల్లాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలు బిఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ సంఘం నేతలు బిఆర్ఎస్‌లో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎకరానికి 3 గంటలు కరెంట్ చాలంటున్నారని, వ్యవసాయం దండుగ అన్న చంద్రబాబు నాయుడికి రేవంత్‌రెడ్డి అసలైన వారసుడిగా మారారని ఆరోపించారు. రేవంత్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉచిత కరెంట్ ఉత్త కరెంట్ అని అనలేదా? ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో కరెట్ లేదని, ఎవరైనా చనిపోతే స్నానాలు చేద్దామంటే కూడా నీళ్లు ఉండటం లేదని ఎమ్మెల్యేగా ఉండి రేవంత్ మాట్లాడారని పేర్కొన్నారు. ఆయన పార్టీ మారంగానే మాట మార్చిండని దుయ్యబట్టారు. గత పదేళ్ల కాంగ్రెస్ పాలనలో కరెంట్ బాగుందా? 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కరెంట్ బాగుందా? చూసి ప్రజల్ని ఓటు వేయాలని అడుగుదామన్నారు.కాంగ్రెస్ పాలనఅంటే కాలిపోయేమోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ కోసం నాడు కళ్లల వత్తులు పెట్టుకుని చూడాల్సిన పరిస్థితి ఉండేనని తెలిపారు. గీతారెడ్డి మంత్రిగా ఉన్న జహీరాబాద్ ప్రాంతంలో కరెంట్ కోతలు, కెసిఆర్ పాలనలో నిండైన కరెంట్, నిండైన పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. మా 9 ఏళ్ల పాలనలో ఎన్నడైనా కరెంట్ వస్తలేదని అసెంబ్లీలో మాట్లాడారా? కరెంట్ ఫుల్లు కాబట్టి మాట్లాడలేదన్నారు. గతంలో కాంగ్రెస్ వాళ్ల అధికారంలో ఉంటే తెలుగుదేశం వాళ్లు, తెలుగుదేశం వాళ్ల అధికారంలో ఉంటే కాంగ్రెస్ వాళ్ల కందెనలు పట్టుకొని అసెంబ్లీకి వచ్చేవారని గుర్తు చేశారు. కాలి కుండలతో ఎండిపోయిన పంటలతో అసెంబ్లీకి వచ్చేవారని, పేర్కొన్నారు. 9 ఏండ్లలో ఎన్నడైనా ప్రతిపక్షాలు మాట్లాడాయా మీ పరిస్థితి కుడిదల పడ్డ ఎలుక లెక్క అయ్యిందని తెలిపారు. మూడు గంటల చాలని దొరికిపోయావని, నాలుక కొరుక్కున్నవు దాన్ని బుకాయించడానికి అడ్డం పొడుగు మాట్లాడుతున్నవు అని రేవంత్‌ను తప్పుపట్టారు. కెసిఆర్ పాలనలో అద్భుతమైన పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు 3 గంటలు కరెంట్ కావాలో... 24 గంటలు కావాలో తెలియదా? అని ప్రశ్నించారు. ≫2

## రాహుల్‌కి ఎడ్లు, వడ్లు తెలుసా?



జగిత్యాలలో ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ పార్టీ**

**కరెంటు,ఎరువుల కోసం రోడ్డెక్కిన రైతులు**

**రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ఏజెంట్**

**రైతు వేదికల వద్ద కాంగ్రెస్ వ్యతిరేక తీర్మానాలు చేయాలి: మంత్రి కెటిఆర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతాంగాన్ని దగా చేస్తూ,5 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ రైతులను అరిగోసా పెట్టిందని ఏనాడు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ మరోసారి రైతులను ముంచేందుకు రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ చాలు అనడం సరికాదని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన మంత్రి కెటిఆర్ అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ మూడు పంటలు కావాలా మూడు గంటల కరెంటు కావాలా అని మంత్రి కెటిఆర్ అన్నారు.టిపిసిసి రేవంత్‌రెడ్డి మాటలే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అని ప్రశ్నించారు.ఐదు దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ రైతులను రాచిరంపాన పెట్టిందని,రాహుల్‌గాంధీకి ఎడ్లు,వడ్లు తెలువదని, పబ్బులు క్లబ్‌లే తెలుసని,రాహుల్‌గాంధీ లీడర్ కాదు,రీడర్ అని అన్నారు.80 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి,శ్రీధర్‌బాబు,ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు సమాధానం చెప్పాలన్నారు.రానున్న పదిరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణ చెప్పేలా తీర్మానాలు చేస్తామన్నారు.టిఆర్ఎస్ విధానం మూడు పంటలని,కాంగ్రెస్ పార్టీ విధానం మూడు గంటల కరెంటని ఏద్దేవా చేశారు.ఉచిత కరెంటుపై ప్రజా క్షేత్రంలో చర్చకు సిద్దమని,ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలన,9 ఏండ్ల సిఎం కెసిఆర్ పాలనపై చర్చించుకుందామన్నారు.ఎస్సారెస్పీ నుండి నీరు రాకపోయినా కాళేశ్వరం ప్రాజెక్టు నుండి అనేక పంపౌజులు నిర్మించాలని వాటితోనే భూగర్భ జలాలు పెరిగి వ్యవసయానికి నీరు అందుతుందన్నారు.2014 ముందు రైతులకు వ్యవసాయాన్నికి విద్యుత్ లేక సమయానికి ఎరువులు లేక విత్తనాలు లేక రోడ్లు ఎక్కి దర్నాలు చేశారని 2014 తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఎరువులు,విత్తనాలు సకాలంలో అందజేస్తూ రైతాంగాన్ని ఆదుకుంటున్నామన్నారు.భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్తుతో పాటు 24 గంటల వ్యవసాయానికి విద్యుత్ అందజేశారు.తెలుపాలన్నారు రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ఎజెంట్ ≫2

## కాంగ్రెస్ 'కొల్లాపూర్' బహిరంగ సభ వాయిదా

తెలంగాణ పర్యటనపై స్పష్టత ఇవ్వని ప్రియాంక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 16:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కాంగ్రెస్ సభవాయిదా పడింది. ఈనెల 20న జరగాల్సిన సభను మరొక రోజు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూపల్లి కృష్ణారావుతో పాటు పలువురు ఇతర పార్టీ నాయకులు ప్రియాంకగాంధీ సమక్షంలో హస్తంపార్టీలో చేరేందుకు పాలమూరు ప్రజా భేరి పేరున సభ నిర్వహించాలని పిసిసి నిర్ణయించింది. అయితే పాలమూరు సభకు ఆహ్వానిస్తూ... కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఈనెల మొదటి వారంలోనే లేఖ రాసింది. కానీ ఇప్పటి వరకు ప్రియాంకగాంధీ షెడ్యూల్ ఖరారు కాలేదు. దీంతో సభను వాయిదా వేసుకోవాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 20వ సభ నిర్వహించేందుకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంటగ్ మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలోని ఒ కమిటీని పీసీసీ వేసిది. అదే విధంగా సభ నిర్వహణతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి జన సమీకరణ చేసేందుకు ఇన్‌చార్జ్‌లను కూడా నియమించింది. ఈ క్రమంలో ప్రియాంకగాంధీ షెడ్యూల్ ఖరారు కాకపోవడంతో సభ వాయిదా పడినట్లు ఏఐసిసి నుంచి పిసిసికి, ఉమ్మడి పాలమూరు జిల్లా నాయకులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. అయితే ఈనెల 23 లేదా 28 లేదా 30న ఈ మూడు రోజుల్లో ఏదో ఒకరోజుసభ నిర్వహించేందుకు ≫2

## రైతుల పేరుతో రాజకీయమా?



**'వేదిక'లో ప్రభుత్వం తీరును ఎండగట్టండి**

రుణమాఫీ ఇక హుళక్కి!

**రైతులకు పిసిసి చీఫ్ రేవంత్ బహిరంగ లేఖ**

**హైదరాబాద్ జులై 16 ప్రభాతవార్త:** రైతు వేదికలపై రాజకీయాలు చేసేందుకు సిద్ధమైన బిఆర్ఎస్ సర్కార్‌ను నిలదీయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రుణమాఫి అమలు కాలేదని, ధాన్యం అమ్మిన డబ్బుల బకాయిలు చెల్లించలేదని ఆయన ఆరోపించారు. పోడు భూముల పట్టాల వంటి రైతు సమస్యలు పరిష్కరించుడో..! బిఆర్ఎస్ బొందపెట్టుడో తేల్చుకొందాం...అంటూ ఆయన రైతులకు ఆదివారంనాడు బహిరంగ లేఖ రాశారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఎక్కడికక్కడ ప్రశ్నించాలని, రాబోయే ఎన్నికకలలో గద్దె దింపాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు ఈ మేరకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాస్తూ రుణమాఫీ, కెసిఆర్ రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాల కార్యాచరణకు పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీ కోసం ఇన్నాళూ కళ్ళుకాయలు కాసేలా ఎదురు చూశాం. చివరి బడ్జెట్ ప్రవేశపెట్టడం అయిపోయింది. ఇక రుణమాఫి చేయబోదన్న విషయం స్పష్టత వచ్చేసింది. రైతులనుమోసం చేసే విషయంలో కెసిఆర్ ది ఆల్‌టైం రికార్డు. రాష్ట్రంలో రుణమాఫికి అర్హులైన రైతుల సంఖ్య 31 లక్షలు ఉండగా వారికి 20వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫి చేయాల్సి వుంది. అయితే గత నాలుగున్నర ఏళ్ళుగా నిలువునా రైతులను మోసం చేసిందని ఆయన ఆరోపించారు.కెసిఆర్ మాటలకు మోసపోయి అప్పుల ఊబిలో చిక్కిన మన సహచరులు దిక్కు తోచని స్థితిలో ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని జారీ చేసిన ఆదేశాలు ≫2

## ఎంసెట్ ఇంజినీరింగ్‌లో
# 70వేలు పైనే సీట్లు

మొత్తం సీట్లలో 85.48 % కేటాయింపు

కంప్యూటర్ సైన్స్‌లో 94.20% సీట్లు

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** తెంగాణ ఎంసెట్-2023 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. మొత్తం సీట్లలో 85.48 శాతం సీట్లను కేటాయించారు. రాష్ట్రంలోని 3 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 28 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 173 ఇంజనీరింగ్ కాలేజీల్లో 82,666 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 70,665 సీట్లను మొదటి విడతలో కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 12,001 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం సీట్లలో 85.48 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో 76,821 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో 75,708 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 70,665 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 16 యూనివర్సిటీ కాలేజీలు ఉండగా వాటిలో 5176 సీట్లకు గానూ 4406 సీట్లను మొదటి విడతలో కేటాయించారు.. మరో 770 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 85.12 శాతం ≫2



## అడుగంటుతున్న జలాశయాలు!

ఎగువన అక్రమ ప్రాజెక్టులతో తెలంగాణకు నీటి ఎద్దడి

రుతుపవనాలు వచ్చినా, అతితక్కువ వర్షపాతం

పదేళ్ల క్రితంనాటి దుర్భిక్ష సూచనలు

కాళేశ్వరం నుంచి పంపింగ్ సైతం అంతంత మాత్రమే

**హైదరాబాద్ జులై 16 ప్రభాతవార్త:** ఎగువన ఉన్న కర్నాటక మహారాష్ట్ర కృష్ణా,తుంగభద్ర,గోదావరి వాటి ఉపనదులపై అక్రమంగా ప్రాజెక్టులు నిర్మాణం చేయడంతో తెలంగాణ ప్రాజెక్టులకు నీటి ఎద్దడి ఏర్పడింది. ఎగువ ఉన్న మంచినీటి అవసరాలపేరుతో ప్రాజెక్టులు కడుతూ దొంగచాటుగా సాగునీటికి ఉపయోగిస్తుండటంతో ఈ పరిస్థితి ఏర్పడుతుంది. గోదావరి నదిపై గైక్వార్డు ప్రాజెక్టు తరువాత ఎస్సారెస్పీ వరకు గతంలో ప్రాజెక్టులు వుండేవి కావు. గత ఇరువై ఏళ్ళలో బాబ్లీ వరకు అనేక అక్రమ ప్రాజెక్టులు కట్టడంతో ఎస్సారెస్పీ ఎండి తాంబాలంగా మారింది. కృష్ణా నదిపై తుంగభద్రపై అక్రమ ప్రాజెక్టులు కట్టడంతో 2015లో అత్యంత తక్కువ వరద శ్రీశైలంలోకి వచ్చింది. 73.75 టిఎంసిల నీరు మాత్రమే 2015 నీటి సంవత్సరం శ్రీశైలంకు వచ్చిన నీరు. ఇపుడు ఋతుపవనాలు ముఖంచాటేయడంతో కృష్ణా,గోదావరినదుల పరిధిలోని ప్రాజెక్టులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. నైరుతి రుతుపవానాలు 14 రోజుల ఆలస్యంగా ప్రవేశించాయి. జూన్ 1 నుంచి జూలై 16వరకు సాధారణ వర్షాపాతం 237.5కాగా వాస్తవానికి193.3 వర్షాపాతం నమోదైంది. 19శాతం తక్కువర్షాపాతం. గత సంవత్సరం ఇదే కాలంనాటికి 531 ఎం.ఎం వర్షాపాతం ≫7

# వైభవంగా బోనాలు వేడుక



ఆదివారం హైదరాబాద్ పాతబస్తీలో లాల్‌దర్వాజ ఆలయం వద్ద బోనాల ఉత్సవాల దృశ్యం

≫ పూజల మధ్య బోనాల జాతర ఉత్సవాలు భక్తుల కోలాహలం మధ్య వైభవంగా కొనసాగింది. ఆడపడుచులు తలపై బొట్ట బొట్ట బోనాలను పాత్రలతో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. పాతబస్తీలోని ఆయా దేవాలయాల వద్ద కమిటీ ప్రతినిధులు మహిళల కోసం ప్రత్యేకంగా "క్యూలైన్‌లు, భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. అన్ని దేవాలయాలలో ఉదయం 6 గంటల నుంచే అమ్మవారికి బోనాలను సమర్పించడానికి మహిళలు బారులు తీరి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. పోలీసులు సిసి కెమెరాలు అడుగడుగునా ఉంచి ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.

పాతబస్తీ లాల్‌దర్వాజలో గల చారిత్రాత్మక శ్రీ సింహవాహిణి మహంకాళి అమ్మవారికి ఉదయం మాజీ హోంశాఖమంత్రులు దేవేందర్ గౌడ్ కుటుంబసభ్యులే అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆనవాయితీగా వస్తున్న తొలిబోనం సమర్పణను మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ కుటుంబసభ్యులు అమ్మవారికి తొలిబోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాతబస్తీలోని ఏడు ప్రధానమైన దేవాలయాలలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ సురభి వాణి, నగర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డి, సినీనటి వైష్ణవి, మాజీ ఇండియన్ క్రికెటర్ మిథాలిరాజ్ బంగారు బోనం సమర్పించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, టిటిడిపి అధ్యక్షులు కాశాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, పార్లమెంట్‌సభ్యులు రాంచందర్ రావు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, సర్వే సత్యనారాయణ, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస రావు తదితరులు సింహవాహిణి మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరవాసులు పాతబస్తీలోని అన్ని దేవాలయాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు బోనాలు సమర్పించి అందరిని చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఆలయాలకు చేరుకున్న ప్రముఖులను ఆలయ కమిటీ ప్రతినిధులు రాజేందర్ యాదవ్, అరవింద్ గౌడ్, కె.వెంకటేష్, మారుతీయాదవ్, కాశీనాథ్ గౌడ్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ఈసారి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పిలుపు రాలేదు

### ఇది నాకు కొత్తేమీ కాదు, బోనాలు వేడుకలో గవర్నర్ తమిళిసై అసంతృప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై16:** గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి బోనాల వేడుకలకు ఎలాంటి ఆహ్వానం తనకు అందలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అయినా ఇది తనకు కొత్తేమీ కాదని, గత కొద్దిరోజులుగా జరుగుతున్న తంతేనని గవర్నర్ తమిళిసై నిట్టూర్పు వెలిబుచ్చారు. ప్రభుత్వ ఆహ్వానం అందినా, అందకపోయినా తాను హ్యాపీ అని... తెలంగాణ ప్రజలే తనకు పరివార్ అని గవర్నర్ తమిళిసై చెప్పడం గమనార్హం. అందుకే రాజ్‌భవన్‌లో బోనాల వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఆమె చెప్పారు. లాల్‌దర్వాజ బోనాల సందర్భంగా ఆదివారంనాడు గవర్నర్ తమిళిసై బోనం ఎత్తుకు న్నారు. గవర్నర్ నివాసం నుంచి ఊరేగింపుగా రాజ్‌భవన్‌లోని నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో గవర్నర్ బోనం సమర్పించి వడి బియ్యం పోశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు జరుపుకొంటున్నారని... ప్రజలకు అన్ని సౌకర్యాలు అందాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

## ఎంసెట్ ఇంజినీరింగ్‌లో 70వేలు పైనే సీట్లు

≫ సీట్లు కేటాయించారు. ఇక 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1497 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1124 సీట్లను కేటాయించారు. మరో 373 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 75.08 శాతం సీట్లను కేటాయించారు. ఇక రాష్ట్రంలో ఉన్న 155 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 75,993 సీట్లకు గానూ 65,135 సీట్లను కేటాయించారు. మరో 10,858 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 85.71 సీట్లను కేటాయించారు. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 173 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 82,666 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 70,665 సీట్లను కేటాయించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 5043 మందికి సీట్లు కేటాయించలేదు. మొదటి విడత సీట్ల కేటాయింపులో 5576 సీట్లను ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు ఉన్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 22 లోపుగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సీటు పొందిన విద్యార్థులు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయ్యే లోపు ఆగస్టు 9నుంచి 11 లోపుగా ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 55,876 సీట్లు ఉండగా వాటిలో 52,637 సీట్లు మొదటి విడతలో కేటాయింపు చేశారు.మరో 3239 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 94.20 శాతం సీట్లు మొదటి విడతలోనే కేటాయించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్‌లో 17,274 సీట్లు ఉండగా.. వాటిలో 13,595 సీట్లు కేటాయించారు. మరో 3679 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 78.70% సీట్లను మొదటి విడతలో కేటాయించారు. సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 8261 సీట్లు ఉండగా.. వాటిలో 3642 సీట్లు కేటాయించారు. మరో 4619 సీట్లు ఖాళీగా ఉన్నాయి.ఈకోర్సుల్లో కేవలం 44.09% మాత్రమే సీట్లను మొదటి విడతలో కేటాయించారు. ఇక ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1255 సీట్లు ఉండగా..వాటిలో 791 సీట్లను కేటాయించారు. మొత్తంగీట్లలో 63.03% సీట్లను కేటాయించారు. ఇక ఓవరాల్‌గా కన్వీనర్ కోటాలో 82,666 సీట్లకు గానూ 70,665 సీట్లను కేటాయించారు. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా జులై 24, 25 తేదీల్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

## బైక్ అదుపు తప్పి ఇద్దరు దుర్మరణం

**దుండిగల్, జులై 16 ప్రభాతవార్త :** బైక్ అదుపు తప్పి స్థంబాన్ని ఢీకొనడంతో ఇద్దరు దుర్మరణం చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది.పోలీసులు తెలిపినవివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌కు చెందిన యువరాజ్(38), బహాదూర్‌పల్లికి చెందిన నాయుడు (21) స్నేహితులు. యువరాజ్ ఫ్యాబ్రికేషన్‌లో పనిచేస్తుండగా, నాయుడు టెక్‌మహీంద్రాలో పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. అదివారం రాత్రి 9గంల సమయంలో యువరాజ్, నాయుడు బైక్(టిఎస్08జెకె8509)పై బహాదూర్‌పల్లి చౌరస్తాకు వెళ్ళి తిరిగి గండిమైసమ్మకు వస్తుండగా టెక్‌మహీంద్రా ఫైలాన్ సమీపంలో బైక్ అదుపు తప్పి స్థంబాన్ని ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతుల పేరుతో రాజకీయమా?

≫ కాంతాలకు మాత్రమే పరిమితమైనాయని రేవంత్ రెడ్డి ఎత్తి చూపారు. జూన్ 15నాటికి ధాన్యం సేకరణ బకాయిలు రూ 6,800 కోట్లు వున్నాయని రైతులకు గుర్తు చేశారు. గత తొమ్మిది ఏళ్ళుగా అసైన్డ్‌భూములు లక్షల ఎకరాలను ప్రభుత్వం లాక్కొందని కానీ దళిత,గిరిజనులకు భూములు పంచలేదని ఆయన తీవ్ర ఆగ్రహం లేఖలో వ్యక్తం చేశారు. ఎన్నికల సమీపిస్తుండటంతో పోడు భూములకు పట్టాలపై కెసిఆర్ ప్రభుత్వం హడావిడి మొదలు పెట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11.50లక్షల ఆదివాసీలు పోడుభూములు పొందటానికి అర్హులు కాగా నాలుగు లక్షల మందికి పట్టాలు ఇచ్చినట్లు చేసి చేతులు దులుపుకుందని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఎరువులు ఫ్రీగా ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన లేఖలో పేర్కొన్నారు. 24 గంటల ఉచిత అని 10గంటలు కూడా కరెంటు ఇవ్వడంలేదని ఆరోపించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లలో లాగ్ బుక్ లే దీనికి సాక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఈ ఆధారాలను బయటపెట్టడంతో ప్రభుత్వం ఉలిక్కిపడిందని రేవంత్ తెలిపారు. ధాన్యం కొనుగోలు పై కేంద్రం,రాష్ట్రప్రభుత్వం దొంగాట ఆడుతున్నారని మండిపడ్డారు. రైతులను మోసం చేయడంలో కెసిఆర్ ది ఆల్ టైం రికార్డు అని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతు వేదికల సాక్షిగా రాజకీయానికి బిఆర్‌ఎస్ నేతలు వస్తున్నారని ఆ రైతు ద్రోహులకు బుద్ధి చెప్పడానికి ఇదే సదవకాశమని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో సమస్యలపై నిలదీసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రైతు రుణమాఫీ ఎప్పుడ ప్రశ్నించాలని కోరారు. ధాన్యం డబ్బులు ఎప్పుడు జమచేస్తారని నిలదీయాలని ఆయన రైతులను కోరారు. పోడు పట్టాలు ఎప్పుడు ఇస్తారని గళం విప్పాలని ఆయన లేఖలో రైతులను కోరారు.

## కాంగ్రెస్ 'కొల్లాపూర్' బహిరంగ సభ వాయిదా

≫ సిద్ధంగా ఉండాలని కూడా ఏఐసిసి సూచించినట్లు సమాచారం. అప్పటికే ప్రియాంక గాంధీ పర్యటన ఖరారు కాకపోయినట్లయితే ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే... తెలంగాణ పర్యటనకు రావడం ఖాయమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు కొల్లాపూర్ వేదికగా జరిగే పాలమూరు ప్రజాభేరిలో పలువురు కీలక నేతలు.... కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. వీరిలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు,నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి చెందిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఆయన కుమారుడు రాజేశ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు. వీరితో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జోరుగా సాగుతోంది.



ఆదివారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ అయిన కెనడా డిప్యూటీ ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్

# మెగా'రాజకీయ'షో

≫ మద్దతిచ్చే ప్రశ్నేలేదని కాంగ్రెస్ పార్టీ తేల్చిచెప్పడంతో విపక్ష కూటమి సమావేశాల్లో పాల్గొంటామని ఆమ్ ఆద్మీపార్టీకూడా వత్తాసుపలికింది. దీనితో విపక్షాలకు 24 పార్టీలు కూటమిగా వస్తే, ఎన్డీయే కూటమిలో ఇపుడు 30 పార్టీలు ఉంటాయని బిజెపి గర్వంగా పేర్కొంటున్నది. ఈనెల 17వ తేదీ విపక్షాలు బెంగళూరులో సమావేశం కానుండగా ఎన్‌డిఎ మిత్రపక్షాలు మొత్తం ఢిల్లీలోని అశోకా హోటల్‌లో 18వ తేదీ సమావేశం అవుతున్నాయి. ఎన్డీయేపరిధిలోని పార్టీలకే కాకుండా తమతో కలిసి వస్తాయనుకుంటున్న పార్టీలకు సైతం ఎన్డీయేలు ఆహ్వానం పలికింది. వీటిలో రామ్‌విలాస్‌పాశ్వాన్ స్థాపించిన ఎల్జేపీ పార్టీ అధినేత చిరాగ్‌పాశ్వాన్, ఎస్‌బిఎస్‌పి పార్టీ అధినేత రాజ్‌భర్‌లకు కూడా ఆహ్వానాలు అందాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని జనసేనఅధినేత పవన్ కళ్యాణ్‌ను కూడా పమావేశానికి రావాలని ఆహ్వానాలు పంపించారు. అంతేకాకుండా ప్రధానిమోడీతో భేటీ అయ్యేందుకు వీలుగా పవన్ తన పర్యటనను కూడా ఏర్పాటు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇక సోమవారం నిర్వహించే విపక్ష కూటమి సమావేశంలో పార్టీలమధ్య ఉన్న అభిప్రాయభేదాలను చర్చించి పరిష్కరించుకోవడం ఒక ఎత్తు కాగా సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పార్టీలు ఒక్కటవుతున్నాయి. అయితే అందుకు ధీటుగా ఎన్డీయే కూడా భారీ సమావేశం ఏర్పాటుచేసింది. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ప్రధాని మోడీ ఇతర కూటమి మిత్రులు హాజరవుతారు. కొత్త మిత్రులనను కూడా ఈసమావేశానికి ఆహ్వానించింది. ఎన్డీయేలో ఉన్న అన్ని పార్టీలు కూడా పార్లమెంటులోప్రాతినిధ్యం వహించడంలేదు. బీహార్‌నుంచి నలుగురునేతలు వస్తున్నారు. ఎల్జేపినుంచి చిరాగ్‌పాశ్వాన్, హిందూస్థాన్ ఆవామ్‌మోర్చానుంచి జితన్‌రామ్ మాంఝీ, రాష్ట్రీయ లోక్‌సమతాపార్టీ అధ్యక్షుడు ఉపేంద్రసింగ్ కుష్వాహా, వికాశ్‌శీల్‌ఇన్‌సాన్‌పార్టీ అధ్యక్షుడు ముకేష్ సహానీలు హాజరవుతామని ప్రకటించారు. ఈపార్టీలను కూడా ఎన్డీయేలో కలుపుకుంటామని బిజెపి ఇప్పటికే ప్రకటించింది. మాజీ సిఎం అఖిలేష్ యాదవ్ మిత్రపక్షం ఓంప్రకాష్ రాజ్‌భర్‌కూడా వస్తున్నారు.యుపిలోని మావు జిల్లాలోని ఘోసపి ఎమ్మెల్యే సమాజ్‌వాదిపార్టీ ప్రతినిధి దారాసింగ్ చైహాన్ ఇప్పటికే పార్టీకి అసెంబ్లీకి రాజీనామాచేసి బిజెపిలోచేరారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ, బాదల్‌కుటుంబం ఆధ్వర్యంలోని శిరోమణి అకాలిదళ్ పార్టీలు ఈసారి ఎన్డీయేలో భాగస్వాములు కావడం కష్టమేనని తెలుస్తోంది. ఈపార్టీలతో బిజెపి కలవకూడదని నిర్ణయించినట్లు సమాచారం. పంజాబ్‌లో ఒంటరిపోరుకు సిద్ధం అవుతోంది,ఆంధ్రప్రదేశ్‌లో పవన్‌కల్యాణ్ నేతృత్వంలోని జనసేనపార్టీతో కలిసి వెళ్లేందుకు నిర్ణయించింది. ప్రస్తుతంఎన్డీయేలో 24 పార్టీలున్నాయి. బిజెపి, ఎఐఎడిఎంకె, శివసేన షిండే,ఎన్‌పిపి, ఎనడిపిఅపి, ఎస్‌కెఎం, జెజెపి, ఐఎంకెఎంకె, అజ్‌సూ, ఆర్పీఐ, ఎంఎన్‌ఎఫ్, టిఎంసి, ఐపిఎఫ్‌టిత్రిపుర, బిపిపి బోడోపీపుల్స్ పార్టీ, పిఎంకె, ఎంజిపి గోవా, అప్నాదళ్, అసాం గణపరిషద్, రాష్ట్రీయ లోక్‌జనశక్తిపార్టీ, నిషాద్‌పార్టీ, ఉపిపిఎల్, ఐఆర్‌ఎన్‌సిరంగస్వామి పుదుచ్చేరి కాంగ్రెస్‌పార్టీ, ధిండ్సా నేతృత్వంలోని శిరోమణి అకాలిదళ్ సంయుక్త పార్టీ, పవన్‌కళ్యాణ్‌జనసేనలున్నాయి. ఇపుడు కొత్తగా నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఎన్సీపీ అజిత్‌పవార్ వర్గం, లోక్‌జనశక్తిపార్టీ, మాంఝీ హిందూస్థానీ ఆవామి మోర్చా, రాష్ట్రీయ లోక్‌సమతాపార్టీ, విఐపి, ఎస్‌బిఎస్‌పిలుకొత్తగా ఎన్డీయేలో వచ్చిచేరుతున్నాయి. పెరుగుతున్న నిత్యాసవరాలు, నిరుద్యోగం వంటి సమస్యలపైనే కాకుండా ప్రతిపక్ష రాజకీయపార్టీలపైనా, విపక్ష నేతలపైనా కక్షపూరిత వైఖటితో కేంద్ర దర్యాప్తుసంస్థలను దుర్వినియోగంచేయడంపై విపక్షాలు ఇపుడు గొంతెత్తుతున్నాయి. అలాగే ఉమ్మడిపౌరశిక్షాస్మృతిని కూడా తీవ్రంగా వ్యతిరేకించేందుకు సిద్ధం అవుతున్నాయి. విపక్ష కూటమిలో ఇపుడు శరద్‌పవార్, బీహార్‌సిఎంల రాకపైనే ఉత్కంఠ రేపుతోంది. అలాగే ఆర్జెడీనేత తేజస్వియాదవ్, జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మహబూబాబా ముఫ్తిలు ఇప్పటికే మద్దతు పలికారు. అలాగే డిఎంకె, పశ్చిమబెంగాల్‌నుంచి టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ, జార్ఖండ్ నుంచి హేమంత్‌సోరెన్, ఛత్తీస్‌ఘర్ సిఎం భూపేష్ భాగెల్, ఇపుడు కొత్తగా ఆమ్ ఆద్మీపార్టీలు విపక్ష కూటమితోనే కొనసాగుతున్నాయి. మొత్తంగాచూస్తే రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం విపక్షాలు ఇప్పటినుంచే తమతమ కసరత్తులు ప్రారంభించినట్లు ఈ మెగా షో స్పష్టంచేస్తోంది. ఈ మెగా షోకు బిఆర్‌ఎస్ ఎటువైపు మొగ్గుచూపుతుందన్నది అర్థం కావడంలేదు. స్వతంత్రంగానే ఎన్నికలబరిలో నిలిచేందుకు వీలుగా ఈపార్టీ ఇతర రాష్ట్రాలపైనా ఫోకస్ పెంచింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:16/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 176375
2nd Prize Rs.7000/- 24732
3rd Prize Rs.3500/-
24044 27450 40371 58287 58831
59523 80400 80961 86670 89558
4th Prize Rs.200/-
1616 2967 3897 4487 5713 6463 6928
8157 9515 9963
5th Prize Rs.100/-
1161 1670 2219 2393 2844 4948 6251
6376 8041 8210
6th Prize Rs.50/-
0047 1427 3719 5410 6806 8223 9355
0086 1461 3799 5515 6865 8236 9444
0293 1603 3818 5691 6964 8339 9589
0545 1633 4008 5705 7085 8544 9597
0583 2300 4214 6021 7261 8549 9653
0637 2461 4431 6101 7276 8653 9682
0651 2467 4489 6209 7313 8671 9819
0703 2593 4877 6344 7326 8744 9886
0963 2989 4879 6439 7483 8781 9911
0965 2993 4934 6459 7612 8844 9940
0979 3300 5007 6579 7738 9010
1176 3318 5019 6606 7757 9023
1207 3520 5192 6620 7976 9212
1247 3558 5215 6737 7979 9218
1398 3694 5366 6759 8103 9312

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 839991
2nd Prize Rs.7000/- 30980
3rd Prize Rs.3500/-
00794 05042 35739 41329 53640
62175 79500 89735 93209 93629
4th Prize Rs.200/-
0304 1126 2162 3812 4774 4925 5408
5951 6894 7921
5th Prize Rs.100/-
0057 2551 4630 5014 5150 7574 7594
8633 9565 9756
6th Prize Rs.50/-
0078 1564 2643 4509 5642 6913 8915
0136 1627 2664 4608 5706 6914 8939
0277 1631 2810 4633 5794 7007 9015
0506 1648 2956 4779 5869 7060 9352
0714 1825 2995 4899 5915 7147 9422
0825 1940 3016 4902 5989 7288 9582
0937 1961 3319 4954 6025 7381 9657
0942 1968 3404 5020 6048 7511 9678
0950 2066 3570 5290 6063 7563 9837
0974 2218 3725 5358 6269 7932 9865
1169 2265 4021 5495 6346 7978
1227 2354 4061 5500 6384 8134
1333 2423 4079 5572 6422 8195
1403 2573 4280 5589 6612 8610
1485 2578 4287 5598 6704 8809

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:16/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 574632
2nd Prize Rs.7000/- 77317
3rd Prize Rs.3500/-
11058 36947 46057 53570 62957
74956 77633 80719 81926 93056
4th Prize Rs.200/-
0717 2580 2714 6263 7027 7358 7510
7530 7554 8672
5th Prize Rs.100/-
0110 0242 4620 5327 5369 5599 7168
7279 8543 8608
6th Prize Rs.50/-
0172 1419 2745 4340 6192 7780 9166
0446 1449 2754 4351 6375 7805 9235
0547 1522 2773 4401 6387 7949 9354
0569 1976 3240 4504 6431 8101 9395
0670 1992 3340 4539 6774 8270 9397
0693 2080 3359 4705 6883 8293 9520
0778 2111 3378 4831 7067 8305 9698
0901 2168 3562 4910 7098 8330 9730
0915 2174 3572 5059 7107 8351 9751
0960 2200 3661 5112 7172 8549 9836
1106 2275 3861 5266 7301 8579
1131 2286 3875 5699 7502 8661
1178 2416 3891 5744 7571 8724
1270 2597 3979 5965 7590 8871
1290 2717 4334 6010 7603 9030

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 437486
2nd Prize Rs.7000/- 36478
3rd Prize Rs.3500/-
03391 08270 14120 26469 26749
36218 48201 58107 69232 84149
4th Prize Rs.200/-
0812 0875 1360 1658 4778 7465 8629
8736 8834 9008
5th Prize Rs.100/-
1929 1945 3644 3745 4526 4758 5362
6209 6241 8634
6th Prize Rs.50/-
0119 1468 2880 3858 6292 7481 9200
0133 1574 3031 3877 6427 7535 9239
0283 1617 3052 4036 6462 7569 9264
0351 1642 3074 4378 6654 7587 9266
0399 1770 3110 4380 6692 7633 9306
0448 1824 3256 4636 6755 7782 9355
0450 1862 3406 4907 6757 8133 9528
0687 2156 3460 5035 6772 8177 9577
0862 2234 3521 5102 6929 8403 9793
0896 2243 3535 5133 6976 8823 9825
1001 2259 3638 5205 7014 8852
1101 2269 3660 5484 7150 9004
1163 2445 3766 5575 7151 9062
1309 2506 3826 5597 7225 9101
1414 2556 3848 6061 7336 9139

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:16/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 298954
2nd Prize Rs.7000/- 71639
3rd Prize Rs.3500/-
04033 04401 19313 35451 46990
86524 88459 90402 93385 94871
4th Prize Rs.200/-
0415 0994 1477 1532 2205 5929 6368
7027 9574 9983
5th Prize Rs.100/-
0345 0647 0788 0829 2179 4171 5219
5710 7177 9737
6th Prize Rs.50/-
0037 0871 2846 4117 5518 6899 8730
0192 0957 3034 4299 5653 6975 8760
0211 1458 3124 4324 5663 7272 9073
0260 1562 3216 4370 5696 7327 9215
0292 1582 3252 4383 5755 7402 9234
0333 1778 3311 4384 5773 7699 9437
0457 1787 3373 4529 5866 7890 9465
0498 1838 3375 4562 5923 7913 9667
0534 2085 3429 4884 6015 7934 9698
0574 2098 3489 4916 6249 7948 9892
0646 2121 3509 4991 6341 8076
0665 2374 3855 5111 6408 8145
0673 2407 3972 5355 6514 8338
0795 2635 4027 5374 6584 8363
0860 2763 4059 5434 6724 8621

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 528397
2nd Prize Rs.7000/- 00464
3rd Prize Rs.3500/-
04749 16949 19275 35706 39046
50591 53923 71003 72741 77594
4th Prize Rs.200/-
0480 1577 1846 1910 2804 2999 3391
5126 5289 5923
5th Prize Rs.100/-
0532 1335 1442 1740 5057 7287 7490
7571 7614 9536
6th Prize Rs.50/-
0016 1678 3083 4325 5332 6632 8783
0110 1788 3185 4410 5412 6757 8987
0384 1806 3315 4466 5595 6865 9062
0386 2089 3318 4574 5713 7099 9067
0670 2244 3326 4682 5932 7102 9232
0780 2246 3699 4702 5994 7390 9353
0838 2380 3722 4736 6021 7543 9633
0888 2632 3788 4820 6085 7622 9690
0973 2668 3896 4841 6312 7720 9878
1126 2673 3907 4854 6334 7777 9884
1228 2714 3994 5072 6528 7942
1253 2823 4001 5075 6568 8198
1372 2928 4007 5225 6577 8331
1631 2953 4131 5226 6581 8343
1645 3011 4268 5296 6614 8534

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:16/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 766747
2nd Prize Rs.7000/- 33553
3rd Prize Rs.3500/-
14574 25144 38168 40150 59939
77893 78296 79541 87756 97175
4th Prize Rs.200/-
1393 1596 2014 2755 6858 6907 8441
9498 9607 9867
5th Prize Rs.100/-
0145 0804 2693 3200 4059 4408 6520
7636 8960 9438
6th Prize Rs.50/-
0341 2437 4335 5900 7184 8350 9137
0371 2458 4412 5922 7186 8380 9157
0413 2584 4440 5934 7209 8451 9393
0454 2605 4646 6052 7276 8568 9424
0559 2635 4669 6112 7329 8668 9432
0636 2906 4689 6177 7589 8697 9710
0837 2940 4705 6184 7639 8722 9714
0876 2992 4723 6204 7656 8757 9838
1337 3315 4901 6247 7674 8759 9970
1389 3379 5121 6471 7696 8847 9989
1511 3426 5209 6670 7881 8923
1615 3492 5389 6892 8011 8995
1807 3524 5422 6918 8199 9003
2159 3609 5428 6960 8226 9007
2187 3713 5751 6982 8345 9086

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 252659
2nd Prize Rs.7000/- 76237
3rd Prize Rs.3500/-
00497 15461 17510 40653 48175
62480 71284 74474 89518 91867
4th Prize Rs.200/-
0618 3012 5033 5254 6393 6462 7286
7698 8023 9651
5th Prize Rs.100/-
3267 3967 4045 5977 7561 7719 8374
8894 9840 9856
6th Prize Rs.50/-
0160 1487 2674 4502 6725 8240 9494
0216 1855 2822 4545 6812 8370 9507
0243 1889 2847 4634 7057 8417 9596
0311 1919 3596 4752 7125 8475 9598
0371 1921 3764 4823 7148 8733 9602
0373 1979 3856 4893 7203 8761 9605
0503 2048 3871 5069 7438 8821 9690
0541 2051 3952 5169 7496 8856 9707
0560 2116 4015 5297 7712 8940 9801
0707 2169 4133 5465 7775 9108 9817
0811 2227 4165 5652 7835 9148
0823 2511 4217 6205 7900 9201
1041 2520 4290 6292 7980 9302
1082 2556 4325 6326 8090 9341
1349 2611 4445 6426 8113 9343

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:16/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 434618
2nd Prize Rs.7000/- 53822
3rd Prize Rs.3500/-
09727 14112 29687 32766 39140
55101 55319 65267 77381 85198
4th Prize Rs.200/-
1506 2054 2799 3650 5868 6503 6711
7672 8933 9784
5th Prize Rs.100/-
0934 1255 1432 2345 3273 4068 4375
6560 7407 7615
6th Prize Rs.50/-
0279 1646 2996 4606 6660 7726 9334
0297 1719 3082 4681 6765 7752 9361
0375 1756 3091 4788 6806 7763 9379
0405 1776 3472 4798 6948 7873 9403
0612 1842 3548 4882 6960 8316 9424
0732 1875 3737 5213 6993 8378 9623
0885 1976 3774 5231 7006 8603 9635
1068 2052 3940 5433 7067 8721 9695
1111 2126 3945 5716 7302 8772 9815
1178 2175 3947 5805 7452 8820 9826
1181 2448 4220 5988 7544 9014
1245 2576 4352 6092 7573 9018
1263 2658 4437 6243 7575 9081
1309 2677 4454 6264 7623 9159
1310 2820 4550 6603 7646 9319

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 335685
2nd Prize Rs.7000/- 47743
3rd Prize Rs.3500/-
00826 07704 24426 43043 46314
47145 61951 74452 77652 89588
4th Prize Rs.200/-
1834 1940 4441 4451 4959 6031 6404
7066 7749 8141
5th Prize Rs.100/-
0154 0281 2098 3197 5038 5151 6530
7135 7837 9462
6th Prize Rs.50/-
0098 1661 2842 4711 6226 7470 9194
0156 1713 2977 4739 6228 7479 9330
0426 1742 3178 4806 6413 7643 9347
0532 1814 3350 4919 6707 8175 9438
0556 1847 3526 5152 6768 8233 9441
0679 1878 3589 5179 6934 8306 9573
0810 1953 3825 5338 6978 8341 9624
0841 1971 3834 5347 7058 8422 9730
1165 2212 3838 5553 7064 8607 9865
1213 2283 3863 5636 7172 8758 9937
1252 2551 3871 5642 7209 8868
1350 2639 4339 5759 7271 8938
1409 2733 4387 5875 7287 9008
1444 2754 4434 5912 7358 9117
1621 2830 4542 6180 7451 9165

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:16/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 948828
2nd Prize Rs.7000/- 59691
3rd Prize Rs.3500/-
15780 26832 37934 48171 59346
61214 61439 72623 83736 94808
4th Prize Rs.200/-
0706 1943 2099 2232 2733 3192 5897
5920 7274 9181
5th Prize Rs.100/-
0490 1448 1986 2078 2795 2934 5614
6643 7945 9365
6th Prize Rs.50/-
0199 1637 3349 4432 5297 6602 9075
0276 1762 3491 4444 5386 6655 9086
0360 2150 3546 4458 5413 6729 9261
0550 2181 3584 4464 5664 7071 9291
0551 2186 3601 4473 5721 7256 9331
0594 2429 3698 4476 5758 7313 9355
0697 2465 3737 4679 5831 7595 9453
0701 2480 3742 4746 5886 7883 9533
0826 2569 3933 4766 5922 8101 9758
0930 2621 3936 4888 6030 8111 9934
0957 2688 4066 4924 6054 8119
1028 2797 4190 5032 6104 8459
1339 2822 4201 5176 6108 8866
1503 2962 4320 5191 6330 9015
1612 3020 4422 5288 6391 9060

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 725339
2nd Prize Rs.7000/- 47134
3rd Prize Rs.3500/-
14737 25835 36694 47510 58792
69317 69943 71755 82439 93302
4th Prize Rs.200/-
0817 0828 1213 1384 3459 3802 5285
7702 8737 9948
5th Prize Rs.100/-
0535 1620 3113 3222 4781 4914 4966
8294 8464 9475
6th Prize Rs.50/-
0103 2003 2921 4486 6476 7985 9301
0330 2029 2986 4578 6728 8037 9400
0422 2058 2996 4912 6763 8074 9486
0461 2092 3127 4946 6838 8078 9508
0999 2161 3263 4947 7036 8215 9614
1175 2167 3284 5044 7072 8400 9619
1421 2235 3337 5127 7079 8655 9642
1510 2263 3377 5186 7110 8710 9740
1556 2305 3544 5490 7119 8772 9804
1604 2341 3916 5498 7122 8807 9908
1697 2480 3948 5618 7262 8842
1703 2556 3957 5628 7317 8912
1850 2586 3966 5779 7328 8981
1910 2798 4184 6109 7604 9174
1988 2875 4337 6446 7756 9237

## వారం - వర్జ్యం

**17-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు అమావాస్య రా.10-18; పునర్వసు తె.04-25 వర్జ్యం సా.03-23 ల 05-07 రా.కా.ఉ.7-30 - 9-00 వ యమగండం ఉ.10-30 ల 12-00 వ దుర్ముహూర్తం మ.12-24 ల 1-12; మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** పనుల్లో ఆటంకాలుంటాయి. సామాన్య ధన లాభం.

**కన్య:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆర్థికంగా బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** గృహ లాభం. ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. సహనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఎడ్లు, వడ్లు తెలుసా?

≫ అని తెలంగాణలో చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనా అని పేర్కొన్నారు.సిఎం కెసిఆర్ పరిపాలనలో గ్రామాల అభివృద్ధితో పాటు రైతాంగ సంక్షేమం మహిళల సంక్షేమం ఎంతో కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పే మాటలు ఎవరు వినే పరిస్థితిలో లేదని పేర్కొన్నారు.టిఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రతిగ్రామంలో రైతు వేదికల వద్దరైతులతో కలిసి కాంగ్రెస్ వ్యతిరేకంగా తీర్మాణాలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసం తసురేష్,పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనో హర్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నిండుగా పంటలు

≫ రోజుకింత అభాసు పాలవుతున్నవు, కరెంటు మీద ఎంత చర్చ జరిగితే బిఆర్‌ఎస్‌కు అంత మేలు అని పేర్కొన్నారు. పొన్నాల లక్ష్మయ్య విద్యుత్ మంత్రిగా ఉండే, ఆయన సొంత ఊరు కిలాసపూర్,కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నయ్ అంటే, తాము 7,8 మంది ఎమ్మెల్యేలం పోయామని తెలిపారు. 3 గంటలు కూడా కరెంట్ వస్తలేదు,గంట గంటకు ట్రిప్ అవుతున్నదని నాడు రైతులు గగ్గోలు పెట్టారని, స్వయంగా విద్యుత్ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఊళ్లనే విద్యుత్‌కు దిక్కులేదని అని రైతులు ఏడ్చారన్నారు. అలాంటి పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయా నాటి లెక్క, గోస పడ్డ తెలంగాణ మాకు వద్దని రైతులు ఆలోచిస్తున్నరని పేర్కొన్నారు. నిండైన కరెంట్‌తో మెండైన పంటలు పండే బిఆర్‌ఎస్ పాలన అనుకుంటున్నారని తెలిపారు. కర్ణాటక,చత్తీస్‌గఢ్, రాజస్తాన్ తదితర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల కరెంట్ ఇస్తున్నారా? అక్కడ 6,7 గంటల కరెంట్ కూడా రావడం లేదన్నారు. బోగస్ మాటలు,జూటా మాటలు,పాల్తు మాటలు మాట్లాడుతున్నరు, మొదటి నుంచి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఉందదని ఆరోపించారు. నాడు హైదరాబాద్ రాష్ట్రాన్ని ఏపీలో కలిపింది కాంగ్రెస్ పార్టీయే, 1969లో ఉద్యమం చేస్తే 369 మందిని కాల్చి చంపింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. పోతిరెడ్డి పాడుకు పొక్క పెట్టి క్రిష్ణా జలాలను ఆంధ్రాకు అక్రమంగా తీసుకెళ్లింది కాంగ్రెస్ పార్టీయేనని, తెలంగాణను ముంచే పోలవరం ప్రాజెక్టుకు ముందు ముగ్గ పోసింది కాంగ్రేస్ పార్టీయేనని దుయ్యబట్టారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు పోతోందని తెలిపారు. ప్రాజెక్టులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేస్తారని, భూ సేకరణ జరగకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని లేనిపోని ఆరోపణలు చేస్తూ తెలంగాణ ఖ్యాతిని దెబ్బతీస్తున్నారని తప్పుపట్టారు. తెలంగాణ మోడల్ కావాలని మహారాష్ట్ర ప్రజలు అంటున్నారని తెలిపారు. కెసిఆర్ ఎక్కడ పోటీ చేసినా ప్రజలు కళ్లకు అద్దుకుని గెలిపిస్తారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నీటిపారుదల లష్కర్లుగా వీఆర్‌ఏలు

## 5,950 మందిని సర్దుబాటుకు కసరత్తు
## రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పేస్కేల్
## సమర్థవంతగా సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** రెవెన్యూశాఖలో పనిచేసే విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లను (వీఆర్‌ఏ) నీటిపారుదలశాఖలో లష్కర్లుగా సర్దుబాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తును ప్రారంభించింది. రాష్ట్రంలో రెవెన్యూశాఖలో 21వేల మందికి పైగా వీఆర్‌ఏ లుగా పనిచేస్తున్నారు. అందులో నుంచి 5950 మందికి నీటిపారుదలశాఖలో లష్కర్లుగా పోస్టింగ్ ఇచ్చి వారికి పేస్కేల్ వర్తింపచేయాడినికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రాష్ట్రప్రభుత్వం కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మించి అనేక భారీ,మధ్యంతర,చితన్న తరహా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టులను దానికి అనుబంధంగా నిర్మించడంతో లష్కర్ల అవసరం ఏర్పడింది. నీటి ప్రాజెక్టుల నిర్వహణ సామర్థ్యం అభిలాషణీయంగా ఉండటంతో పాటు ఆయకట్టు చివరి ప్రాంతం వరకు నీరు వృధాకాకుండా తరలించడానికి లష్కర్లు కీలక పాత్రను నిర్వహిస్తారు. నీటి వృధాను అరికట్టడంలో ప్రాజెక్టులు, కాలువలు,చెరువుల తూములకు సంబంధించిన గేట్లు, షట్టర్లు నిర్వహణ లష్కర్లు చేయాల్సి వుంటుంది. 2000 సంవత్సరం నుంచి గత ప్రభుత్వాలు లష్కర్ల నియామకాలను చేపట్టకపోవడంతో ప్రాజెక్టు ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటర్లు, ఫీల్డ్‌ఛానల్ చాలా వరకు ధ్వంసం అయినాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో లష్కర్ల నియామకంపై శ్రద్ధపెట్టకపోవడంతో చాలాచోట్ల తూములు దెబ్బతిన్నాయి, గేట్లు తుప్పుపట్టాయి. తెలంగాణ రాష్ట్రంలో భారీ,మధ్యతరహా ప్రాజెక్టులకు వెయ్యి గేట్లు ఉండగా కాలువలు,తూములకు 15 వేలకుపైగా గేట్లు ఉంటాయని నీటిపారుదలశాఖ అధికారవర్గాల భోగట్టా. తెలంగాణ ప్రభుత్వమే గత తొమ్మిదేళ్ళుగా కొత్తగా 4వేల తూములు నిర్మించింది. 644 ఎత్తిపోతల స్కీంలు తెలంగాణలో ఉన్నాయి. వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు పకడ్బందీ వ్యవస్థ అవసరం. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుంచి నీటిపారుదల వ్యవస్థల బలోపేతం చేయడాకి కృషిచేస్తున్నా లష్కర్ల కొరత ఇరిగేషన్‌శాఖను వేధిస్తున్నది. లష్కర్ల నియామకం వల్ల నీటి పొదుపు వినియోగంకు కూడా తోడ్పాటు కాగలరు. వారబంధి విధానంలో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణానకిసాగులోకి తెచ్చేందుకు లష్కర్ల వ్యవస్థతో వీలవుతుంది. ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణకు సాగునీటి పారుదలశాఖను పునర్వ్యవస్థీకరించింది. అందులో భాగంగా ఆపరేషన్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటుచేసి ఇంజనీర్ ఇన్ చీఫ్‌ను కూడా నియమించింది. ఇపుడు ఆ విభాగంలో ప్రాజెక్టుల నిర్వహణకు లష్కర్లను నియమించాలని నిర్ణయించింది.

# వానకాలంలో బంగాళాదుంప పంట

## ప్రయోగాత్మకంగా వివిధ ప్రాంతాల్లో సాగు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో బంగాళాదుంప సాగును ప్రయోగాత్మకంగా చేపడుతున్నారు. ఈ మేరకు ఉద్యానవన శాఖ అందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. సాధారణంగా బంగాళాదుంప పంటను యాసంగి సీజన్‌లో సాగు చేస్తారు. అయితే వానాకాలంలో సాగు చేస్తే ఎలా ఉంటుందనే విషయమై ప్రయోగాత్మకంగా ఉద్యాన శాఖ చేపడుతోంది. రాష్ట్రంలోని జహీరాబాద్ తదితర ప్రాంతాల్లో ఈ బంగాళాదుంప పంటను సాగు చేపట్టింది. ఇందుకుగాను అవసరమైన మొక్కలను కర్నాటక తదితర రాష్ట్రాల్లోని నర్సరీల నుండి అధికారులు తీసుకొచ్చారు. ఎకరానికి 12 వేల మొక్కలను నాటాల్సి ఉంటుందని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా మంచి దిగుబడిని పొందడానికి నాటే సమయం చాలా ముఖ్యమైనదని అంటున్నారు. యాసంగి సీజన్‌లో సెప్టెంబరు 25 ఉండి అక్టోబర్ 10 లేక మూడవ వారం వరకూ మధ్యకాలిక పంటగా విత్తడం ఉత్తమమని అధికారులు పేర్కొంటున్నారు. చివరి సీజన్ పంటలను అక్టోబరు 3 నుండి నవంబర్ 1 మధ్య పూర్తి చేయాల్సి ఉంటుంది.అలాగే జనవరి రెండవ పక్షం రోఉలలో వసంతకాలంలో నాటుతుంటారు. అటువంటి బంగాళాదుంపల పంటను వానాకాలంలో సాగు చేయడంలో సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వర్షాకాలంలో విత్తబడిన దుంపలు తక్కువ నాణ్యతను కలిగి ఉంటాయని స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా వివిధ రకాల తెగుళ్లను సైతం అభివృద్ధి చేస్తాయని అంటున్నారు.

# కిలో రూ.200 చేరిన టమాటా!

## చోద్యం చూస్తున్న మార్కెటింగ్ శాఖ

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టమాటా ధరలు భారీగా పెరిగాయి. రికార్డు స్థాయికి చేరిన టమాటా ధరలు ఇప్పట్లో తగ్గే పరిస్థితులు కనిపించడం లేదు. దాదాపు నెల రోజులుగా తెలంగాణలో టమాటా ధరలు దిగి రావడం లేదు సరికదా క్రమేపీ పెరుగుతూ కొండెక్కాయి. నిన్నటి వరకూ సెంచరీ దాటిని ధర ఇప్పుడు డబుల్ సెంచరీకి చేరుకున్నాయి. గత వారం కిలో 100 రూపాయలు ఉండే టమాటా ధర ఇప్పుడు క్వాలిటీని బట్టి 160 రూపాయల నుండి 200 రూపాయల వరకూ ధర పలుకుతోంది. ఏప్రిల్ నెలలో కిలో 10 రూపాయలకు లభ్యమైన టమాటాలు నెల రోజుల క్రితం 20 రూపాయల వరకూ ధర ఉండగా, ప్రస్తుతం అది 200 రూపాయల వరకూ చేరువ అయింది. దీంతో సామాన్యులు టమాటా కొనాలంటే ఠారెత్తిపోతున్నారు. ఇప్పటికే చిన్న, మధ్య తరగతివర్గాలు టమాటా వినియోగాన్ని పూర్తిగా మానుకున్నారు. కాగా టమాటా ధరలను నియంత్రించాల్సిన మార్కెటింగ్ శాఖ చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రికార్డు స్థాయిలో ఆకాశాన్నంటిన టమాటా ధరలు ఇంకా దిగిరానంటున్నాయి. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సబ్సిడీపై కిలో 50 రూపాయలకు ప్రభుత్వం సరఫరా చేస్తుండగా, ఇక్కడ అటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసిలో క్యూఆర్ కోడ్

## డిజిటల్ చెల్లింపులకూ సిద్ధం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** బస్సుల్లో నగదు కష్టాలకు చెక్ పెట్టే దిశగా ఆర్టీసీ యాజమాన్యం త్వరలో క్యూఆర్ కోడ్ స్కాన్ సిస్టంను ప్రారంభించనుంది. దీంతో పాటు డిజిటల్ చెల్లింపులను కూడా అమల్లోకి తీసుకురానుంది. దీన్ని ప్రయోగాత్మకంగా హైదరాబాద్ నగరంలోని సిటీ బస్సుల్లో అమలు చేయాలనే ఆలోచన అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే సంస్థకు చెందిన సాంకేతిక విభాగం అధికారులు కసరత్తును కూడా పూర్తి చేసినట్లు తెలియవచ్చింది. గత సంవత్సరం చివరిలో నగదు రహిత టికెట్ కొనుగోలు పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆర్టీసీ అధికారులు భావించారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల అది నిలిచిపోయింది. ప్రయాణీకులు టికెట్ కొనుగోలు కోసం క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించిన సొమ్ము ఎవరి బ్యాంక్ ఖాతాలో జమ చేయబడతాయి, ఏదైనా కారణంతో డబ్బులు జమ కాకపోతే దానికి ఎవరు బాధ్యత వహించాలి వంటి పలు అనుమానాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు ఒక కొత్త సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయాలని సంస్థ అధికారులు నిర్ణయించారు. తొలుత ఈ క్యూఆర్ కోడ్ విధానాన్ని హైదరాబాద్‌లో నడిచే సిటీ బస్‌లో త్వరలో అమలు చేయనున్నారు.

# ఎంపి కేశవరావు కుమారుల మీద క్రిమినల్ కేసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 16:** రాజ్యసభ ఎంపీ కె.కేశవరావు కుమారుల మీద బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు అయింది. ఫోర్జరీ సంతకాలతో ఎన్ఆర్ఐ మహిళకు చెందిన స్థలం కబ్జా చేశారనే ఆరోపణలతో ఎంపీ కేశవరావు కుమారులు విప్లవ్‌కుమార్,వెంకటేశ్వరరావు మీద పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే నెల క్రితమే వీరి మీద కేసు నమోదు కాగా, ఈ విషయం బయటకు రాకుండా పోలీసులు జాగ్రత్త పడ్డట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 13లో నివసించే జయ మాల... కెకె కుమారులపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే ఆమె పోలీస్ స్టేషన్‌కి వెళ్లినా ఫలితం లేకపోవడంతో ఇటీవల మూడో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించారు. ఆ తర్వాత న్యాయస్థానం ఆదేశాలతో గతనెల 13న పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఈ కేసులో కేశవరావు కుమారులు విప్లవ్ కుమార్‌ని ఏ1గా,వెంకటేశ్వర్‌రావును ఏ2గా చేర్చారు.

## సిద్ధార్థదాస్‌పై గన్‌తో కాల్పుల కేసు

# నిందితుడు మనోజ్ రిమాండ్

### కొనసాగుతున్న సమగ్ర విచారణ?

**శామీర్‌పేట, జులై 16, ప్రభాతవార్త:** శామీర్‌పేటలోని సిలబ్రిటీ కమ్యూనిటీ లోని ఒక విల్లాలో గన్‌తో జరిపిన కాల్పుల కేసులో నిందితుడు మనోజ్‌ను శామీర్‌పేట పోలీసులు ఆదివారం రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని సిలబ్రిటీ కమ్యూనిటీలోని విల్లాలో సిద్ధార్థదాస్‌పై మనోజ్ అనే వ్యక్తి శనివారం గన్‌తో కాల్పులు జరిపిన సంగతి విధితమే. ఈ కేసులో బాధితుడు సిద్ధార్థదాస్ ఫిర్యాదు మేరకు కాల్పులు జరిపిన మనోజ్‌ను శామీర్‌పేట పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో మనోజ్ అనే నిందితున్ని పోలీసులు అరెస్ట్ చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం సిద్ధార్థదాస్, స్మితగ్రంధి భార్యభర్తలు వీరికి ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. వీరిద్దరి మధ్య మనస్పర్ధలు రావటం జరిగింది. వైవాహిత (వివాహేతర సంబంధాలు) సమస్యల వల్ల గత మూడేళ్ల నుంచి వీరు విడి విడిగా ఉంటున్నారు. గత వారం క్రితం వీరి కుమారుడు సశ్రిక్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మేడ్చల్ వద్దకు వెళ్లి మనోజ్ (స్మిత గ్రంధి,మనోజ్‌లు షాక నయోరా సొలుషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్ వేర్ కంపెనీ డైరెక్టర్స్) అనే వ్యక్తి తనని కొట్టడాన్ని ఫిర్యాదు చేయగ సిడబ్ల్యుసి వారు తల్లిదండ్రులకి సమాచారం ఇచ్చారు. సశ్రిక్‌ని సిడబ్ల్యుసి వారు సంరక్షణ గృహం నందు ఉంచారు. సశ్రిక్ తన తండ్రిని కలిసి జరిగిన విషయాలు వివరించగ తన తల్లి స్మిత, మనోజ్‌లు కలిసి శామీర్‌పేటలోని సిలబ్రిటీ కమ్యూనిటీ విల్లా నెంబరు 21నందు ఉంటున్నారని చెల్లెలు కూడ అక్కడే ఉందని తండ్రి సిద్ధార్థదాస్‌కు కుమారుడు సశ్రిక్ వివరించారని అన్నారు. దీంతో సిద్ధార్థదాస్ తన కూతురుని చూసుకోవటానికి విల్లా వద్దకు శనివారం ఉదయం చేరుకున్నారని, అదే సమయంలో పాలు తీసుకోవటానికి బయటికి వచ్చిన స్మిత గ్రంధి తన భర్తను చూసి వెంటనే లోపలికి వెళ్లి మనోజ్‌కు తెలుపగ, మనోజ్ లోపలి నుంచి ఒక గన్ తీసుకుని వచ్చి సిద్ధార్థదాస్‌ని చంపాలనే ఉద్దేశ్యంతో మనోజ్ అతనికి గురిపెట్టి కాల్పులు జరుపుతుండగ సిద్ధార్థదాస్ తప్పించుకుని వచ్చి డయల్ 100కు కాల్ చేశారని, ఆ తరువాత పోలీసులు వెంటనే పోలీసులు సిద్ధార్థదాస్‌ను శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తీసుకవచ్చి అతను ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేయటం జరిగింది. మనోజ్ అనే నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకుని, గన్‌ను కూడ స్వాధీనం చేసుకుని జుడిషియల్ రిమాండ్‌కు పోలీసులు తరలించటం జరిగిందన్నారు. ఈ కేసు విషయంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు శామీర్‌పేట పోలీసులు పేర్కొన్నారు.

# హార్యానా గవర్నర్ దత్తాత్రేయ ఇంటిలో బోనాల సందడి

## హాజరైన గవర్నర్ తమిళిసై, ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 16, ప్రభాతవార్త:** హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం రామ్‌నగర్‌లోని తన నివాసంలో నిర్వహించిన బోనాల ఉత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు పెట్టింది పేరైన ఆషాడమాసం బోనాల ఉత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరయ్యారు.

దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి, బండారు దత్తాత్రేయలు ఆమెకు స్వాగతం పలికారు. ఇంట్లో కుటుంబ సభ్యులకు పేరుపేరును తమిళిసై పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఇంటికి వచ్చిన గవర్నర్‌కు పట్టుచీరను ప్రదాం చేసి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మనువరాళ్ళ పాటపాడి తమిళిసైను మగ్గుల్నిచేశారు. అనంతరం వారితో కలిసిఫోటోలు దిగారు.



దత్తాత్రేయ ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**దత్తాత్రేయ ఇంటికి వచ్చిన ఈటల**

కాగా హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఇంటికి వచ్చి బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం దత్తాత్రేయ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. అంతకుముందు బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి కె.లక్ష్మణ్, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ కార్తీక్‌రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, రాణీరుద్రమలతో పాటు పలు డివిజన్‌లకు చెందిన బోనాల విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ ఇంటి వద్ద భారీ పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు.

# వాయువ్య బంగాళాఖాతంలో ఆవర్తనం

## 18న మరో ఆవర్తనం.. తెలంగాణకు వర్ష సూచన

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** వాయువ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది ఒడిశా, గ్యాంగ్‌టక్ పశ్చిమ బెంగాల్ తీరాల్లో సగటు సముద్ర మట్టం నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తున ఇది కొనసాగుతోంది. ఈ ఆవర్తనం ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణ దిశ వైపుగా వంటి ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

ఈ ఆవర్తనం రాగల 2, 3 రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా ఉన్న ఉత్తర ఒడిశా, దాని పరిసరాల్లోని గ్యాంగ్‌టక్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ మీదుగా వెళ్లే అవకాశం ఉంది. కాగా మరొక ఆవర్తనం వాయువ్య బంగాళాఖాతంలో సుమారుగా ఈ నెల 18వ తేదీన ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించింది. ఇదే సమయంలో ఉత్తర కోస్తాంధ్రప్రదేశ్ మీద ఉన్న ఆవర్తనం బలహీనపడింది. మరోపక్క దిగువ స్థాయిలో గాలులు పశ్చిమ దిశ వైపు నుండి తెలంగాణ వైపునకు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో మూడు రోజు లపాటు తెలంగాణలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## 27 మందిని పెళ్లి చేసుకుని

# మాయలేడి పరార్

### 12 మంది యువకులు ఒకే ఫోటోతో పోలీసులకు ఫిర్యాదు
### నెట్‌ఫ్లిక్స్ సీరియల్‌గా ఉందంటూ మాజీ సిఎం ట్వీట్

**శ్రీనగర్, జులై 16:** జమ్ముకాశ్మీర్‌లో ఒకే మహిళపై వివిధ ప్రాంతాల్లో అందిన ఫిర్యాదునుచూసి పోలీసులు అవాక్కయ్యారు. కాశ్మీర్‌లో ఒక మాయలేడి ఏకంగా 27 మందిని పెళ్లాడినట్లు ఫిర్యాదులు తేటతెల్లంచేస్తున్నాయి. పెళ్లయ్యాక కొన్నిరోజుల తర్వాత డబ్బు,నగరలతో పరారవుతున్నట్లు తేలింది. ఒటిటి ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చే కార్యక్రమంగా ఉందని ఓమర్ అబ్దుల్లా విమర్శలుచేసారు. స్టోరీ వివరాల్లోకివెళితే వివిధ ప్రాంతాల్లో తమ భార్య కనిపించడంలేదంటూ 12 మంది యువకులు పోలీసులకు ఫిర్యాదులుచేసారు. ఆ యువకులు ఇచ్చిన ఫోటోలుచూసిన పోలీసులు షాకయ్యారు. ఆ పన్నెండు మంది ఇచ్చిన ఫోటోలలో ఉన్నది ఒకే మహిళ కావడమే దీనికి కారణం. మధ్యవర్తి సాయంతో పెళ్లిచేసుకోవడం, కొన్నిరోజుల కాపురం తర్వాత కనిపించకుండా పోవడం, ఇలా ఒకరిద్దరుకాదు ఏకంగా 27 మందిని పెళ్లాడిందని పోలీసుల విచారణలో తేలింది. అందులో 12 మంది మాత్రమే పోలీసులవరకూ వచ్చినట్లు మిగిలిన బాధితులు ఫిర్యాదులే ఇవ్వలేదని తేలింది. బుద్గాం జిల్లాకు చెందిన ఒక బాధితుడు ఈవివరాలు వెల్లడించాడు. శారీరక అనారోగ్యం కారణంగా తన కొడుకు పెళ్లికాలేదని ఈ విషయం తెలిసి ఒక మధ్యవర్తి తనవద్దకు వచ్చాడన్నాడు. రెండు లక్షలు ఇస్తే పెళ్లి సంబంధం కుదురుస్తానని చెప్పాడని దీనితో ఆతడితో ఒప్పందంచేసుకుని పెళ్లి ఖాయంచేసుకున్నామన్నారు. పెళ్లి ఏర్పాట్లలో ఉండగా పెళ్లికూతురుకు ప్రమాదంజరిగిందనిమధ్యవర్తి చెప్పాడని, తాము ఇచ్చిన డబ్బులో సగం వాపస్ ఇచ్చాడని చెప్పారు. కొన్నిరోజుల తర్వాత మరో యువతి ఫోటోచూపించాడని, తాము అంగీకరించడంతో పెళ్లి కుదిర్చినట్లు బాధితుడు వివరించారు. పెళ్లిసమయంలో వధువుకు రూ.3.80 లక్షల నగదు, ఐదు లక్షలకుపైగా విలువైన బంగారునగరలను మెహర్‌గా ఇచ్చినట్లు బాధితుడు చెప్పాడు. కాపురానికి వచ్చినతర్వాత కొన్ని రోజులకు ఆసుపత్రికనివెళ్లి



పరారయిందని బాధితుడు వాపోయాడు. దాదాపుగా మిగిలిన బాధితుల అనుభవం కూడా ఇలాగే ఉందని పోలీసులు తెలిపారు. ఒక్క బుద్గాం జిల్లాలోనే 27 మందినిమోసం చేసిందని, అందులో కేవలం 12 మంది మాత్రమే ఫిర్యాదుచేయడానికి ముందుకువచ్చారని పోలీసులు తెలిపారు. కాగా ఈ ఉదంతం మొత్తం నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చేసీరియల్స్ తరహాలో ఉందని మాజీ సిఎం ఓమర్ అబ్దుల్లా ట్వీట్‌చేసారు. మాయలేడి కోసం గాలిస్తున్నట్లు బుద్గాం పోలీసులు తెలిపారు.

# ఆగస్టు 5 వరకూ రైతు బీమాకు అవకాశం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు బీమా పథకాన్ని మరో ఏడాది పొడిగించేలా సర్కార్ చర్యలు చేపట్టింది. ఇదులో భాగంగా కొత్తగా అర్హులైన రైతులందరినీ ఈ నెల 10 నుండి దరఖాస్తులను తీసుకుంటోంది. అయితే తాజాగా తరఖాస్తులు చేసుకునేందుకు చివరి తేదీని అగస్టు 5వ వరకూ నిర్ణయించింది. కాగా రాష్ట్రంలో భూముల కొనుగోలు, అమ్మకాలకుసంబంధించి రిజిస్ట్రేషన్ అయి కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన వారికి రైతు బంధు పథకాన్ని వర్తింప చేయనుంది.

ఈ మేరకు రైతు బంధుకు దరఖాస్తు చేసుకునే వీలును కల్పించింది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీ నాటికి వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ పూర్తయి పట్టాదార్ పాస్ పుస్తకం పొందివారు ఈ సీజనులో రైతు బంధుకు అర్హులుగా ప్రకటించింది. అటువంటి వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాల్లో అర్హులైన రైతుల నుండి వ్యవసాయ విస్తరణ అధికారులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు.

కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన వారే కాకుండా భూమి ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ రైతు బంధు పథకాన్ని పొందని వారు సైతం దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించింది. కాగా కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఇంకా నిర్ణయించ లేదు. తాజాగా దీన్ని అగస్టు 5వ తేదీ లోపుగా దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

రైతులు మాత్రం ఆలస్యం చేయకుండా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొంటున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు సంబంధించిన జిరాక్స్ కాపీలు తీసుకుని పని దినాల్లో మండల విస్తరణ అధికారుల వద్ద రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వెల్లడిస్తున్నారు.



## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ప్రతిష్టాత్మక 'గ్లోబల్ ఇన్‌క్రెడిబుల్ ఐఎస్‌సి లీడర్‌షిప్' అవార్డు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఇన్‌క్రెడిబుల్ ఐఎస్‌సి లీడర్ అవార్డును కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి అవార్డు లభించింది. భారత్ - అమెరికాల మధ్య వాణిజ్యం, వ్యాపారం, పీపుల్ టూ పీపుల్ ఎక్సేంజ్ కార్యక్రమాలు నిర్వహించే యుఎస్ ఇండియా ఎస్ఎంఈ కౌన్సిల్ సంస్థ ఈ అవార్డును కేంద్ర మంత్రికి అందజేసింది. భారతదేశపు ఘనమైన సంస్కృతిని ప్రోత్సహించడంతో పాటు పర్యాటకాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన కృషికి గానూ అమెరికాలోని మేరీలాండ్ స్టేట్ నుంచి వచ్చిన పలువురు ప్రముఖులు ఈ అవార్డును కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా కిషన్‌రెడ్డి ట్విట్టర్ స్పందించారు. యుఎస్ ఇండియా ఎస్ఎంఈ కౌన్సిల్ సంస్థ నుంచి లీడర్‌షిప్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోని భారతదేశంలో ఘనమైన చరిత్రను, సంస్కృతిని కాపాడుకోవడంతో పాటు పర్యాటక రంగానికి చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కిందన్నారు.

# 21 నుండి ఫిల్మ్ చాంబర్‌లో డ్యాన్సర్ల సెలక్షన్

## తెలుగు ఫిల్మ్ అండ్ టివి డ్యాన్సర్ల అసోసియేషన్

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో డ్యాన్సర్ల కొరత తీవ్రమైంది. ఈ నేపథ్యంలో టాలెంట్ ఉన్న డ్యాన్సర్స్ అందరకూ అడిషన్స్ ఇవ్వాలని తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు వాటి వివరాలను హైదరాబాద్‌లో మీడియాకు అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు.

ఇందుకు గాను ఈ నెల 20, 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫిల్మ్ చాంబర్‌లో అడిషన్స్ నిర్వహించబోతున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్ చంద్రశేఖర్ అన్నారు. ఎంపిక అయిన డ్యాన్సర్లకు కొత్తగా సభ్యత్వం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. లేడీ డ్యాన్సర్లు, కొరియోగ్రాఫర్లు ఇండస్ట్రీకి కావాలని పేర్కొన్నారు.

ఎలాంటి భయాలు లేకుండా అమ్మాయిల ఈ ఎంపికకు హాజరు కావాలని కోరారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ డ్యాన్సర్ల ఎంపికను అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో 130 మంది డ్యాన్స్ మాస్టర్లు, మరో 500 మంది డ్యాన్సర్లు సభ్యులుగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కమార్, అసోసియేసణ్ ఫౌండర్ సోమరాజు, డ్యాన్స్ మాస్టర్ సత్య, పాల్, ప్రకాశ్, శ్రీధర్‌రెడ్డి, భాను, యశ్ తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** తెలంగాణలో క్రమేపీ విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ప్రస్తుత వానాకాలం సాగుతో పాటు, గృహ అవసరాల నిమిత్తం విద్యుత్‌ను భారీగానే వాడుతున్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో వర్షాలు లేక, మండే ఎండలతో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఈ నెల 1వ తేదీన 9062 మెగావాట్ల డిమాండ్ ఉండగా, అది క్రమేపీ పెరుగుతూ వస్తోంది. ఈ నెల 7వ తేదీ నాటికి 11496 మెగావాట్లు, 11 తేదీ నాటికి 11571 మెగావాట్లు, 12వ తేదీన 11979 మెగావాట్లు, 13న 12415 మెగావాట్లు, 14న 12610 మెగావాట్లు, 15న 12489 మెగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం జరిగింది. ప్రస్తుత వానాకాలం సాగుకు సంబంధించి రాష్ట్రంలో బోరు బావులపై ఆధారపడి ఎక్కువగా వ్యవసాయం సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో 27 లక్షల బోరు బావులు ఉండగా, వీటి ద్వారా వివిధ పంటలను పండిస్తున్నారు. ఆశించిన మేర వర్షాలు కురియక పోవడంతో రైతులు ఎక్కువగా బోరు బావులపై ఆధారపడి సాగు చేస్తున్నారు. ఈ విధంగా గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగం పెరగడంతో విద్యుత్ పంపిణీ సంస్థలు పవర్ ఎక్ఛ్సేంజీలో కరెంటును కొనుగోలు చేస్తున్నాయి. ఒక్కో యూనిట్‌కు 10 రూపాయల వరకూ చెల్లించి విద్యుత్ కొనుగోలు జరుపుతున్నాయి. ఈ విధంగా ఈ నెల 1వ తేదీ నుండి 13వ తేదీ వరకూ 55.21 కోట్ల యూనిట్ల విద్యుత్ కొనుగోలు నిమిత్తం 218 కోట్ల రూపాయలను రాష్ట్ర విద్యుత్ సంస్థలు ఖర్చు చేసినట్ల విద్యుత్ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి.

## నింగి.. నేలా నీళ్లు..

# ప్రతి చోటా కెమెరాల కళ్లు

### చంద్రయాన్-3 ప్రయోగాన్ని చుట్టేసిన ఉత్సాహవంతులు

**శ్రీహరికోట (తడ), జూలై 16 ప్రభాతవార్త:** టెక్నాలజీ పెరగడంతో ప్రతి ఒక్క అద్భుత ఘట్టం కూడా కోట్ల మందికి చేరువవుతోంది. ఇందుకు రాకెట్ ప్రయోగమే ఒక ఉదాహరణ. అందులోనూ చారిత్రాత్మక చంద్రయాన్-3 ప్రయోగాన్ని వేలు దాటి లక్షల కెమెరాలు క్లిక్‌మనిపించాయి. వీడి యోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్నాయి. ఇవన్నీ ఒక్కచోట తీసినవి కావు. గతంలో రాకెట్ ప్రయోగమంటే కేవలం షార్ వారు మాత్రమే తీసిన ఒకే ఒక్క ఫొటోను మీడియాకు, అనంతరం మీడియా వారితో కెమెరా మెన్లను కూడా రాకెట్ ప్రయోగ సమయాన షార్ లోపలికి అనుమతించడం ప్రారంభమైంది. ఆతర్వాత సెల్ ఫోన్ యుగం వచ్చింది. వాటి ద్వారా కొంతదూరం నుంచి కూడా వీక్షకులు వీడియోలు, ఫొటోలు తీసుకునేవారు. ఇప్పుడు సెల్‌ఫోన్ కాదు. సామా జిక విప్లవమే వచ్చింది. చంద్రయాన్-3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నం మన తెలుగు నేల శ్రీహరి కోట నుంచి ఎల్‌వివిఎం3-ఎం4 రాకెట్ ద్వారా జరిగింది. ప్రస్తుతానికి ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలో భూభ్రమణం చేస్తోంది. ఆ దృశ్యాలను శాస్త్రవేత్తలు మాత్రమే తీయగలరు. అయితే రాకెట్ ప్రయోగాన్ని నింగి నేల నీళ్ల తేడా లేకుండా ఎంతో మంది ఔత్సాహికులు వీడియో, ఫొటోలు తీశారు. ప్రయోగం జరిగిన 127 సెకన్లలో 62 కిలోమీటర్ల ఎత్తున ఈ భారీ బాహుబలి రాకెట్‌లోని రెండు ఘన ఇంధన బూస్టర్లు విడిపోయాయి. ఈ విడిపో యిన దృశ్యాలు రాకెట్‌లోని ఆన్‌బోర్డు కెమెరా అందంగా చిత్రీకరించింది. గతంలో ఈ కెమెరా శాటిలైట్ అంతరిక్ష కక్ష్యలో చేరేటప్పుడు మాత్రమే చిత్రించిన ఫొటోలు బయటకు వచ్చాయి. ఈ సారి శాటిలైట్ దిగిన ఫొటోతో పాటు అంతకుముందు ప్రధానమైన దశ బూస్టర్లు విడిపోయిన దృశ్యం కెమెరా కంటికి చిక్కింది.

**ఫ్లైట్ నుంచి.. షిప్ నుంచి నుంచి..**

చంద్రయాన్-3 ప్రయోగాన్ని చిత్రీకరించడానికి ఈ సారి విమాన ప్రయాణికులు, ఓడలో వెళ్లే సిబ్బంది కూడా ఉత్సాహంచూపించారు. చెన్నై నుంచి బంగ్లా దేశ్‌లోని ఢాకాకువెళ్లే విమానం తిరుపతి సమీపానికి వచ్చేసరికి చంద్రయాన్-3 ప్రయోగ సమయం వచ్చింది. ఈ విమానం నడుపుతున్న పైలెట్ మీకు ఎడమవైపున రాకెట్ ఎగురుతోంది అని చెప్పడంతో అద్దాలమాటునుంచే కొందరు వీడియోలు, ఫొటోలు తీశారు. అందులో నుంచి రాకెట్ ఫొటోతో పాటు సముద్ర తీరప్రాంతం దృశ్యాలుకూడా కనిపించాయి.

వార్త


మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం ఉంటుంది.

-జార్జి హెర్బర్ట్

# పేదరిక నిర్మూలన సర్వేలతోనే సరి!


ప్రపంచ వ్యాప్తంగా గడచిన ఐదేళ్లలో విపరీత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కొవిడ్ మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలంచేసింది. ఇప్పటికీ కొన్ని దేశాలు ఆ మహమ్మారి ప్రభావం నుంచి బయట పడలేకపోతున్నాయి. నిత్యావసర వస్తువులుసైతం కొనుగోలుచేయలేనిస్థితిలో ఉన్నాయి. రుణ చెల్లింపులు చేయలేని స్థితికి మరికొన్ని దేశాలుంటే మరికొన్ని దేశాలు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలవైపు ఆశగా ఎదురు చూస్తున్నాయి. ఆ సంస్థలు విడుదలచేసే బెయిలౌట్ ప్యాకేజీలపైనే ఎక్కువ ఆశతో ఉన్నాయి. శ్రీలంక, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాలు ఈపరిస్థితుల్లో ముందుంటున్నాయి. అన్నింటికంటే ముఖ్య విషయం ఏమంటే ఐక్యరాజ్యసమితి విడుదలచేసిన నివేదికలు ఇపుడుప్రపంచ ఆర్థిక ముఖచిత్రాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ప్రపంచ జనాభాలో సగానికిపైగా ప్రజలుఅంటే 330 కోట్లమంది రుణభారంతో సతమతం అవుతున్నారు.తీసుకున్న అప్పులకు వడ్డీలుసైతం చెల్లించలేని స్థితిలోఉన్నారు. మరోపక్క ప్రపంచ జనాభాలో 165 మిలియన్ల మందివరకూదుర్భర దారిద్ర్యంలోకి వెళ్లిపోయారని అంచనావేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి 500 రోజులు అయింది. ఈ యుద్ధం ప్రభావం చిన్న, మధ్యతరహా దేశాలపై ఎంతో చూపించింది. ఎగుమతి దిగుమతులపై ఆంక్షలు వెల్లువెత్తడంతో సరఫరా నిలిచిపోయి తీవ్రస్థాయి కొరత ఎదురైంది. ఫలితంగా నిత్యావసరాలను కొనుగోలు చేయలేక ప్రజలు అల్లాడిపోయారు. ఈపరిస్థితితో పాటే కరోనా మహమ్మారి ప్రభావం ఇంకా కొన్ని దేశాలను పట్టిపీడిస్తోంది. సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు నిర్వహించిన సర్వేల్లోనే ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయంటే ప్రపంచంలో పేదరికం ఇంకా పోలేదన్నది రుజువవుతోంది. కొన్నిదేశాల్లో అయితే దినసరి సంపాదన 2.15 డాలర్లకంటే తక్కువగానే ఉంటున్నది. మరికొన్ని దేశాల్లో అయితే చాలీచాలని సంపాదన వస్తున్నది అంటే రోజుకు 3.65 డాలర్లు మాత్రమే సంపాదించుకో గలుగుతున్నారు. ఆఫ్రికాఖండంలోని చిన్న దేశాల్లో అయితే ప్రజలు వలసకూలీలుగా మారిపోతున్నారు. అలాగే ఉగ్రమూలాలు అధికంగా ఉన్న దేశాల్లోనూ ఇదే వ్యవస్థ కొనసాగుతోంది. ఈపరిస్థితిని అధిగమించాలంటే ఆర్థికవ్యవస్థల్లోనే సమగ్ర ప్రక్షాళన జరగాలని ఐక్యరాజ్యసమితి విశ్లేషిస్తోంది.అరకొర సంపాదనలతో రుణభారం పెరుగుతోంది. తీసుకున్న రుణాలపై వడ్డీచెల్లింపులకే సగం ఖర్చవుతోంది. దీంతో మళ్లీ దుర్భర దారిద్ర్యంలోకి ప్రజలు నెట్టివేయబడుతున్నట్లు తెలుస్తోంది. ఉపాధిని సృష్టించే అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థలు రూపొందాలని, ప్రస్తుతం ఉన్న వ్యవస్థల్లో ప్రాచీన కాలం నాటివే ఎక్కువ కొనసాగుతున్నట్లు సమితి విశ్లేషించింది. అంకుర వ్యవస్థను ప్రోత్సహించడంతోపాటు ప్రజలకు రుణభారం లేని వ్యవస్థలను సృష్టించుకోవాలని సూచించింది. ప్రపంచంలోని సగానికి పైగా దేశాలు రుణభారంతోనే సతమతం అవుతున్నట్లు వెల్లడించిన సమితి నివేదికలు వీటి నుంచి అధిగమించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను మాత్రంసూచించలేదు. ఏదేశానికి ఆదేశం ప్రజలకు ఉన్నతమైన సేవలందించేందుకే కృషిచేస్తాయి.అవినీతి,ఆశ్రితపక్షపాతం వంటివి చోటు చేసుకుంటున్నా ప్రజల్లో వస్తున్న తిరుగుబాట్లు పాలకులకు తమ బాధ్యతలను గుర్తుచేస్తున్నాయి. అంతర్జాతీయంగా మార్పులురావాలంటే ముందు అభివృద్ధి బ్యాంకుల బిజినెస్ మోడల్‌లో మార్పులురావాలి. అభివృద్ధిచెందిన దేశాలు ఈ గురుతర బాధ్యతను ముందు స్వీకరించాల్సిన అవసరం ఎంతో ఉంది. కేవలం మూడేళ్లలోనే 165 మిలియన్ల మంది మళ్లీ పేదరికంలోనికి వెళ్లారంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజానీకం జీవనశైలిలో మార్పులు రాలేదనే అర్థం స్ఫురిస్తోంది. పేదరిక నిర్మూలనకు సమగ్ర కార్యాచరణ అమలుచేయాలని, జీవనశైలిలో మార్పులతో వారికి తగిన ఉపాధిని అందిస్తే పేదరికం దానంతటదే తగ్గుతుందని సిద్ధాంతాలు వల్లెవేసే పాలకులు ముందు ఆ కార్యాచరణను అమలుచేసిచూపించాలి. భారత్ లాంటి దేశాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వంటివి కొంతమేర నిరుపేద కుటుంబాలకు బాసటగా ఉంటున్నాయి. అయితే పేదరిక నిర్మూలనలో ఈ ఒక్కటే చాలదు. సామాజిక భద్రత, సంక్షేమం కూడా ముఖ్యమే. రుణభారం లేని జీవన శైలిని ప్రజలు అనుసరిస్తే పాలక ప్రభుత్వాలకు భారం తగ్గుతుంది. నిత్యావసరాలుసైతం అందుబాటులోకి వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారపడటం తగ్గిస్తే ఆదేశాల్లో జీవన వ్యయ సూచీ సమతుల్యత దెబ్బతినకుండా స్థిరంగా ఉంటుందని నిపుణులు చేస్తున్న సూచనలను పాలక ప్రభుత్వాల పెద్దలు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. భారత్ అధ్యక్షతన జరిగే జి20 దేశాల సదస్సుల్లో ఇలాంటి కీలకఅంశాలపై సమగ్ర చర్చలు జరిగితే ఆదాయవనరులు అంతంత మాత్రంగా ఉన్న దేశాలకు ఎంతో మేలుచేసినట్లవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కూడా జి20దేశాల్లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలపై చర్చలుజరగాలని ఆకాంక్షించారు.కాలం చెల్లిన వ్యవస్థలస్థానంలో అధునాతన వ్యవస్థలు ముందుకురావాలని, చిన్న,మధ్యతరహా దేశాల ఆర్థికవృద్ధికి దోహదం చేసే ప్రణాళికలకు అంకురార్పణ జరగాలని సూచించారు. పెరుగుతున్న రుణభారం అనేది సామాన్య మధ్యతరగతి కుటుంబాలనే వేధిస్తోంది. పేదరికనిర్మూలనే మా లక్ష్యం, ఆర్థికఅసమానతలను రూపుమాపుతాం, పనికితగిన వేతనం,సమాజంలో అంతరాలను రూపు మాపుతాం అంటూ హామీలు గుమ్మరించే ప్రభుత్వాలు ప్రస్తుతం ఈదిశగా ముందు సంస్కరణలు ప్రారంభిస్తే పేదరిక నిర్మూలనలో తమ గురుతర బాధ్యతలను నెరవేర్చినవారవుతారు.

> మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

> ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృధా చేయకు.



షేక్స్పియర్

## ప్రజావాక్కు



### నేతిబీర మిత్రత్వం?

జనసేన మా మిత్రపక్షమే అంటూ తాజాగారాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవినిచేపట్టిన పురందేశ్వరి సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. నాలుగుసంవత్సరాల నాడే జనసేన అధినేత వామపక్షాలతో తెగతెంపులు చేసుకొని తన పార్టీ బిజెపికి మిత్రపక్షం అని బిజెపి ఢిల్లీ పెద్దలను కలిసిన తర్వాత ప్రకటించారు. అయితే ఈ రెండు పార్టీలు ఎక్కడా ఏ సందర్భంలోనూ కలిసి పని చేసిన దాఖలాలు లేవు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కానీ, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కానీ కనీసం మద్దతు కోసమైనా కలిసింది లేదు. పాలకపక్షం వైఫల్యాలపై ఉమ్మడి పోరాటం లేదు.అటుఢిల్లీపెద్దలు కూడా ఇంట్లో ఇల్లాలువంటింట్లో ప్రియురాలు మాదిరిగా వెకిలి రాజకీయం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికార వైకాపాకు అన్నివిధాలా సహకరిస్తున్నారు. రాష్ట్రాన్నిఅన్నివిధాలా భ్రష్టు పట్టించిన బిజెపికి ఈ రాష్ట్ర ప్రజల మద్దతు లేదు. కనీసం ఒకశాతం ఓటు బ్యాంకులేని వారితో పొత్తు జనసేన ఉనికికేప్రమాదం.సైద్ధాంతిక నిబద్ధతలేని ఇలాంటి అవకాశవాదపొత్తులవల్ల ప్రజల్లో విశ్వసనీయతకోల్పోవడం ఖాయం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అమలు చేయలేని హామీలెందుకు?

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టి ఇన్నాళ్లయిన తర్వాత అమలు చేయలేమని చేతులెత్తేసి జిపిఎస్ అమలుకు పూనుకోవడం, గతంలో జిల్లా కేంద్రాల్లో ఇరవై శాతం ఉన్న ఇంటి అద్దె పదహారు శాతానికి కుదించడం, ఏడు డిఏలు బకాయి ఉండగా ఒకటి మాత్రమే ప్రకటించడం, పదకొండవ వేతన సవరణ బకాయిలన్నీ పూర్తిగా చెల్లించకుం డా పన్నెండో వేతనసవరణ కమిటీ వేస్తామనడం చేతికి పైసా చెల్లించకుండా అరచేతిలో స్వర్గం చూపేదిగా ఉంది ప్రభుత్వ పాలన.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### కేసుల పరిష్కారం ఆలస్యం

తెలంగాణలో ఉపాధ్యాయుల బదలీలపై హైకోర్టులో కేసుల పరిష్కారంఅయ్యేసూచనలు ఉన్నందున పదోన్నతులు, నియామకాల ప్రక్రియను ప్రారంభించాలి. వేలాది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్‌పోస్టులు ఏళ్లతరబడి ఖాళీగా ఉండడంతో సబ్జెక్టుటీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, వేసవికి ముందే పూర్తి కావాల్సిన బదలీలు కోర్టు స్టే కారణంగా నిలిచిపోయాయని, విద్యాసంవత్సరం ప్రారంభమైనా బదలీల వివాదం పరిష్కారం కాలేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వలంటీర్ల వ్యవస్థ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడుస్తున్న వలంటీర్ వ్యవస్థ ఒక సవ్యమైన ఆలోచనకు,సవ్యమైన కార్యాచరణ. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ గత మూడేళ్లుగా ఎన్నో సామాజిక విజయాలద్వారా సమర్థవంతమైనదని నిరూపించుకుంది. మన దేశంలో సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులుపట్టాలు తప్పడానికి ముఖ్య కారణం క్షేత్రస్థాయిలో అమలుపై పర్యవేక్షణ కొరవడడం,సరిపడా యంత్రాంగం లేకపోవడం,పేపర్‌పై అద్భుతంగా ఉన్నవి సామాన్యుడి గడప దాకా చేరకపోవడం, చేరకపోయినా ఎవరిని అడగాలో ఆబలహీనుడైన పౌరుడికి తెలియకపోవడం,అడిగినా చెప్పే నాథుడు లేకపోవడం వీటన్నింటి వెనుకా అవినీతి, పక్షపాత ధోరణి, అలసత్వం ప్రధాన కారణాలు. కారణం ఏదైనా నష్టం మాత్రం ప్రజలది. పథకాల వైఫల్యం నిధుల దుర్వినియోగం వల్ల పెరిగిన పేదరికం వెక్కిరిస్తూనే ఉంది. వీటిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ విజయవంతం అయింది.

-డా.డి.వి.జి శంకరరావు, పార్వతీపురం

### రాజకీయ నాయకుల ఉచ్చులో పడొద్దు!

కమిషన్‌కు ఆశపడి తప్పు చేశాననినోట్ల మార్పిడి కేసులో పట్టుబడిన పోలీసుఇన్‌స్పెక్టర్ స్వర్ణలత వాపోతున్నారు.గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఐ.ఎ.ఎస్ అధికారుల నుంచి వార్డు వలంటీర్ వరకు నేతల ప్రలోభాలకు, పాలకుల ప్రాపకానికి ఆశపడి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడటం యధేచ్ఛగా కొనసాగుతుంది.అయితే వీరంతా తమ తప్పులకుఈ రోజుకాకపోతే ఏదోఒక రోజు మూల్యం చెల్లించుకోక తప్పదు.స్వర్ణలత వ్యవహారం ఒక మచ్చుతునక మాత్రమే. రేపు ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడం ఖాయం. తప్పుడు పనులు చేసిన అధికారులు, ఉద్యోగులు జీవితకాలం క్షోభకు గురి కావడం తథ్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దొందూ దొందే!

రెండు తెలుగు రాష్ట్రాల మంత్రులు తమతమ వైఫల్యాలపై పరస్పర విమర్శలు చేసుకోవడం వారి చేతకానితనానికి అద్దం పడుతున్నది. మరలవీరంతా తెరచాటున పరస్పర అవగాహనతో చేసే అక్రమాలు మాత్రం ప్రజలకు తెలియనివ్వరు. ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ శాఖ, తెలంగాణలో షర్మిల పార్టీ రెండూ అధికారపార్టీలప్రయోజనాల కోసంఏర్పాటు చేసుకున్నవే. ప్రజల దృష్టి మళ్లించడానికి అప్పుడప్పుడు ఇలాంటి విన్యాసాలు తెరమీదకు వస్తాయి.

-గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు

# అన్ని ప్రభుత్వ పాఠశాలలది కన్నీటి పర్యంతమే

**ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మన ఊరు, మనబడి అభివృద్ధి కార్యక్రమం, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందించడం, విద్యార్థులకు పుస్తకాలతోపాటు నోటుపుస్తకాలు అందించడం,ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంలాంటి అభివృద్ధికరమైన కార్యక్రమాలు ఉన్నను, క్షేత్రస్థాయిలో విద్యపట్ల పాఠశాలల అభివృద్ధిపట్ల ఇంకను ఎంతోశ్రద్ధ చూపవలసిన అవసరంఉన్నది.కనుక ప్రభుత్వంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదివి జీవితంలో ఉన్నతశిఖరాలను చేరుకొని ఆర్థికంగా బలపడినవారు చిన్నారి స్ఫూర్తిగా పాఠశాల అభివృద్ధికి మౌలికవసతుల కల్పనకు నడుంబిగించాల్సిన అవసరం ఉంది.**

తండ సదానందం

దేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమైనది, ప్రధానమైనది విద్య. ఏ దేశమైనా రాష్ట్రమైన ప్రగతి పథంలోకి నడవాలంటే అవి అనుసరించే విద్యావిధానాల పైనే ఆధారపడి ఉంటాయి. కనుక అన్ని అగ్రరాజ్యాలలో పెట్టుబడిదారీ విధానాలు కలిగినటువంటి దేశాలలో కూడా విద్య ప్రభుత్వ నిర్వహణలోనే ఉంది.మనదేశంలో మాత్రం విద్య ఎక్కువభాగం ప్రైవేట్ పరమైంది. పరాయి పాలన నుండి పాలకవర్గాలు విద్యపై శ్రద్ధ చూపలేదు కానీ పాలకవర్గాలకు అనుకూలంగా విద్యావిధానాలను అమలుపరుస్తూ, విద్యఅభివృద్ధి కోసం అనేక కమిషన్లు వేసినను, అవి సూచించిన సూచనలను అమలుపరిచిన దాఖలాలు లేవు. రాజ్యాంగం ప్రకారం విద్యమొదట రాష్ట్రజాబితాలో ఉన్నను,ఆర్టికల్ 42 ప్రకారం ఉమ్మడి జాబితాలో చేర్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ అతి జోక్యం వలన రాష్ట్రాలలో విద్యాభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. 1966లో కొఠారి కమిషన్ సూచించినట్లు దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఆరుశాతం నిధులు రాష్ట్రప్రభుత్వాలు 30 శాతం నిధులను విద్యకు కేటాయించాల్సిందిగా సూచించను ఇంతవరకు కేటాయించిన సందర్భం లేదు. వాళ్లకంటే నేటి ప్రభుత్వాలు యేడాదికియేడాది విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తున్నాయి. దీంతో పాఠశాలల అభివృద్ధి, భౌతికవసతులు సరిగ్గా లేక పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా విద్యాభివృద్ధికి సీమాంధ్ర పాలకవర్గాలు శీతకన్ను వేశారని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అవే ఇబ్బందులు పడుతుండటం విచారకరం. కేజీ నుండి పిజి వరకు చిరుఉద్యోగి నుండి కలెక్టర్ వరకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించేలా అంతరాలులేని సమాన అవకాశాలతో కూడిన విద్యను అందిస్తామని తెలంగాణ ఏర్పాటు ఆవిర్భావంలో పాలక పెద్దలు ప్రకటించిన విషయాన్ని ఇంతవరకు అమలులోకి తీసుకురాకపోవడంతో గతంలో ఉన్నపారిశుద్ధ్య సిబ్బందిని తొలగించడం, ఖాళీగా ఉన్నపోస్టులలో విద్యాబోధన చేస్తున్న 12వేల మంది విద్యావలంటీర్లను తొలగించడం, భౌతిక, మౌలిక వసతులకు నిధులు సరిపోయేంతగా సకాలంలో అందించకపోవడంతో పాఠశాలలన్నీ కనీస సౌకర్యాలు లేకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ దుస్థితిని ఎదుర్కొంటున్న గౌలిదొడ్డిలోని కేశవ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ముఖ్యమంత్రి గారి మనవడు యంగ్ అండ్ డైనమిక్ మంత్రి గారి కుమారుడు కల్వకుంట్ల హిమాన్షు దత్తత తీసుకొని అన్ని అత్యాధునిక సౌకర్యాలతో కూడిన పాఠశాలగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరిగింది. తనపుట్టిన రోజున పలు సౌకర్యాలను ప్రారంభోత్సవం చేస్తూ ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ మొదటిసారి ఈ బడిని చూసినప్పుడు కన్నీళ్లు వచ్చాయని కనీసం వసతులైన మరుగుదొడ్ల పరిసరాలు సరిగా లేకపోవడం, బడిలో మెట్లు కూడా సరిగాలేకపోవడం, ప్రత్యేకంగా హెడ్మాస్టర్ గది కూడా లేకపోవడంతో చలించిపోయిన దయార్ద్ర హృదయుడు హిమాన్షు ఆ పాఠశాల అభివృద్ధికి కంకణం కట్టుకొని నిధులు సేకరించి ఆధునీకరించడం అభినందనీయం. అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి కన్నీటి పర్యంతమే. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న పాఠశాలలోనే కనీస అవసరాల లేమితో ఉంటే అత్యంత మారుమూల ఆదివాసి గూడాలలో పల్లెల్లో గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాల పరిస్థితి ఎంత దయనీయంగా అధ్వానంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి, మనబస్తి మనబడి కార్యక్రమాలలో భాగంగా పాఠశాలల అభివృద్ధికోసం నిర్మాణాత్మక పనులు చేపట్టినా అవి పూర్తి కాలేదు.



నిధుల లేమితో అసంపూర్తిగా ఆగిపోయాయి. గతంలో ఉన్న కొద్దిపాటి వసతులు కూడా నూతన నిర్మాణాల పేరిట తొలగించడంతో మూత్రశాలలు మరుగుదొడ్లు లేక బాలికలు,ఉపాధ్యాయినిలు శారీరక, మానసిక వేదనలకు గురవుతున్నారు. అంతేకాకుండా అనారోగ్యం పాలవుతున్నారు కూడా. రాష్ట్రంలో సుమారుగా 26వేల ప్రభుత్వ బడులు ఉండగా, వాటిలో 25లక్షల మందిపైగా చదువుకుంటున్నారు. బడిబాటలో మరో లక్ష మంది పాఠశాలలో చేరడం జరిగింది.దీంతో స్కూల్‌టీచర్ల కొరత తీవ్రమైంది. గత విద్యాసంవత్సరంలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఆంగ్ల మీడియం ప్రవేశపెట్టింది. ఈ విద్యాసంవత్సరం నుండి 9వ తంగతి ఆంగ్ల మాధ్యమంలో బోధించాల్సింది. ఆపాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయుల సర్దుబాటు లేదు. తాత్కాలికంగా ఏడువేల మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. కానీ పాఠశాల విద్యాభాగంలో చదువు చెప్పే టీచర్‌నుంచి పాఠశాలలను పర్యవేక్షించే వరకు అన్నిపోస్టులు ఖాళీగానే ఉన్నాయి.దాంతో సరైన పర్యవేక్షణలేక చదువు కుంటుపడుతుందని విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా, ఏడుగురు మాత్రమే రెగ్యులర్ డిఈవోలు ఉన్నారు. పెరిగిన జిల్లాల సంఖ్య కనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు మంజూరు చేయబడలేదు.డిప్యూటీ డిఇఒ పోస్టులు 66 ఉండగా 60పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. కేవలం ఆరుగురు మాత్రమే పనిచేస్తున్నారు. మండల విద్యాధికారుల పోస్టుల్లోకూడా 95శాతం మంది ఇన్చార్జిలే కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 607మండలాలు ఉండగా, మంజూరైన మండల విద్యాధికారుల పోస్టులు 488 కానీ 17 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈఓలు ఉన్నారు. ప్రధానోపాధ్యాయుల పోస్టులు 4252 ఉండగా 2270 మంది మాత్రమే చేస్తున్నారు. 10 డైట్ కాలేజీల ప్రిన్సిపాల్ పోస్టులు ఆరు ఖాళీగాఉన్నాయి.70 సీనియర్ లెక్చరర్ పోస్టులన్నీ ఖాళీగానే ఉన్నాయి.దీంతో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి.ముఖ్యంగా ప్రధానోపాధ్యాయుల విద్యాధికారుల పోస్టు ఖాళీగా ఉండడంతో విద్యార్థులకు తీవ్రనష్టం జరుగుతుందని వాదనలు కూడా ఉన్నాయి. పాఠశాలలు సక్రమంగా నడవాలన్నా, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలన్నా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థ కీలకం. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, అన్ని విషయాలకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు ఈ విద్యాసంవత్సరం నేటివరకు చేరలేదు. పుస్తకాలు రెండు భాషలలో ముద్రించడం మూలంగా పార్ట్‌వన్, పార్ట్2గా విడదీయడం జరిగింది. పోయిన విద్యాసంవత్సరంలో పార్ట్‌వన్ పుస్తకాలే పూర్తిస్థాయిలో అందినాయి. ఈ సంవత్సరం పాఠశాల ప్రారంభమై రెండో నెల పూర్తికావస్తున్నా పాఠ్యపుస్తకాలు, పిల్లలకు అందించే ఏకరూప దుస్తులు నేటివరకు కూడా అందలేదు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు బదలీలు పదోన్నతులు నిర్వహించకపోవడం వలన,సంవత్సరాల తరబడి ఒకేపాఠశాలలో పని చేస్తూ నియామకం పొందిన దగ్గర నుంచి ఒకే క్యాడర్లో పనిచేస్తూ 317 జీవో ద్వారా నాన్‌లోకల్ పేరుతో ఇతర జిల్లాలకు విసిరి వేయడంతో కుటుంబాలకు దూరమై, ఆర్థికఅవసరాలకోసం దాచుకున్న జిపిఎఫ్ నుండి పార్ట్‌ఫైనల్స్,లోన్ల కోసం దరఖాస్తు చేసినా వాటి చెల్లింపులు లేక, సంపాదిత సెలవుల నగదు చెల్లింపు లేక డిఎలు ఇవ్వకుండా చివరికి వేతనాలు కూడా సకాలంలో చెల్లించకపోవడంతో బ్యాంకులోన్లకు సంబంధించిన వాయిదాలుచెల్లించలేక, రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలను, కూరగాయల ధరలను భరించలేక, కుటుంబ అవసరాలు తీర్చలేక తీవ్రమైన మానసిక ఆందోళనతో అభద్రత భావంతో ఉపాధ్యాయులు బిక్కు బిక్కుమంటూ పనిచేస్తున్నారు. పెరిగిన ధరలు నెలవారీగా వెంటనే మధ్యాహ్నభోజన బిల్లులు అందకపోవడంవలన వారికి ఇస్తామన్న మూడువేల గౌరవవేతనంఅమలు చేయకపోవడం వలన మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులపాలై నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మన ఊరు, మనబడి అభివృద్ధి కార్యక్రమం, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందించడం, విద్యార్థులకు పుస్తకాలతో పాటు నోటుపుస్తకాలు అందించడం,ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం లాంటి అభివృద్ధికరమైన కార్యక్రమాలు ఉన్నను, క్షేత్రస్థాయిలో విద్యపట్ల పాఠశాలల అభివృద్ధిపట్ల ఇంకను ఎంతోశ్రద్ధ చూపవలసిన అవసరం ఉన్నది. కనుక ప్రభుత్వంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదివిజీవితంలో ఉన్నత శిఖరాలనుచేరుకొని ఆర్థికంగా బలపడిన వారు చిన్నారి స్ఫూర్తిగా పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు నడుంబిగించాల్సిన అవసరం ఉంది. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయి. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతిపరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు.విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది.పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు.భూమి కంపించడంవలన జరిగే వైపరీత్యాలు, జలవైపరీత్యాలు, వడగాలి, అగ్ని,మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది.అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవ కారక విపత్తులు. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం, కరవు 19శాతం, మహమ్మారి వ్యాధులు 15శాతం, భూకంపాలు సునామీలు8శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11 శాతం, అగ్నిపర్వతాలు 1శాతం, కీటకదాడులు 1శాతం నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటటిక్స్ రిపోర్టు ప్రకారం భారత్‌లో గతమూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలుకోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారతదేశంలో ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది.20 యేళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950కోట్ల డాలర్లు (సుమారు రూ. 5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తులు పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 యేళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్‌లోయేటా 10 బిలియన్ డాలర్ల నష్టం జరుగుతోంది.మనదేశంలో భూమి వరదలకు 12 శాతం (8 శాతం) గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. దేశంలోని తీర ప్రాంతం విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవన వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టిలో విశేషమైనపాత్ర పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ) ఆంధ్రప్రదేశ్ (7 కి.మీ) రాష్ట్రాల్లో అధికంగా తీర ప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు,ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవవైవిధ్యం తీర ప్రాంతాల్లోఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పైకోట్లమేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమతుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణతీరంలోని జీవవైవిధ్యానికి చేటుతెస్తూ సమస్యకు ఆజ్యంపోస్తున్నాయి. ప్రకృతివైపరీత్యాలైన తుఫానులు, వరదల్లో మృతిచెందేవారికి ప్రభుత్వం నష్టపరిహారాన్నిఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమారంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది.ఈరంగం కొన్నినష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయసహకారాలను అందిస్తుంది.హరికేన్లు,దావాలనాలు,ఇతర విపత్తులు సంభవించినప్పుడు ఈ బీమారంగంసాయం అందిస్తున్నది.వైపరీత్యాలకు దారితీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరంచేయాలి.క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వవ్యవస్థ స్పందన బట్టిబాధిత ప్రజలకు భవిష్యత్తులోవిపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యంకలిగించాలి.●

# ఆర్థికాభివృద్ధిలో అవినీతి పాత్ర ఎంత!

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

అవినీతితో కూడుకున్న ఆర్థికవృద్ధి ఆర్థికాభివృద్ధి కాదు. మనదేశంలో జరుగుతున్నది అవినీతితో కూడుకున్న ఆర్థికవృద్ధి. అందుకే ప్రజలందరూ ఈవృద్ధిలో పాలుపంచుకోలేకపోతున్నారు. వృద్ధి ప్రక్రియలో సమ్మిళితం కాలేకపోతున్నారు. ఈ ఆర్థికవృద్ధి ప్రక్రియలో ప్రజలు భాగస్వామి కాలేక పెరుగుతున్న జాతీయ ఆదాయాలు తమకు దక్కకపోగా కనీస జీవనప్రమాణాలు పొందలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా ఆర్థికాభివృద్ధి జరిగితే వృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి.అప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది, దీనినే ఆర్థికాభివృద్ధి అనాలి. స్పష్టంగా చెప్పాలంటే ఆర్థికవృద్ధిలో స్థూల జాతీయోత్పత్తిలో లెక్కించి అదిపెరిగినట్లయితే ఆర్థికవృద్ధి జరిగిందని వీటిని ఆధారంగా చేసుకుని మనపాలకులు కూడా మన దేశం నాలుగోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని అంటున్నారు. అయితే ఆర్థికవృద్ధిలో ప్రజల ఆయు ప్రమాణం పెరిగిందా? అక్షరాస్యత రేటు పెరిగిందా? పేదరికపు స్థాయి తగ్గిందా మొదలైన సామాజిక అంశాలు లెక్కించరు. వీటిని లెక్కించితే మనదేశం అభివృద్ధి రీత్యా నాలుగువ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ లేదా 190 దేశాలలో మన స్థానం ఏదో తెలుస్తుంది. జిడిపి రీత్యా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నదని దేశం మెరిసిపోతున్నదని ఉత్తర ప్రగల్భాలు పలికే పాలకులకు పెరుగుతున్న జిడిపి అందరికీ అందలేదు అనే విషయం బాగా తెలుసు. ఈ జిడిపిలో కొందరేవారు రకరకాల అవినీతితో దేశ జిడిపిని నొక్కేస్తున్నారని తెలిసినా జిడిపిని జనాభాతో భాగించి తలసరి కట్టేస్తే ప్రజలందరికీ తలా కొంచెం సమానంగా రాదనికూడా తెలుసు.జిడిపిఅనేది వస్తుసేవలు ఉత్పత్తిలో పెరుగుదల మాత్రమే ఇది పరిమాణాత్మకమైనది. జిడిపి ఇది గుణాత్మకమైన రీతిలో పరిశీలిస్తే లేదా లెక్కిస్తే ప్రజల జీవన సంబంధంలేనిదిగా ఉన్నందున పెరిగే జిడిపి అందరూ పొందలేక కొందరికే ఇది పోతున్నవిధానం అవినీతి మయంతో కూడుకున్నది. ఇదిదేశ సమగ్రతకు సుస్థిరతకు ఆర్థిక అభివృద్ధికి ఒక జటిలమైన సమస్య.ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రభుత్వ ఆస్తులను ఆదాయాలను ప్రైవేట్‌పరం చేయడం,అవినీతి ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వరంగ బ్యాంకులను మూతపడేదిగా చేసి ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ధనికుల నుంచి వచ్చే పన్నులను తగ్గించి రాయితీకిలిచ్చి అందువలన ప్రభుత్వ ఆదాయాలు తగ్గిప్రజాసేవలు తగ్గేదిగా చేయడం కూడా అవినీతే. ఇటు ఆర్థిక అభివృద్ధిలో నిరుపేదల మమేకం కాలేక అటువంటి వనరులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం వలన ఆదాయఅసమానతలు పెరిగి పేదలు నిరుపేదలుగా మారుతున్న ముఖచిత్రమే అవినీతి.ఇక్కడ అవినీతిలో ఇచ్చేవాడు తీసుకునేవాడు ఇద్దరూ బాగుపడుతున్నారు. చెడిపోయేది పేదోడే. ఈ దోపిడీయే ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఉన్నది.అవినీతితో ఆర్థిక వృద్ధి ఉంటుంది కానీ ఆర్థికాభివృద్ధి ఉండదు. ప్రజలందరికీ ఆ వృద్ధి ఫలాలు అందవు. ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అవినీతి ఒకఅవరోధంగా ఉంది. ఉత్పత్తి కార్యక్రమాలు తగ్గిపోతున్నాయి. ధనవంతులు రాజకీయాలు నిర్ణయించడమే కాకుండా బ్యాంకులను నియంత్రించడం ఉత్పత్తి కార్యక్రమాలను నియంత్రించడం వలన డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారి ప్రజలు నిరుపేదలుగా ఉంటున్నారు. అవినీతి అంటే అధికారంలో నిజాయితీ లేనితనం. అవినీతి అవగాహన సూచిక 2021లో180దేశాల్లో మనదేశం 85వ స్థానంలో ఉందంటే ఆశ్చర్యమేస్తుంది. దీనివలన ప్రజల అభివృద్ధిపనుల్లో మమేకం కాలేక ఉచితాల కోసం ఎగబడుతున్నారు. అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధంఉందని ఆర్థిక నిపుణుల అభిప్రాయం. ఆర్థిక అభివృద్ధి జరిగి పేదరికం తొలగిపోయే సమయంలో అవినీతి అడ్డంగా ఉండటంతో వృద్ధిఫలాలు పేదలకు అందకుండా పోతున్నాయి.ప్రజల సొమ్ము అవినీతిసొమ్ముగా మారిపోతున్నది. ఈ అక్రమ సంపాదనతో ఆదాయఅసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అభివృద్ధి మార్గాలు మూసుకుపోతున్నాయి. వనరుల ఉపయోగంలో అసమర్థత ఏర్పడుతుంది. నైపుణ్యం తగ్గి మార్కెట్లో నిర్వీర్యం అవుతున్నాయి. ఫలితంగా జాతీయ భద్రతకే ముప్పు ఏర్పడుతున్నది. పన్ను ఎగవేతల వలన లక్షల కోట్లు ధనికులు స్వాహా చేస్తున్నారు. ప్రాజెక్టుల నిర్మాణం జాప్యం వలన కోట్లకొలదిరూపాయల ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నది. విద్యుత్ శక్తి రంగంలో 50శాతం ఆదాయం అవినీతితో రాకుండాపోతున్నది.మనదేశంలో ప్రజలకు అందవలసిన సదుపాయాలలో 15శాతం అవినీతి రూపేణా దోచబడుతున్నాయని ప్రపంచబ్యాంకు అంచనా. అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధంఉన్నదని అందువలన యువత అక్రమ మార్గాలే మంచివిగా భావించి డబ్బు సంపాదనకు ఎగబడి చేయరాని పనులు చేస్తూ సమాజాన్ని అధోగతిపాలు చేస్తున్నారు. మినిస్టర్స్ బ్యూరోక్రాట్స్ అనేకస్కాముల్లో ఇరుక్కొని వేల కోట్లు ప్రజాధనాన్ని వనరులను చేజిక్కించుకొని రాత్రికిరాత్రే కుబేరుల జాబితాలో చేరుతున్నారు.నూతన ఆర్థిక విధానాలు 1991లో చేపట్టినతర్వాత ఈ ప్రక్రియ వేగం పుంజుకున్నది. సంక్షేమ రాజ్య స్థాపన లక్ష్యానికి విరుద్ధంగా దేశపాలకులు 1991లో సంస్కరణల పత్రాలపై సంతకాలు చేయడం వలన విదేశీ దాస్యం ప్రత్యక్షంగా దేశంలోకి చొరబడింది. ఫలితంగా 1995లో ఇద్దరే ఇద్దరు బిలియనీర్లు ఉన్న మనదేశంలో నేడు 169కి పెరిగారు.మీరేమన్న దేశంలో ఉద్యోగాలు కల్పించి, ప్రజల ఆదాయాలు పెంచి, పేదరికం తొలగించి తద్వారా జిడిపినిపెంచి ప్రపంచ జిడిపిలో మనదేశం వాటాను పెంచుకొని ప్రపంచ కుబేరుల సరసన నిలిచారా? 1991లో కేవలం ఒకే ఒక శాతం ప్రపంచ జిడిపిలో మన వాటా ఉండగా నేడు నాలుగు లేదా ఐదు శాతానికి మాత్రమే ఉంది. ఈ పెరిగిన జిడిపి ఎవరి జేబుల్లోకి పోయింది. ప్రపంచ పేదల్లో 1/4 వంతు పేదలు మనదేశంలోనే ఉన్నారు. అవినీతిపరులైన భారతీయులు కొందరు స్విస్ బ్యాంకుల్లో డబ్బు దాచుకున్నారని 2015-16లో ఆ బ్యాంక్ అధికారులు ఒప్పుకోవడం జరిగింది. మన ప్రధాన మంత్రి కూడా ప్రతి భారతీయుని అకౌంట్లో 15లక్షల మేర డిపాజిట్ చేస్తానని కూడా వాగ్దానం చేశారు. జూన్2021 నాటికి దేశ విదేశాలలో మన అవినీతిపరుల ఆస్తులవిలువ 30,500 కోట్లకు పైగా ఉన్నదని ప్రతిపక్షాలు కూడా వాదించాయి. ప్రతిరూపాయిని వెనక్కి తెస్తానని ఆనాడు మోడీ అన్నారు. ఇది తెచ్చి దేశాభివృద్ధికి ఉపయోగించి ఉంటే అభివృద్ధి రీత్యా మన దేశం ఎంతో అభివృద్ధి చెందేది. 1991 మునుపు ఈ దేశంలో మనవారు ప్రపంచ కుబేరులలో ఉన్నారు.ఇప్పుడు ఎంతమందికి పెరిగారు అంచనా వేస్తే ఈ అవినీతి జాడ్యం తెలుస్తుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మొబైల్ వ్యాన్‌లలో కిలో టమాటా రూ.80

## నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్‌ల ద్వారా సబ్సిడీ విక్రయాలు



**న్యూఢిల్లీ,జులై 16:**దేశవ్యాప్తంగా టమోటా ధరలు భారీస్థాయికి చేరుకోవడంతో కేంద్రం రంగంలోకి దిగింది. ఆదివారం నుంచి కిలో టామోటా ధరలు రూ.80గా రిటైల్‌ధరలను నిర్ణయించింది. ఇప్పటి వరకూ కిలో 90 రూపాయలకు తగ్గకుండా ధరలు అమలయ్యాయి. దేశరాజధాని ఢిల్లీలోను, నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోను మొబైల్ వ్యాన్‌లద్వారా టమోటాలను రిటైల్‌ధరలకే విక్రయించాలని నిర్ణయించినట్లు తెలిపింది. మరిన్ని నగరాలకు కూడా ఈ మొబైల్ విక్రయ వ్యవస్థను విస్తరిస్తున్నట్లు తెలింది. దేశంలోని 500 కేంద్రాల్లో ప్రస్తుత ధరలపరిస్థితిని పరిశీలించిన తర్వాత ఆదివారం నుంచి కిలో 80 రూపాయలకు మించకుండా మాత్రమే టమోటాలు విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. ఢిల్లీ, నోయిడా, లక్నో, కాన్పూర్, వారణాసి, పాట్నా, ముజఫరాపూర్, అర్రా కేంద్రాల్లో నాఫెడ్, ఎన్‌సిపిఎఫ్‌లద్వారా టమోటాలను విక్రయిస్తోంది. ఈ వ్యవస్థను మరికొన్ని నగరాలకు విస్తరించనున్నట్లు మార్కెటింగ్ వినియోగ వ్యవహారాలశాఖలు ప్రకటించాయి. టమాటా ధరల పెరుగుదలపై కేంద్రం రంగంలోకి దిగింది. పెరుగుతున్న ధరలను కట్టడిచేసేందుకు కిలో 90కి మించి విక్రయించకూడదనినిర్ణయించింది. అంతేకాకుండా మొబైల్ వ్యాన్ల ద్వారా టమోటాలను సబ్సిడీధరలకే విక్రయించడంతో కొంతమేరరేట్లు దిగివచ్చాయి. ప్రధాన నగరాల్లో ఇప్పటికీ కొన్నిచోట్ల కిలో 250కి అమ్ముతున్నారు. ప్రత్యేకించి హర్యానాలో కిలో 300 రూపాయలుచొప్పున ధరలు పలుకుతున్నాయి. దక్షిణాదిరాష్ట్రాలనుంచి భారీ ఎత్తున టమోటాలను కొనుగోలుచేసి ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువధరలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే ముందురోజు అదిలాబాద్‌జిల్లాసరిహద్దు వద్ద బోల్తాపడిన టమోటా లారీకి పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసారంటే టమోటాలకున్న డిమాండ్ ఏస్థాయిలో ఉందో ఇట్టే తెలుస్తోంది. మెట్రో నగరాల్లో ఢిల్లీలో 178 రూపాయలు, ముంబయిలో 150, చెన్నైలో 132, హాపూర్‌లో కిలో 250 చొప్పున విక్రయిస్తున్నారు. టమోటాధరలు సహజంగా జులై ఆగస్టు, అక్టోబరు నవంబరు మధ్యకాలంలో భారీగా ధరలు పెరుగుతాయి.ఆకాలంలో పంట ఉత్పత్తి తగ్గుతుంది. ఈ ఏడాది భారీ ఎత్తున రుతుపవనాలు, ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం ఏర్పడింది. అవసరాలకు తగినంతగా టమోటా సరఫరాలేదు. దీనితో డిమాండ్ భారీగా పెరగడంతో ధరలు ఒక్కసారిగా చుక్కలనంటే స్థాయికి ఎగబాకాయి.

# మూడు లక్షల టన్నుల బఫర్‌స్టాక్ ఉల్లి కొనుగోళ్లు

### కొరత లేకుండా ముందస్తు నిల్వలు



**న్యూఢిల్లీ,జులై 16:** మార్కెటింగ్ సీజన్‌లో ఉల్లికొరత ఎదురుకాకుండా కేంద్రం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. గత ఏడాదికంటే 20శాతం అదనంగా మొత్తం మూడు లక్షల టన్నుల ఉల్లిని బఫర్‌స్టాక్‌గా నిల్వ ఉంచేందుకు కొనుగోలుచేసింది. అంతేకాకుండా బాబా ఆటమిక్ రీసెర్చి కేంద్రం ఆధ్వర్యంలో వాటి జీవితకాలం పెంచేందుకు వీలుగా ఇరేడ్రియేషన్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు కేంద్ర వినియోగవ్యవహారాలశాఖ కార్యదర్శి రోహిత్‌కుమార్ సింగ్ చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం 2.51 లక్షల టన్నుల ఉల్లిని బఫర్‌స్టాక్‌గాసిద్ధంచేసింది. ధరల స్థిరీకరణ నిధినుంచి ఈ బఫర్‌స్టాక్‌ను కొనుగోలుచేసింది. ఎలాంటి అత్యవసరపరిస్థితుల్లో అయినా కొరత లేకుండా ఉల్లిని మార్కెటింగ్‌చేసేందుకు ఈ స్టాక్ ఉంచినట్లు కేంద్రం ప్రకటించింది. పండుగల సీజన్‌లో ఉల్లి వినియోగం ఎక్కువ ఉంటుంది. అందువల్లనే బఫర్ స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు పెంచినట్లు ఆర్‌కెసింగ్ చెప్పారు. ఇపుడు ఉల్లిపరంగా ఎలాంటి కొరత సమస్య ఎదురుకాబోదని ఆయన చెప్పారు. ఇప్పటికే పూర్తి అయిన రబీసీజన్‌పంటనుంచి ఉల్లిని కొనుగోలుచేసామని, ఖరీఫ్ ఉల్లి సాగు ప్రస్తుతం కొనసాగుతోందని, అక్టోబరునాటికి మార్కెట్లకు వస్తుందని ఆయన అన్నారు. రిటైల్ మార్కెట్లలో రిటైల్‌ధరలు కొత్త పంట వచ్చేంతవరకూ పెరుగుతుంటాయని, 20 రోజులపాటు ధరల ఒత్తిడి ఉంటుందన్నారు. ఖరీఫ్ కొత్తపంట మార్కెట్లకు వచ్చినవెంటనే ధరలు తగ్గుతాయని, అందువల్ల ఎలాంటి సమస్యలుండవన్నారు. దీనికితోడు వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ కూడా ఉల్లిని నిల్వచేసేందుకు కొత్త టెక్నాలజీ అమలుచేస్తోంది. బార్క్‌తో కలిసి కొత్త వ్యవస్థను అమలుచేస్తున్నట్లు ఆర్‌కె సింగ్ తెలిపారు. పైలట్ పద్ధతిలో ముందు 150 టన్నులను గామ్మా రేడియేషన్ పద్ధతిలో నిల్వచేస్తామన్నారు. దీనివల్ల ఉల్లి మరికొంతకాలం తాజాగా ఉంటుందని అన్నారు. అక్టోబరు, నవంబరులో మార్కెట్లకు ఖరీఫ్ ఉల్లి వచ్చేంతవరకూ ఇపుడున్న బఫర్‌స్టాక్ సరిపోతుందని, ఏప్రిల్, మేనెలలో రబీ పంట సాగుతుందని, ఈ మొత్తం 65శాతం భారత్‌లోని ఉల్లి అవసరాలను తీరుస్తుందని చెప్పారు. ఓపెన్ మార్కెట్ షేల్స్ విధానంలో బఫర్‌స్టాక్స్ కొనుగోలు చేస్తామని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతోపాటు ప్రభుత్వ అధీకృత ఏజెన్సీలు రిటైల్ ఔట్‌లెట్‌లద్వారా విక్రయిస్తాయి. సరఫరా కొరత ఉన్న కాలంలో ఈ ఏజెన్సీలు సరఫరాచేస్తాయన్నారు. అఖిలభారత స్థాయిలో ఉల్లి రిటైల్‌ధరలు కిలో ఒక్కింటికి 26.79గా నడుస్తున్నాయి. గరిష్టంగా రూ.65 రూపాయలుచొప్పున కూడా విక్రయించారు. కనిష్టంగా కెజి 10 రూపాయలకు సైతం అమ్ముడుపోయాయి.

# రైతులే దేశానికి కొండంత బలం

## వారి సమస్యలు అర్థం చేసుకుంటే పరిష్కారాలు లభ్యం: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, జులై 16:** మనం రైతులు చెప్పే వాటిని వింటే, వారి కర్షకుల సాధకబాదకాలను వారి దృష్టి కోణంలో అర్థం చేసుకున్నట్లయితే దేశంలోని చాలా సమస్యలను పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదివారం అన్నారు. రైతులే ఈ దేశం బలం అని ఆయన అన్నారు. హర్యానా రాష్ట్రంలో సోనెపట్‌లోని మదీనాలో ఈ నెల 8న వరి పొలాలను సందర్శించి, అక్కడి రైతులతో గడిపిన ఓ విడియోను రాహుల్‌గాంధీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. దాదాపు 12 నిమిషాల నిడివి ఉన్న ఈ విడియోలో రైతులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అంతకుముందే తాను కూడా ట్రాక్టర్‌తో పొలం దున్నాడు. అక్కడ వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలతో మాట్లాడారు. అలాగే తాను కూడా వరి నాట్లు వేశారు. ఓ రైతు కుటుంబం ఇంటికి వెళ్లి ఆరుబయట నులకమంచంపై కూర్చుని వారిచ్చిన రొట్టెలు తిన్నారు. ఈ విడియోను ఆయన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. దాంతో పాటు రైతులే ఈ దేశానికి బలం అని హిందీలో ట్వీట్ చేశారు. హర్యానాలోని సోనెపట్‌లో తాను సంజయ్ మాలిక్, తస్బీర్ కుమార్ అనే ఇద్దరు రైతులు కలిశారు. వారిద్దరు కూడా చిన్ననాటి స్నేహితులే అని వారు చాలా సంవత్సరాలుగా కలిసే వ్యవసాయం చేస్తున్నారంటూ మరో చిన్న విడియో క్లిప్పింగ్ కూడా రాహుల్‌గాంధీ షేర్ చేశారు. తాను వారిలో కలిసి వరి పొలానికి వెళ్లానని, వారు నడుపుతున్న ట్రాక్టర్ నడుపుతూ వారితో చాలా విషయాన్ని మాట్లాడానన్నారు. అలాగే పొలంలోకి దిగి వరి నాట్లు వేశానన్నారు. మహిళా రైతులు తమ ప్రేమాభిమానాలు పంచడమే కాకుండా వారు తనను వారి స్వంత కుటుంబ సభ్యులుగా భావిం చారన్నారు. అలాగే తాము స్వయంగా తయారుచేసిన భోజనం తెచ్చి తనకు పెట్టారని ట్వీట్ చేశారు.దేశంలోని రైతులు నిజాయితీపరులే కాకుండా మంచి తెలివైన వారని రాహుల్‌గాంధీ అన్నారు. రైతులు వారు ఎంతగా కష్టపడతారో, వారి హక్కులేమిటో కూడా బాగా తెలుసన్నారు. అవసరమైతే.. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయగలరు. కనీసమద్దతు ధర కోసం రైతు బీమా కోసం వారు గొంతెత్తగలరని రాహుల్‌గాంధీ అన్నారు. మనం వారు చెప్పేది శ్రద్ధగా వింటే, వారి కష్టాన్ని సరిగా అర్థం చేసుకుంటే దేశంలోని చాలా సమస్యలకు పరిష్కారాలు లభ్యమవుతాయని ఆయన అన్నారు. రైతుల పండించే ప్రతి గింజ మనకు చేరకపోతే మన కంచం ఎలా నిండుతుందన్నారు. వారు అహరహరం కష్టపడుతున్నా వారి కష్టానికి తగిన ఫలితం, గౌరవం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేశ్ రాహుల్‌గాంధీ విడియోను షేర్ చేస్తూ.. రైతులను, వ్యవసాయ కూలీలను కలుసుకోవడం ద్వారా భారత్ జోడో యాత్రను మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు. రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను రాహుల్‌గాంధీకి ఏకరువు పెట్టారని, ఎప్పుడు లేనంతగా వ్యవసాయం చేయడం అనేది ఓ సవాల్‌గా తయారైందని అన్నారని జైరామ్ రమేష్ అన్నారు. తాము కష్టపడుతున్నది తమ పిల్లల చదువు కోసమని, వారికి నాణ్యమైన విద్య అందాలని కోరుకున్నారని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం నుంచి వారికి ఎటువంటి సహాయం అందడం లేదన్నారు.



## రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు పాలించే అర్హతలేదు

### ఎన్నికల ప్రచారం షురూ చేసిన బిజెపి అధ్యక్షుడు నడ్డా

**జైపూర్, జులై 16:** ఎన్నికలకు వస్తున్న రాజస్థాన్‌లో బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. యుపిఎ అంటేనే అణిచివేత, పక్షపాతం, అత్యాచారాలని అర్థమని ఎద్దేవా చేసారు. రాజస్థాన్‌లో ఒక్క క్షణం కూడా అధికారంలో కొనసాగేందుకు అర్హతలేదని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. బిజెపి ఆధ్వర్యంలో నహీ సహేగా రాజస్థాన్ పేరిట నిర్వహిస్తున్న ప్రచారాన్ని ప్రారంభించిన బిజెపి అధ్యక్షుడు ర్యాలీలో యుపిఎపై ధ్వజమెత్తారు. యుపిఎ అంటేనే అణిచివేత పక్షపాతం, అత్యాచారం అని అర్థమని, అదే ఎన్‌డిఎ అంటే సబ్‌కాసాత్,సబ్‌కా వికాస్, సబ్‌కా విస్వాస్,సబ్‌కా ప్రయాస్ అని అర్థమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ పాలనను అంతమొందించేందుకు బిజెపి కేడర్ సమాయత్తం కావాలని పేర్కొన్నారు. నహీసహేగా రాజస్థాన్ పేరిట నిర్వహిస్తున్న ర్యాలీతోనే రాజస్థాన్‌లో కాంగ్రెస్ పాలన అంతం అవుతుందని అన్నారు. రాష్ట్రం మొత్తం ఈ ప్రచారజాతా నడుస్తుందని ఆయన చెప్పారు. నడ్డా తన ప్రసంగంలో మహిళలపై నేరాలుపెరిగిపోతున్నాయని, ఉదయ్‌పూర్‌లో కన్హయ్యలాల్ హత్య, మతపరమైన హత్యలు హింసాకాండ వంటి వాటిని ప్రస్తావించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలపై ఆయన ఒక ప్రగతికార్డును విడుదల చేసారు.

ప్రజలను దోపిడీచేసి, హింసకు గురి చేస్తోందని, దళితులు, గిరిజన మహిళలు, చిన్నా రులు, నిరుపేదలపై దాడులు పెచ్చుమీరాయని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఎంతమాత్రం పాలన సాగించే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన శరణార్థుల ఇళ్లను ఇక్కడిప్రభుత్వం బుల్‌డోజర్లతో కూల్చివేస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలు నడుపుతోందని నడ్డా ధ్వజమెత్తారు.

## లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయేలోకి జెడిఎస్: మాజీ సిఎం బసవరాజ్ బొమ్మై



**హుబ్బలి, జులై 16:** కర్ణాటకలో మాజీ ప్రధాని దేవెగౌడ నేతృత్వంలోని జనతాదళ్ సెక్యూలర్‌పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఎన్డీయేతో కలిసి పనిచేస్తుందని రాష్ట్ర మాజీ సిఎం బసవరాజ్ బొమ్మై తెలిపారు. రాజకీయంగా ఇప్పటివరకూ వివిధ దశల్లో చర్చలు కూడా పూర్తయ్యాయని అన్నారు. జెడిఎస్ అధ్యక్షుడు హెచ్‌డి దేవెగౌడ నిర్ణయం కోసం వేచి ఉన్నామని మాజీ సిఎం స్పష్టం చేసారు. జెడిఎస్ నేత హెచ్‌డికుమారస్వామి మాట్లాడుతూ ఎన్డీయేతో కలిసి పనిచేసేదిశగానే చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. తమ నిర్ణయాలు చర్చల సారాంశాన్ని బట్టి ఉంటాయన్నారు. ఇటీవలే బిజెపి, జెడిఎస్ రెండుపార్టీల నాయకులు కూడా లోక్‌సభ ఎన్నికలకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు కొందరు నేతలు కూడా చెప్పారు. బిజెపి వృద్ధనేత బిఎస్ యెడియూరప్ప మాట్లాడుతూ తమ పార్టీ జెడిఎస్‌లు సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీని గద్దెదించేందుకు కృషిచేస్తాయని చెప్పారు. పరిస్థితులు సానుకూలిస్తే లోక్‌సభ ఎన్నికలకు కలిసి పనిచేసే అవకావం కూడా లేకపోలేదని కుమారస్వామి తెలిపారు. మొత్తం 28 స్థానాలకుగాను లోక్‌సభ ఎన్నికల్లో 25 స్థానాలు గెలిచింది. బిజెపి సమర్థించిన స్వతంత్రుడు కూడా గెలిచాడు. కాంగ్రెస్, జెడిఎస్‌లు కేవలం ఒక్కో స్థానం మాత్రమే గెలిచాయి. ఇక శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నేత నియామకంపై జరుగుతున్న జాప్యంపై బొమ్మై స్పందిస్తూ జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, ఈనెల 18వ తేదీ తర్వాత ప్రకటన ఉంటుందని అన్నారు. శాసనసభ సమావేశాలు ప్రారంభించి రెండువారాలయినా ప్రతిపక్షనేతను ఏర్పాటు చేసుకోలేకపోయిందని అధికార పక్షం విమర్శలు లేవనెత్తిన సంగతి తెలిసిందే. గృహలక్ష్మి పథకం ప్రారంభించేందుకు సోనియా గాంధీ కర్ణాటకకు వస్తున్నారన్న అంశంపై బొమ్మై స్పందిస్తూ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రతి మహిళకు 2వేల రూపాయలు ఇస్తామని కుటుంబ పెద్దకు ఈమొత్తం చేరుతుందని ప్రకటించిందని, సోనియా వస్తే మంచిదేనని, ఈస్కీంను విధిగా అమలుచేయాలని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల్లో ఇప్పటికీ స్పష్టతలేదన్నారు. గృహలక్ష్మిని పూర్తిస్థాయిలో అమలుచేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని బొమ్మై చెప్పారు. భారీ వ్యయం అవుతున్నందున కావాలనే పదేపదే వాయిదాలు వస్తూ వస్తోందని, కేవలం కొద్దిమంది లబ్ధిదారులకు మాత్రమే ఈ పథకం అమలు చేసే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు.

## ఎన్డీయేలోకి ఎస్‌బిఎస్‌పి అధినేత రాజ్‌భర్

### లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయేతో కలిసి నడుస్తాం



**న్యూఢిల్లీ,జులై 16:** ఉత్తరప్రదేశ్‌లో తనకంటూ ప్రత్యేకపార్టీ స్థాపించుకన్న రాజ్‌భర్ నేడు ఎన్‌డిఎలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఓంప్రకాష్ రాజ్‌భర్‌గా యుపి ప్రజలకు చిరపరిచితుడయిన సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్‌పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ మిత్రపక్షంగా కలిసి పనిచేస్తుందని రాజ్‌భర్ ప్రకటించారు. ఆదివారం న్యూఢిల్లీలో హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపిన రాజ్‌భర్ రానున్నసార్వత్రిక ఎన్నికలకు ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న ఎన్‌డిఎతో కలిసి కొనసాగుతామని ప్రకటించారు. రాజ్‌భర్ చేరికపై అమిత్‌షా స్వాగతించారు. రాజ్‌భర్ ఎన్డీయేలోకి రావడంద్వారా ఉత్తరప్రదేశ్‌లో తమ కూటమి మరింత శక్తివంతం అవుతుందని, దళిత, బిసి, మైనార్టీ వర్గాలు మరింత సమిష్టిగా ఎన్నికలకోసం పనిచేసే అవకాశాలు మరింతపెరుగుతాయని అమిత్‌షా ట్వీట్‌చేసారు. దళిత, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతోపనిచేసిన నాయకుడు రాజ్‌భర్ అని అమిత్‌షా కొనియాడారు. ఆయన నిర్దేశించుకున్నలక్ష్యాలు నెరవేరేందుకు ఎన్డీయేతో కలిసి పనిచేయడమే మంచిదని నిర్ణయించుకున్నారని, అందుకే ఆయన్ను సాదరంగా ఎన్డీయేలోనికి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

# కేబినెట్ మంత్రులతో వచ్చి పవార్‌ను కలిసిన అజిత్



**ముంబయి,జులై 16:** తిరుగుబాటు ప్రకటించి షిండే బిజెపి ప్రభుత్వంలో కలిసి వెళ్లిన అజిత్ పవార్‌కేబినెట్ విస్తరణ తర్వాత రెండోసారి తమ పార్టీ అధినేత, గురువు శరద్‌పవార్‌ను కలిసారు. పవార్‌తోపాటు కేబినెట్ పదవులు పొందిన మంత్రులు సైతం ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌ను ఆయన నివాసంలో కలిసారు. తొలిసారి పవార్ సతీమణి ప్రతిభా పవార్‌కు శస్త్రచికిత్స జరగడంతో చిన్నమ్మను పరామర్శించేందుకు అజిత్‌పవార్ వచ్చి వెళ్లారు. ఈ సంఘటనకు అంతగా రాజకీయ ప్రాధాన్యం సంతరించుకోలేదు. 2019లో తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అజిత్ పవార్‌ను వెనక్కి రప్పించడంలో చిన్నమ్మ ప్రతిభా పవార్ కీలకంగా వ్యవహరించారు. ఎందుకంటే చిన్నమ్మ అంటే అజిత్‌పవార్‌కు ఎంతో ప్రేమ గౌరవం ఉందని అందరికీ తెలుసు. ఆమె పిలుపుతోనే అజిత్ మళ్లీ సొంతగూటికి వచ్చారు. కానీ రెండోసారి ఏకంగా 29 మంది ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి మరీ తిరుగుబాటు ప్రకటించారు.

అంతేకాకుండా ఈసారి లక్ష్యం దెబ్బతిన్నకుండా తనకు డిప్యూటి సిఎంతోపాటు ఎనిమిది మందికి మంత్రిపదవులు కూడా సాధించుకున్నారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌కు కూడా కేంద్రమంత్రి పదవి ఇస్తామన్న హామీని కూడా పొందినట్లు సమాచా రం. ఇదిలా ఉంటే మొదటిసారి చిన్నమ్మను కలి సినా శరద్‌పవార్‌ను కలవలేదని తెలుస్తోంది. అం దువల్లనే ఇపుడు రెండోసారి కేబినెట్‌మంత్రులతో సహా వచ్చి కలిసి పవార్ ఆశీస్సులు తీసుకున్నా రన్న వార్తలు బయటికి వచ్చాయి. జులై రెండోతేదీ 29మంది ఎమ్మెల్యేలతో కలిసి బాబాయిపై తిరుగు బాటుచేసి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో కలిసారు. అజిత్‌తోపాటు ఎన్సీపీ మంత్రులు హసన్ ముష్రీఫ్, చగన్‌భుజబల్, అదితి తత్కారే, దిలీప్ వాల్సే పాటిల్‌లు శరద్‌పవార్‌ను వైబి చవాన్ కేంద్రంలో కలిసారు. సచివాలయానికి సమీపం లోనే ఈ కేంద్రం ఉంది. శరద్‌పవార్ వర్గంలో కొనసాగుతున్న ఎన్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్, పార్టీ నేత జితేంద్ర అవధ్‌లు కూడా వైబి చవాన్ కేంద్రానికి వెళ్లారు.

## పెచ్చుమీరుతున్న బెంగాల్ ఎన్నికల హింస

### ఇప్పటి వరకు40 మందిపైగా మృతి

**కోల్‌కత్తా, జులై 16:** పశ్చిమబెంగాల్‌లో పంచాయితీ ఎన్నికలు ముగిసిన నెలరోజుల తర్వాత కూడా ఎన్నికల హింస కొనసాగుతూనే ఉంది. నెలరోజులనుంచి కొనసాగుతున్న హింసాకాండలో ఇప్పటివరకూ 40 మందికిపైగా హతులయ్యారు. జూన్ 8వ తేదీ రాష్ట్రంలోని అన్ని పంచాయితీలకు ఒకేరోజు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలు పూర్తిఅయినా కూడా హింస కొనసాగుతూనే ఉంది. తాజాగా కొన్ని ప్రాంతాల్లో పెట్రోలు బాంబులు స్వాధీనంచేసుకున్నారు. ఇప్పటికీ గ్రామాల్లో ప్రత్యర్థులపై దాడులు పెరిగిపోతున్నాయన్న ఆందోళన పెరిగింది. ఇద్దరు టిఎంసి కార్యకర్తలు హత్యకు గురికాగా, మరో ఇద్దరు చిన్నారులు కూడా పెట్రోలు బాంబు పేలడంతో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. భారీ ఎత్తున కేంద్ర బలగాలను ఏర్పాటుచేసిన హింసాకాండను కట్టడిచేయలేకపోయాయన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో హింసకు ప్రధాన ప్రతిపక్షం బిజెపియే కారణమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో టిఎంసి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, న్యాయవిచారణ జరిపిం చాలంటూ ప్రధానప్రతిపక్షంగా ఉన్న బిజెపి ప్రత్యారోపణలు చేస్తోంది. 24దక్షిణపరగణాల జిల్లా,ముర్షిదాబాద్ వంటి జిల్లాల్లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, ఆస్తులు విధ్వంసానికి పాల్పడటం వంటి చర్యలు యధేచ్ఛగా కొనసాగాయి. రాష్ట్ర గవర్నర్‌కూడా హింసాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. కేంద్ర బలగాలకు సిఫారసులుచేసారు. ఎన్నికలు పూర్తయ్యాయి. మూడింట రెండొంతులుఅధికారంలో ఉన్నటిఎంసికే సీట్లు దక్కాయి. దీనితో హింసాకాండ మరింతగా ప్రజ్వరిల్లింది.



## అలాస్కాలో తీవ్రస్థాయి భూకంపం

**వాషింగ్టన్,జులై 16:** అమెరికాలోని అలాస్కా సమీపంలో భారీ స్థాయిలో భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై తీవ్రత 7.2గా నమోదయినట్లు అమెరికా భూగర్భ సర్వే శాఖ వెల్లడించింది. అధికారులు సునామి హెచ్చరికలు కూడా జారీ చేసారు. అలాస్కాలోని శాండ్‌పాయింట్‌కు 98 కిలోమీటర్లదూరంలో 32.6 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. అలాస్కా ద్వీపకల్పం, ఆలూటియన్ దీవులు, కుక్ ఇన్‌లెట్ ప్రాంతాల్లో ఈభూమి కంపించినట్లు అలాస్కా భూకంప కేంద్రం ప్రకటించింది. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదు. 1964 మార్చిలో అలాస్కాలో 9.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఉత్తర అమెరికాలో ఇప్పటివరకూ సంభవించిన భూకంపాల్లో ఇదే అత్యంత తీవ్రమైనదిగా చెపుతారు. ఆనాటి భూకంపం సునామీ సృష్టించిన విలయానికి 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇపుడు తాజాగా రాత్రి 10.48 గంటలకు భూమి తీవ్రంగా కంపించిందని శాంట్‌పాయింట్ అనే చిన్న పట్టణానికి నైరుతి దిశగా 55 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందనివివరించింది. భూకంప తీవ్రత దృష్ట్యా అమెరికాలోని ఇతర తీరప్రాంతాలు, కెనడా పసిఫిక్ తీరప్రాంతాలకు సునామి హెచ్చరికలు కూడా జారీ అయ్యాయి. అలాస్కా అమెరికాలో అత్యంత శీతల ప్రాంతం.

## జార్జియాలో కాల్పులు, నలుగురు మృతి

**జార్జియా, జులై 16:** అమెరికాలో మరోమారు కాల్పుల కలకలం రేగింది.జార్జియా రాష్ట్రంలోని హాంప్టన్ నగరంలో ఒక వ్యక్తి శనివారం ఉదయం విచక్షణారహితంగాకాల్పులకు తెగబడటంతో ముగ్గురు పురుషులు, ఒక మహిళ దుర్మరణం పాలయ్యారు. నిందితుడిని ఆండ్రే లాంగ్‌మోర్‌గా పోలీసులు గుర్తించారు.పరారీలో ఉన్న ఆతడి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నిందితుడి ఆచూకీ తెలిపినవారికి పదివేల డాలర్ల రివార్డును హాంప్టన్ పోలీస్ అధికారిప్రకటించారు. నిందితుడు అత్యంత ప్రమాదకారి అని ఆతడివద్ద ఆయుధం ఉందని పోలీసులు హెచ్చరించారు. నువ్వు ఏమూల దాక్కున్నా వెంటాడి అరెస్ట్‌చేస్తాం అంటూ హెచ్చరికలు జారీచేసారు. దక్షిణ అమెరికాకు 65 కిలోమీటర్ల దూరంలో ఈ హాంప్టన్ సబ్‌డివిజన్‌లోని హెన్రీకౌంటీలో ఈ కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. అమెరికాలో ఈ సంవత్సరం ఇలాంటి కాల్పుల ఘటన జరగడం వరుసగా 31వ సారి. ఇప్పటివరకూ అక్కడ 153 మంది తూటాలకు బలైపోయారు. 8500 మంది జనాభా ఉన్న హాంప్టన్ నగరం నాస్కార్‌ఈవెంట్స్ అంటే కారురేసులకు పేరుపొందింది.



# రైతాంగం అభివృద్ధికి నాబార్డు చేస్తున్న కృషి అమోఘం

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



ఆదివారం నాబార్డు రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 16 ప్రభాతవార్త:** దేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వారి అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోన్న నాబార్డు సేవలు అమోఘమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్ అన్నారు. ఆదివారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని నాబార్డు 42వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రైతాంగం అభివృద్ధికి నాబార్డు కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. దేశంలో గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఈ జనాభాలోని ఆహార భద్రత, పోషకాహార లోపమే కాకుండా ఇతర సవాళ్ళను కూడా పరిష్కరించవచ్చునని నమ్మే వ్యక్తుల్లో నేను మొదటి వరుసలో ఉంటానన్నారు. పేదరికం, నీరు, శక్తి, వాతావరణ మార్పు, సుస్థిర వ్యవసాయం, హార్టికల్చర్ రంగాల అభివృద్ధికి నాబార్డు అభివృద్ధి కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, గ్రామీణ రుణ సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని వ్యవసాయం, ఉద్యానవన రైతులను సంవత్సరాలుగా అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ రకంగా నాబార్డు దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరించి రైతాంగానికి అండగా నిలుస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం అభివృద్ధికి అధికంగా నిధులను కేటాయిండం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధి, పురోగతికి ప్రాముఖ్యత ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తంగా వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతను అందించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన, పరంపరంగత్ కృషి వికాస్‌యోజన, ప్రధానమంత్రి కిసాన్ మాన్-ధన్ యోజన వంటి పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం సహకారంతో రైతాంగానికి మొదటి పంటకు కనీస మద్దతు అందించడం జరిగిందని, ఇందుకు ప్రధాన కారణంగా నాబార్డు అని అన్నారు. దేశంలోని వివిధ గిరిజన ప్రాంతాలలో నాబార్డు చేపట్టిన ప్రాజెక్టులు ఆయా ప్రాంతాల పేదలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని, వారికి స్థిరమైన జీవనోపాధికి తిరిగి పొందడంలో, వారికి పోషకాహార అవసరాలను తీర్చడంలో సహాయ పడిందన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్‌పీఓ) ప్రస్తుత విధానం, పరిణామం చిన్న, మధ్య రైతాంగానికి భారతీయ వ్యవసాయాన్ని రైతులకు ప్రయోజనం చేకూర్చే స్థిరమైన వ్యాపారంగా మార్చడానికి ఒక సాధనంగా ఆవిర్భవించిందన్నారు. ఇది వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులలో గణనీయమైన మెరుగుదలకు దారితీసిందన్నారు. నాబార్డు తీసుకున్న పలు కీలక నిర్ణయాల వల్ల భారతీయ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రేరేపించడంలో, రూపొందించడంలో గణనీయమైన పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల, ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ జింగ్రన్, నాబార్డు జనరల్ మేనేజర్ పీటీ.ఉష, ఏజీఎం స్వాతి తివారి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నాబార్డు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీజీఎం చింతల సుశీల వివరించారు. అంతకుముందు రైతులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ పరిశీలించారు.

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

### టమాటా రేట్ల పెరుగుదలే ప్రత్యక్ష ఉదాహరణ

### ఎన్నికల్లో లబ్ది కోసమే యూసీసీపై చర్చ

### మణిపూర్‌లో సంఘ్‌పరివార్ వల్లే మంటలు

### సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** దేశంలో ధరలను నియంత్రించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. అందుకు టమాట రేట్లు పెరగడమే నిదర్శనమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రాబల్యం రోజు రోజుకి తగ్గుతోందన్నారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు శనివారం, ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగాయి. సమావేశంలో బీవీ రాఘవులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే ద్రవోల్బణం 4.8 శాతానికి చేరిందన్నారు. ధరల స్థిరీకరణ కోసం రాష్ట్రాలకు డబ్బు కేటాయించి, సబ్సిడీపై నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని సూచించారు. టోకు వ్యాపారులకు కనక వర్షం కురిపించడం కోసమే మోడీ సర్కార్ ధరల నియంత్రణ చర్యలు చేపట్టట్లేదని వివరించారు. తనపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధి పొందే ఉద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లా కమిషన్ ముందు పెట్టిన ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అంశంపై చర్చను లేవదీసిందని విశ్లేషించారు. దీనికి ప్రధాని నరేంద్రమోడీనే స్వయంగా సారథ్యం వహిస్తున్నారని తెలిపారు. ఈ చర్యను సమర్థించుకునేలా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్‌పరివార్ దుర్మార్గమైన ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయని వాటికి ప్రజాక్షేత్రంలోనే అడ్డుకట్ట వేయాల్సి ఉందని స్పష్టం చేశారు. యూసీసీపై ఇప్పటి వరకు కేంద్రం ఒక నివేదికను రూపొందించి చర్చకు పెట్టలేదనీ, కేవలం ఊహాగానాలతోనే ప్రజల మధ్య చర్చను జరుపుతున్నదని అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం మెజారిటీ మతస్తుల ఓట్లను రాబట్టుకోవాలనేదే బీజేపీ తాపత్రయమని బీవీ రాఘవులు విమర్శించారు. మణిపూర్‌లో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి, విధ్వంసాన్ని సృష్టించడంలో సంఘ్‌పరివార్ పాత్ర ప్రధానమైందని విమర్శించారు. అక్కడి మైటీ, కుకి తెగల మధ్య మతం ప్రాతిపదికన విద్వేష బీజాలను సంఘ్‌పరివార్ శక్తులు చాలా కాలం నుంచి నాటుతున్నాయని తెలిపారు. ఆ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్ సమస్యను సక్రమంగా పరిష్కరించ కుండా.. వివాదస్పదం చేసి, ఘర్షణ వాతావరణం తలెత్తడానికి కారణమైందని వివరించారు.


# ఒకటే పనికి రెండు మార్గాల్లో నిధులు

### కేంద్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న కెసిఆర్ సర్కారు

### తక్షణమే సిబిఐ దర్యాప్తు జరిపించాలని

### తరుణ్‌చుగ్ డిమాండ్

**హైదరాబాద్, జూలై 16 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తూ రాష్ట్రంలోని బిఆర్‌ఎస్ సర్కార్ ఒకే పనిని వేరువేరు పథకాల కింద చూపి, వాటికి రెండు సార్లు నిధులు రాబట్టి, స్వాహ చేయడం షాక్‌కు గురిచేస్తుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి మోసానికి పాల్పడటం దేశంలో ఇదే మొదటిసారి అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతి కేవలం భారీ నీటి పారుదల ప్రాజెక్టులకే పరిమిత కాలేదంటూ నిజామాబాద్ జిల్లాకు చెందిన ఆరు రోడ్డు ప్రాజెక్టులలోనూ పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఒకే పనిని రెండు పథకాల కింద చూపడంతో, రెండు సార్లు విడుదలైన నిధులను స్వాహ చేసిందన్నారు. ఈరోడు ప్రాజెక్టులను రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రుణం కింద ఒకసారి, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయం కింద రెండోసారి చూపి కెసిఆర్ సర్కార్ కేంద్ర ప్రభుత్వ సంస్థలను బురిడి కొట్టించిందన్నారు. అంటే ఒకే పనికి రెండు వేర్వేరు మార్గాల ద్వారా నిధులు రావడంతో రెట్టింపు నిధులు అయ్యాయన్నారు. ఫలితంగా కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయం పథకం కింద విడుదలైన రూ.4144 కోట్లు పక్కదారి పట్టినట్లు స్పష్టమవుతుందన్నారు. ఈ పథకం కింద అమలు చేసినట్లు చూపించిన పనులు రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రుణం ద్వారా అమలు చేసిన పనులే ఉన్నాయన్నారు. ఇదిపెద్ద కుట్ర, మోసం, దీనిపై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని తరుణ్‌చుగ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయం కింద గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ రహదారుల పనులు, తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పొందిన రుణాలతో సహా అన్నిప్రాజెక్టులపై సిబిఐ విచారణ జరిపించాలని తరుణ్‌చుగ్ డిమాండ్ చేశారు.



ఆదివారం లాల్‌దర్వాజ మహంకాళి అమ్మవారి దర్శించుకొన్న రేవంత్ రెడ్డి

# భూ తగాదాల నేపథ్యంలో..మామను చంపిన అల్లుడు

### సంఘటన స్థలంలోని మృతదేహాన్ని పరిశీలించిన సీఐ పరుశురాం,ఎస్ఐ రంజిత్‌రెడ్డి

**పెద్దఅడిశర్లపల్లి,జూలై 16,ప్రభాతవార్త:** భూ తగాదాలు,కుటుంబంలోని ఆర్థిక లావాదేవీల సమస్యల కారణంగా వ్యవసాయ పొలాల వద్ద ఒంటరిగా గొర్రెలను కాస్తున్న మామను అతి కిరాతకంగా అల్లుడు హత్య చేసిన సంఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో ఆదివారం నాడు చోటుచేసుకుంది,గుడిపల్లి పోలీసులు,బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం జక్కలి మారయ్య 60సం,కు ఇద్దరు కూతళ్లు,కుమారులు లేకపోవడంతో చిన్నా కూతురు లక్ష్మమ్మకు 10 సంవత్సరాల క్రితం గుర్రంపోడ్ మండలం తేరాటిగూడెంకు చెందిన బొబ్బిలి నారయణకు రెండు ఎకరాల పొలం కట్నం క్రింద ఇచ్చి వివాహం చేశాడు,ఇటీవల మామ పొలం అమ్మగా కొన్ని డబ్బులు రావడంతో మామ పేరు మీద ఉన్న భూమి విషయంలో వచ్చిన డబ్బుల విషయంలో మామతో తరుచు గొడవలు పడతు మామ మారయ్యను అల్లుడు వేదిస్తున్నాడు,శనివారం పోల్కంపల్లి గ్రామంలోని మారయ్య ఇంటికి వచ్చి డబ్బుల విషయంలో అత్త మంగమ్మతో భూమి అమ్మిన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి గొడవ చేశాడు,గొర్రెలు మేపేందుకు వెళ్లిన మామ మారయ్య వద్దకు వెళ్లి గొడవ పడి అతికిరాతకంగా హత్య చేశాడు, కత్తితో కళ్లలలో పొడవడంతో పాటు బండారాయితో తలపై,ముఖన్ని మొత్తం చిద్రవధం చేశాడు,రాత్రి వరకు ఇంటికి మారయ్య రాకపోవడంతో ఆదివారం ఉదయం వ్యవసాయ పొలాలలో శవంపై కనిపించాడు,నిందితుడు గుర్రంపోడ్ పోలీసు స్టేషన్‌లో లొంగి పోగా, స్థానికంగా ఉన్న ప్రజలు గుడిపల్లి పోలీసులకు సమాచారం అందించగా సీఐ,ఎస్ఐలు సంఘటన స్థలాన్నికి చేరుకొని మృతదేహన్ని పరిశీలించడంతో పాటు పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు.మృతున్ని బార్య మంగమ్మ పిర్యాదు మేరుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ ఎ.రంజిత్‌రెడ్డి తెలిపారు.



జక్కలి మారయ్య (ఫైల్)

# ఆస్తిపన్ను చెల్లించేందుకు ఆన్‌లైన్ సెల్ఫ్ అసెస్‌మెంట్ స్పందన తక్కువే

### రెండు సంవత్సరాలు కావస్తున్నా దరఖాస్తులు అంతంత మాత్రమే

### 2020 నవంబరు నుంచి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు 1,45,632 మాత్రమే

**హైదరాబాద్, జూలై 16 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చిన ప్రజల నుంచి స్పందన మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ఆస్తిపన్నును సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకుని పన్ను చెల్లించాలని పురపాలకశాఖ పలు సార్లు సూచించింది. కానీ సెల్ఫ్ అసెస్‌మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులు చాలా తక్కువగానే ఉన్నాయి. ఆన్‌లైన్ విధానంలో సెల్ఫ్ అసెస్‌మెంట్ కోసం 2020 నవంబరు 23 దరఖాస్తులు తీసుకోవడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య 1,45,633 మాత్రమే ఉన్నాయి. అయితే వచ్చిన దరఖాస్తులలో అధికారులు చాలా వరకు పరిష్కరించారు. సెల్ఫ్ అసెస్‌మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులలో 1,31,269 దరఖాస్తులను పరిశీలించి ధృవపత్రాలను అందించారు. వీటిలో 14364 దరఖాస్తులను మాత్రమే తిరస్కరించినట్లు అధికారులు ప్రకటించారు. అయితే దరఖాస్తులలో సరైన పత్రాలను అటాచ్ చేయకపోవడంతో పలు రకాల కారణాలు ఉన్నాయని, అందుకే వాటిని తిరస్కరించినట్లు వెల్లడించారు.

సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకున్న తరువాత వాటిని పరిశీలించి తక్షణమే అనుమతులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు సక్రమంగా ఉంటే అనుమతి ఇవ్వడంతో పాటు సంబంధిత రుసుమును చెల్లించిన ఒక్క రోజుల్లోనే పత్రాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులను పరిశీలిస్తే మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లాలో అత్యధికంగా 32,314 దరఖాస్తులు అందగా, వాటిలో 29,720 దరఖాస్తులకు అనుమతి ఇచ్చినట్లు, వటిలో 2594 దరఖాస్తులను తిరస్కరించినట్లు వెల్లడించారు. అతి తక్కువగా మెదక్ జిల్లాలో 300 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 261 అనుమతి ఇవ్వగా, వాటిలో 39 దరఖాస్తులను తిరస్కరించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 31 జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలలో సగానికి పైగా జిల్లాలలో సెల్ఫ్ అసెస్‌మెంట్ దరఖాస్తులు వందల సంఖ్యలోనే ఉన్నాయి. అవినీతి రహితంగా ఉండేందుకు సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకుని పన్నులు చెల్లించాలని పురపాలక శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కానీ ప్రజల నుంచి స్పందన ఆశించిన స్థాయిలో రావడం లేదు. చాలా ప్రాంతాలలో కింది స్థాయి సిబ్బంది అవినీతి కారణంగానే సెల్ఫ్ అసెస్‌మెంట్‌పై ఆసక్తి చూపించడం లేదన్న వాదన వినిపిస్తుంది. పాత నివసాల స్థానంలో కొత్త నివాసాలు వచ్చినప్పటికీ పన్ను మాత్ర పాత పన్నును చెల్లిస్తూ పన్ను ఎగవేతలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో పురపాలకశాఖ క్షేత్రస్థాయిలో దృష్టిసారిస్తే తప్ప పన్నుపెరిగే అవకాశాలు కనిపించడం లేదన్నారు. అదేవిధంగా సెల్ఫ్ అసెస్‌మెంట్‌పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉపాధ్యాయుల హాజరుపై ప్రభుత్వం నజర్

### ప్రతినెలా 5 లోపు డీఈవోలు ఉపాధ్యాయుల హాజరును ఆర్‌జేడీలకు పంపించాలి

### పర్మిషన్ లేకుండా గైర్హాజరు అయిన వారిపై చర్యలు

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల హాజరుపై పాఠశాల విద్య శాఖ నజర్ పెట్టింది. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండానే ఉపాధ్యాయులు పాఠశాలలకు దుమ్మా కొడుతున్నారని పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి రావడం తో.. ఉపాధ్యాయుల హాజరుపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన జిల్లా విద్యాధికారులు(డీఈవో) జిల్లాలోని ఉపాధ్యాయుల హాజరునున ప్రతినెలా 5 లోపు ఆర్‌జేడీలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరెక్టర్ డీఈవోలను ఆదేశించారు. ఉపాధ్యాయుల అటెండెన్స్‌ను పెంచడమే కాకుండా.. పర్మిషన్ లేకుండా గైర్హాజరయ్యే ఉపాధ్యాయులను కట్టడి చేయడంతోపాటు వారిపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వివిధ కోర్సులకు ప్రవేశ పరీక్షలు

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 16 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికిగాను వివిధ కోర్సులకు సంబంధించిన విద్యార్థులకు ఈ నెల జూలై 27, 28వ తేదీల్లో నిర్వహించనున్న ఆయా ప్రవేశ పరీక్షల వివరాలను విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్ కమిటీ డైరెక్టర్ డా. బి.రాధ మీడియాకు తెలిపారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షా కేంద్రంలో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలు 27 గురువారం ఉదయం 10.30 నుండి 1.00గంటల వరకు ఎం.ఎ మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో; మధ్యాహ్నం 2.00 నుండి 3.30గంటల వరకు ఎం.ఎ జ్యోతిషంలో; సాయంత్రం 4.00 నుండి 5.00గంటల వరకు బి.ఎఫ్.ఎ.లో; 28 శుక్రవారం ఉదయం 10.30 నుండి 1.00గంటల వరకు ఎం.ఎ తెలుగు; మధ్యాహ్నం 2.00 నుండి 3.30గంటల వరకు ఎం.ఎ హిస్టరీ, కల్చర్ అండ్ టూరిజంలో; సాయంత్రం 4.00 నుండి 5.00గంటల వరకు బి.ఎల్ఐ.ఎస్‌సి కోర్సుల్లో జరుగుతాయని వివరించారు. బి.ఎఫ్.ఎ అభ్యర్థులకు 27 గురువారం ఉదయం 11గంటల నుండి ప్రాయోగిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 25 మంగళవారం నుండి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవలసిందిగా తెలియజేశారు. ముఖ్యగమనిక : ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకునే వారు తేదీ: 22-07-2023 శనివారం వరకు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవచ్చునని ఆమె పేర్కొన్నారు.

# హైదరాబాద్ నుంచి నేరుగా అమెరికాకు విమాన సర్వీసు ఏర్పాటు చేయాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరిన యుఎస్ ఎన్నారైలు

**హైదరాబాద్, జూలై 16 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి నేరుగా అమెరికాకు విమాన సర్వీసుల ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని యుఎస్ ఎన్నారైలు కోరారు. ఈమేరకు కేంద్ర మంత్రికి ఒక వినతిపత్రాన్ని అందించారు. అమెరికాలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలుగు ఎన్నారైలు కలిసి తమ విజ్ఞప్తిని లేఖ రూపంలో అందించారు. ఢిల్లీ, ముంబై వంటి అనేక ఇతర భారతీయ నగరాలు ఇప్పటికే యుఎస్ఎలోని ప్రధాన నగరాలతో నేరుగా విమాన కనెక్షన్‌లను కలిగి ఉన్నాయని, యుఎస్‌యు నుంచి హైదరాబాద్‌కు నేరుగా విమానాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఇతర పెద్ద పట్టణాలకు సమాంతర అభివృద్ధి సాధ్యమౌతుందని



వివరించారు. వాణిజ్యం, పెట్టుబడులు, పర్యాటకం కోసం ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్ ఆకర్షణను పెంచుతుందన్నారు. యుఎస్ఎ నుంచి హైదరాబాద్‌కు నేరుగా విమాన మార్గాన్ని ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను సాంస్కృతిక మంత్రిత్వశాఖ, పర్యాటక శాఖ పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఎయిర్ ఇండియా కొత్త ఫ్లైట్‌లను ఆర్డర్ చేయడంతో పాటు కొత్త రూట్లలో విమాన సర్వీసులను తెచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. కేంద్ర అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా ప్రవాసులు కోరిన నెరవేరేలా చూస్తామని కిషన్‌రెడ్డి హామి ఇచ్చారు. కేంద్రమంత్రికి వినతి పత్రం ఇచ్చిన వారిలో విలాస్ జంబుల, లక్ష్మణ్, సంతోష్, శ్రీకాంత్, ప్రదీప్, వంశీ, మధుకర్‌రెడ్డి, రామ్ వేముల, రఘువీర్‌రెడ్డి, శ్రీనివాస్ దార్గులలు ఉన్నారు.

#### కిషన్‌రెడ్డితో టిడిఎఫ్ నేతల సమావేశం

తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన కిషన్‌రెడ్డితో అమెరికాలో ఉన్న ప్రవాస తెలంగాణ వాదులు, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం నేతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిఎఫ్ మాజీ అధ్యక్షులు మురళీ చింతలపాని, లక్ష్మణ్, ఇతర కార్యవర్గ సభ్యులతో కిషన్‌రెడ్డి భేటి అయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధనంలో ప్రవాస తెలంగాణ వాసులు, ముఖ్యంగా టిడిఎఫ్ పోషించిన పాత్రను ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ప్రస్తావించారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీలపై రేపు హైకోర్టులో విచారణ

### వాదనల అనంతరం తీర్పు వెలువడితే బాగుంటుందంటున్న సంఘాలు

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన బదలీలు, పదోన్నతుల కేసు రేపు(మంగళవారం) హైకోర్టులో విచారణకు రానుంది. ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడుతూ వస్తున్న కేసు మంగళవారం విచారణ జరిగి తుది తీర్పు వస్తే బాగుంటుందని ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కోసం పాఠశాల విద్య శాఖ ఈ ఏడాది జనవరిలో షెడ్యూల్‌ను జారీ చేసి బదలీల కోసం దరఖాస్తులను స్వీకరించారు. సీనియారిటీ లిస్టును తయారు చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. అయితే ఉపాధ్యాయ సంఘాలకు ప్రయారిటీ పాయింట్ల కేటాయింపు మరియు స్పౌజ్ పాయింట్ల కేటాయింపుపై కొందరు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు కేసును ఏప్రిల్‌లో విచారించగా జూన్‌కు వాయిదా వేశారు. తరువాత రెండుసార్లు వాయిదా వేశారు. మంగళవారం విచారణ చేపట్టనున్నారు. కనీసం ఇప్పుడైనా కేసు విచారణ చేపట్టి తీర్పు వచ్చేలాగా ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నికలు ఉన్నందున అంతకంటే ముందుగానే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేదానికంటే ముందే సమస్యను పరిష్కరించి బదలీలు, పదోన్నతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన, పోరాట కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి.

# ఆదివాసీ చెంచులకు పోడు భూముల పట్టాలు పంపిణి చేయాలి

### ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన చెంచులు, పౌర హక్కుల సంఘం నేతలు

**హైదరాబాద్ (సైఫాబాద్) జులై 16 ప్రభాతవార్త:** తరతరాలుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదిమజాతి గిరిజనులు (చెంచులు) నల్లమల అటవి ప్రాంతంలో జీవిస్తున్న వారికి పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం, అనేక మంది చెంచులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కు వినతి పత్రాన్ని సమర్పించామని సంఘం నేతలు, చెంచులు తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, బాధిత చెంచులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ చట్టం ప్రకారం చెంచులకు రాష్ట్ర ప్రభుత్వం పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వడం లేదని, అటవీ శాఖాధికారులు రకరకాల వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అటవీ హక్కు చట్టాన్ని ఫారెస్టు అధికారులు తుంగలో తొక్కి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తునా న్నరని విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పోడు భూముల పట్టాల కోరకు 18,860 మంది చెంచులు దరఖాస్తు చేసుకుంటే ఇందులో కేవలం 2,296 మందికి మాత్రమే ప్రభుత్వం 5,460 ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చిందని, 16,564 మందికి పట్టాలు ఇవ్వకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. అయితే కొంత మంది గిరిజనేతరులకు పట్టాలను పంపిణి చేసిందని, ఈ చెంచు రైతులను అడవీ నుంచి వెళ్ళగొడుతున్నదని, వీరంతా అటవీ ఉత్పతులు, పోడు భూమిపై ఆధారపడి తరతరాలుగా జీవనం గడుపున్నారని వారు తెలిపారు. ప్రతి చెంచు రైతుకు పట్టాలు ఇవ్వాలని, రెవిన్యూ రికార్డుల నుంచి తొలగించిన భూముల మొత్తాన్ని తిరిగి రెవిన్యూ రికార్డులలోకి ఎక్కించాలని, అలాగే ధరణి రికార్డులలో నమోదు చేయాలని, అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. చెంచు రైతులు తమ పోడు భూముల విషయాలపై ఎంఆర్ఓ, ఆర్‌డిఓ, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తదితరులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని, చివరికి మంత్రిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించామన్నారు. ఈ పోడు భూముల విషయంలో ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి చెంచులకు న్యాయం చేయాలని వారు కోరారు. అడవీలో ఉండే ఈ ఆదివాసీ చెంచులు 60 మంది ఒక లారీలో నగరానికి వచ్చి వారి బాధలను మీడియాకు తెలియజేశారు.




ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసీ (చెంచుల) మహిళా రైతు ఈదమ్మ. చిత్రంలో లక్ష్మణ్, నారాయణరావు తదితరులు

# గ్యాస్ లీకేజీ ఘటనలో మరో బాలుడు మృతి

### ఆరుకు చేరిన మృతుల సంఖ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూలై 16, ప్రభాతవార్త:** ఈనెల 11వ తేదీ దోమలగూడలోని రోజ్ కాలనీలో జరిగిన గ్యాస్ లీకేజి ఘటనలో తీవ్ర గాయాల పాలయ్యి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో బాలుడు నిహాన్ (4) ఆదివారం మరణించాడు. బోనాల పండుగ సందర్భంగా పుట్టింటికి వచ్చిన ధనలక్ష్మి, ఆమె పిల్లలు ముగ్గురుతో పాటు ఆమె తల్లి పద్మ (55), పద్మ చెల్లి నాగమణి (40) గ్యాస్ లీకేజీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, గాంధీలో చికిత్స పొందుతూ మృతిచెందటంతో రోజ్ కాలనీలో విషాధఛాయలు అలుముకు న్నాయి. ప్రస్తుతం నాగమణి భర్త ఆనంద్ గాంధీ ఆసుత్రిలో చికిత్స పొందుతు న్నాడు. అతని పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు సమాచారం.

# చేర్యాలలో కానిస్టేబుల్ పేకాట విడియో వైరల్

### పోలీసు వ్యవస్థకు మాయని మచ్చతెస్తున్న సిబ్బంది

**చేర్యాల,జూలై 17, ప్రభాతవార్త:** ప్రజల భద్రత కోసం 24 గంటలు శక్తివంచన లేకుండా పని చేస్తున్న పోలీసుశాఖకు కొందరు కింది స్థాయి సిబ్బంది తీరువల్ల తలవంపులు తప్పడం లేదు. పై అధికారుల ఆదేశాల మేరకు పట్టణం, గ్రామాల్లో కనువిప్పు కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యం పరుస్తుంటే ఇక్కడి కింది స్థాయి సిబ్బంది మాత్రం చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. స్థానిక పైఅధికారులకు మంచి ప్రసంశ పత్రాలు అందుతున్నా కింది స్థాయి సిబ్బందివల్ల మాత్రం చేదు సంఘటనలు ఎదురవుతున్నాయని చెప్పక తప్పదు. జూదం, మత్తుకు,పేకాట వాటికి యువత దూరంగా ఉండాలని పోలీస్ అధికారులు చెబుతుంటే కిందిస్థాయి సిబ్బంది వారి సూచనలను తుంగలో తొక్కి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చేర్యాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, షీటీమ్ పనిచేస్తున్న మహేష్ పేకాట ఆడుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరో కానిస్టేబుల్ రియలేస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఎవరైన చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే తప్పుడు పనులు చేయడం సరైంది కాదని పలువురు మండిపడుతున్నారు. వాహనాలను చెక్ చేస్తున్న క్రమంలో కూడా కొన్ని హెవీ లోడ్‌తో రోడ్డుపై వెళ్తున్నాయని వారికి ఫైన్ వేస్తూ అదనంగా కూడా డబ్బులు వసూల్లు చేస్తున్నారని వాహనా చోదకులు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి వ్యక్తులు పోలీస్‌శాఖలో పనిచేస్తూ, చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడుతున్నవారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.



ఇన్‌సెట్‌లో పేకాట ఆడుతున్న షీటీమ్ సిబ్బంది మహేష్

# ముంచుతున్న విత్తన సంస్థలు

## లక్కీ డ్రా పేరుతో చీటింగ్
## మంచి విత్తనాల్లో నాసిరకం మిక్సింగ్
## హైబ్రీడ్ సీడ్ పేరుతో సాధారణ రకాలు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** తెలంగాణలో పలు విత్తన సంస్థలు రైతులను నిలువునా ముంచేస్తున్నాయి. అమాయకులైన రైతులకు ఎరవేసి నకిలీ, నాసి రకం విత్తనాలు అంటగడుతున్నాయి. ఏజెన్సీలే లక్ష్యంగా విత్తన కంపెనీలు మోసాలకు తెగిస్తున్నాయి. అమాయక రైతులను లక్కీ డ్రాల పేరుతో కొన్ని సంస్థలకు చెందిన ప్రతినిధులు వంచనకు గురి చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బుకింగ్ చేయడంతోపాటు, బహుమతులు అంటూ బురిడీ కొట్టిస్తున్నారు. అందమైన బ్రోచర్లు, ఆకట్టుకునే విధంగా కరపత్రాలు చూపించి నకిలీ, నాసిరకం విత్తనాలును అంటగడుతున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విత్తన కంపెనీల ప్రతినిధులు రైతులను నమ్మించి బుట్టలో వేసుకుంటున్నారు. ఆషామాషీ కాదంటూ బంపర్ ఆఫ్ ప్రకటిస్తూ బోల్తా కొట్టిస్తున్నారు. కేవం తమ కంపెనీల విత్తన ప్యాకెట్లు మూడు కొంటే చాలు ఎద్దులు జత లేదంటే నగదు, ఇంకా రకరకాల గిఫ్టు ప్యాక్‌లంటూ గ్రామాల్లో ఊదరగొడుతున్నారు. గతంలో కూడా కొన్ని కంపెనీలు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడం, గిఫ్టుల పేరుతో 5 వేల మంది రైతుల వద్ద నుండి ఒక్కొక్కరి వద్ద 200 నుండి 400 రూపాయల వరకూ లక్కీ డ్రా పేరిట వసూలు చేశారు. గిఫ్ట్ మాత్రం ఎవరికి రాలేదు సరికదా, ఇచ్చిన మిరప, పత్తి తదితర విత్తనాలు సైతం కాత, పూత లేక పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వచ్చింది.

ఇప్పుడు కూడా అదే విధంగా మూడు విత్తన కంపెనీలకు చెందిన ప్రతినిధులు విత్తనాలు, గిఫ్టల పేరుతో మళ్లీ వసూలు చేస్తున్నట్లు పలువురు బహిరంగంగా చెబుతున్నారు. కాగా తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వాటిలో నకిలీ, నాసి రకం విత్తనాలను కలుపుతున్నారు. బ్యాగ్‌లను కూడా మార్చి హైబ్రీడ్ సీడ్ పేరుతో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా వరికి సంబంధించి కిలో విత్తనాలు 15 రూపాయలకు కొనుగోలు చేసి నాసి రకం విత్తనాలను కలిపి వాటిని 300 రూపాయలకు అమ్ముతున్నారు. 30 కిలోల విత్తన బస్తాలను రైతుల పేర్లతో వివిధ సంస్థలు కొనుగోలు చేసి వాటిని 8 కిలోల బ్యాగ్‌లలో ప్యాకింగ్ చేసి ఇతర బ్రాండ్ల పేరు మీద హైబ్రీడ్ సీడ్ పేరుతో విక్రయిస్తున్నారు. 8 కిలోల బస్తాను 1,200 రూపాయలకు పైగా వీలును బట్టి అమ్ముతున్నారు. ఈ విధంగా బీపీటీ, ఆర్‌ఎస్‌ఆర్, 1001, 1010 రకాలతోపాటు, నోటిఫైడ్ వరి విత్తనాలను రైతులకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది.

మరికొన్ని సంస్థలు అనామక కంపెనీల పేరుతో లైసెన్సులు తీసుకుని గడువు తీరిన, నాసిరకం విత్తనాలు అమ్ముతున్నారు. సాధారణ పంటనే ప్రముఖ సంస్థల పేర్లతో ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుండి సాధారణ పంటలను తెచ్చి ఇక్కడ ప్యాకింగ్ చేసి అధిక రేట్లకు అమ్ముతున్నారు. వానాకాలంలో విత్తనాలు విక్రయించాలంటే వాటిని గత ఏడాది విత్తన పంటగా పండించాల్సి ఉంది. చాలా కంపెనీలు అసలు విత్తన పంటలు పండించకుండానే నేరుగా వ్యవసాయ మార్కెట్లలో పంటలను కొని విత్తనాల పేరుతో ప్యాక్ చేసి అమ్ముతున్నట్లు తెలుస్తోంది.



# ఉక్రెయిన్‌కు దక్షిణకొరియా 150 మిలియన్ డాలర్ల సాయం

**కీవ్, జులై 16:** యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో దక్షిణకొరియా అధ్యక్షుడు ఆకస్మిక పర్యటన చేసి ఇతర దేశాలకు ఆశ్చర్యంకలిగించారు. దక్షిణకొరియా అధ్యక్షుడుయూన్‌సుక్ యోల్ తన పర్యటనలో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. రష్యాతో యుద్ధంచేస్తున్న ఆదేశానికి తన మద్దతునుప్రకటించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు 150 మిలియన్ డాలర్ల ఆర్థికసాయం ప్రకటించారు.

రష్యా దాడి తర్వాత ఉక్రెయిన్‌లో దక్షిణకొరియా అధ్యక్షుడు పర్యటించడం ఇదే తొలిసారి. గడచిన 17 నెలలుగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌సైన్యానికి అవసరమైన హెల్మెట్లు, శరీర కవచాలు భారీ ఎత్తున సరఫరాచేస్తామని హామీ ఇచ్చారు. ఉక్రెయిన్ సార్వభౌమత్వానికి, ప్రాదేశిక సమగ్రతకు దక్షిణ కొరియా అండగా నిలుస్తుందనివెల్లడించారు. నాటో సదస్సుకు వెళుతుండగా దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్ తన భార్య కిమ్ కియోన్ హీతో కలిసి లిథువేనియా, పోలండ్ దేశాల్లో పర్యటించారు. అక్కడినుంచే నేరుగా ఉక్రెయిన్‌ను కూడా సందర్శించారు. రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత దక్షిణ కొరియా అధ్యక్షుడు తొలిసారి ఉక్రెయిన్‌లోపర్యటించారు.

# గ్యాంగ్‌రేప్ నిందితుల్లో బిజెపి నేత కుమారుడు

## ఎంపిలోని దతియాలో అక్కాచెల్లెళ్లపై అత్యాచారం

**భోపాల్, జులై 16:** రాష్ట్రంలోని దతియా జిల్లాలోజరిగిన మహిళపై సామూహిక అత్యాచారం కేసులు ఒక బిజెపి నాయకుడి కుమారుడు కూడా ఉన్నట్లు తేలింది. దతియా జిల్లాలో ఇద్దరు సోదరీలపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటనతో బాధితులతరపు బంధువులు, స్థానికులు మొత్తంపోలీస్ స్టేషన్‌ను చుట్టుముట్టి కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తంచేసారు. కాగాపోలీసులునలుగురిలో ఇద్దరిని అరెస్టుచేసారు. హోంమంత్రి నరోత్తమ్‌మిశ్రా ప్రాతినిధ్యం వహిస్తున్న దతియా నియోజకవర్గంలోనే ఈసంఘటనజరగడం తీవ్ర నిరసనలకు ఉద్రిక్తతలకు తావిచ్చింది. బిజెపి దతియా జిల్లా యూనిట్ అధ్యక్షుడు మాట్లాడుతూ నిందితుల్లో బిజెపినేత కుమారుడున్నట్లు రుజువయితే ఆనేతకు నోటీసులు జారీచేసి తర్వాత క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్యాంగ్‌రేప్ బాధితురాలు లైంగిక హింసలో స్థానిక బిజెపినేత కుమారుడున్నాడని సాక్ష్యం చెప్పింది. సంఘటన తర్వాత బాధితుల్లో ఒకరు ఇంటికి చేరుకుని ఆత్మహత్యచేసుకోవాలని ప్రయత్నించింది. దీనితో ఆమెను విరమింపచేసి సమీపంలోని ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ఝాన్సీ ఆసుపత్రిలో చికిత్సకు చేరింది. నిందితులందరూ ఉన్నావ్‌పోలీస్‌స్టేషన్ పరిధిలోనివారేనని తేలింది. బాధితులు, నిందితులు అందరూ విద్యార్థులని దతియా జిల్లా ఎస్పీ ప్రదీప్‌శర్మ చెప్పారు. ఐపిసి సెక్షన్లతోపాటు పోక్సో చట్టం పరిధిలోకూడా కేసునమోదుచేసారు. నలుగురు వ్యక్తులు తనతోపాటు తన అక్కను కూడా కిడ్నాప్‌చేసారని, తమను ఒక ఇంట్లోకి తీసుకువెళ్లి తమపై అత్యాచారానికి పాల్పడ్డారని చెల్లెలు చెప్పింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే కేసునమోదయింది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల ఆచూకీతెలిపేందుకు పోలీసులు పదివేల రివార్డు ప్రకటించారు.



# పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు శ్రీవాణి నిధులు

● 'డయల్ యువర్ ఇఒ'లో ధర్మారెడ్డి

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ,పునరుద్దరణకు నిబంధనల ప్రకారం శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆర్థిక సాయం అంది స్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేశారు. దాదాపు 9లక్షల మంది భక్తులు ఇప్పటివరకు శ్రీవాణి ట్రస్ట్‌కు దాదాపు 880కోట్ల రూపాయలు విరాళాలిచ్చినట్లు చెప్పారు. ఈ నిధులతో దాదాపు 2,500 ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఆలయాల్లో ధూపదీప నైవే ద్యాలకోసం ప్రతినెలా 5వేల రూపాయలు అందిస్తు న్నట్లు ఇఒ వివరించారు. శ్రీవాణి ట్రస్టు నిధులు దుర్వినియోగమయ్యాయని ఇటీవల కొంతమంది దుష్ప్రచారం చేశారని, ఇలాంటి ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని మంచినీళ్ల గుంటను అభివృద్ధిచేసి గోవిందరాజస్వామి విగ్ర హాన్ని ప్రజలు చూసే అవకాశం కల్పిస్తామన్నారు. ఆదివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవనంలో 'టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీర బ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు,పిఆర్‌ఒ డాక్టర్‌తలారి రవితో కలసి డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం పలు అంశాలపై మీడియాప్రతినిధులతో ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని పంచబేరాలను పరిరక్షించడమే మొదటి ప్రాధాన్యత అని ఆగమపండితులు సలహా ఇచ్చారన్నారు పంచ బేరాలలో ఏదేని విగ్రహాలు భిన్నమైతే తిరిగివాటినే కరిగించి విగ్రహాలుగా మలచాలని సూచించారు. ఇందులో భాగంగానే ఉత్సవవిగ్రహాలను పరిరక్షిం చాలని జీయంగార్లు, అర్చకులు, ఆగమపండితులు సూచించడంతో నిత్యం నిర్వహించే అభిషేక సేవ లను రద్దుచేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆలయ నిర్మాణాలు కొంతమంది కాంట్రాక్టర్లకు మాత్రమే ఇస్తున్నామని అసంబద్ధమైన ఆరోపణలు చేశారని ఇఒ అసహనం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణాలు నాలుగువిధానాలలో నిర్వహిస్తున్నా మని, ఒకటి దేవాదాయశాఖ, రెండవది టిటిడి, మూడవది ఆలయ కమిటీలు,నాలుగు సమరసత స్వచ్ఛంద సంస్థ ద్వారా మాత్రమే ఆలయాల నిర్మా ణాలు చేస్తున్నామన్నారు. తిరుమలలో పార్వేట మండపం శిధిలావస్థకు చేరుకోవడంతోనే జీర్ణోద్ధరణ చేస్తున్నామన్నారు. టిటిడి చేపట్టిన పారాయణయజ్ఞంలో జులై 3వతేదీన తిరుమల నాదనీరాజన వేదికపై వ్యాసమహర్షి విరచిత శ్రీమద్‌భాగవతం ప్రవచనం ప్రారంభమైందన్నారు.

రోజూ సాయంత్రం 6గంటలనుండి 7గంటల మధ్య జరిగే ఈ కార్యక్రమాన్ని ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని ఇఒ తెలిపారు. తిరుమలకు వచ్చిన భక్తులు గదులు తీసుకునే సమయంలో యుపిఐ విధానంలో కాషన్‌డిపాజిట్ చెల్లింపులు చేస్తే గదులు ఖాళీచేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ జరుగుతుందన్నారు.

మరో విధా నంలో డ్రెబిట్,క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులుచేసి గదులు పొందిన భక్తులకు 3నుంచి 7రోజుల లోపు వారిఖాతాలకు కాషన్‌డిపాజిట్ మొత్తం జమచే యడం జరుగుతుందన్నారు. ఈసమాచారం ధృవీక రించకోకుండా కొందరు భక్తులు కాల్‌సెంటర్‌లకు ఫోన్‌చేస్తున్నారన్నారు. భక్తులు తమ ఖాతాలను పరిశీలించుకుని కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ కాకపోతేనే సంప్రదించాలని ఇఒ కోరారు. నడక మార్గాల్లో భక్తులు గుంపులుగా వచ్చేలా భద్రతా సిబ్బందిని నియమించామన్నారు. తిరుపతి స్విమ్స్ఆస్పత్రిలో 100కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.



# లాల్‌దర్వాజ మహంకాళిని దర్శించుకున్న 'భట్టి' దంపతులు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క దంపతులు కుటుంబసమేతంగా ఆదివారం లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం పండితులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారి దగ్గరికి తీసుకెళ్ళి పూజలు చేయించారు. భట్టి దంపతులు మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం అయ్యగార్లు ఆశిర్వచనం ఇచ్చారు అమ్మవారి పసుపు కుంకుమ ప్రసాదం దంపతులకు అందజేశారు. సికిందరాబాద్ డిసిసి అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భట్టికి ఆలయం వద్ద ఘనస్వాగతం చెప్పారు. బందోబస్తుకు వచ్చిన అడిషనల్ డిజి సుధీర్‌బాబు మర్యాదపూర్వకంగా భట్టి విక్రమార్కను కలిశారు.

# మానవత్వం చాటిన మంత్రి కెటిఆర్

## క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 16:**ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముందుడే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. ఆదివారం జగిత్యాల పర్యటనను ముగించుకొని హైదరాబాద్ తిరిగి వెళ్తుండగా మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చూసి వెంటనే కాదు దిగి పరామర్శించారు. తన కాన్వాయ్‌లో క్షతగాత్రులను తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు.రామాయంపేట నుంచి సికింద్రాబాద్ వెళ్తునన రాణిగంజ్ డిపో బస్సు చేగుంట జాతీయ రహదారి బైపాస్ వద్ద మలుపు తీసుకుంటుండగా... జగిత్యాల జిల్లా కోరుట్ల నుంచి అతి వేగంగా వస్తున్న కారు బస్సును వెనుక వైపు నుంచి ఢీకోంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న షేక్ సల్మాన్,జమీరుద్దీన్ గాయపడ్డారు. వారిని స్థానికులు కారులో నుంచి బయటకు తీశారు. జగిత్యాల నుంచి హైదరాబాద్‌కు వస్తున్న మంత్రి కెటిఆర్,కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ తనయుడు సంజయ్ కారు ఆపి క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం వారిని తమ కాన్వాయ్‌లో ఆసుపత్రికి తరలించారు.

# ప్రతికూల పరిస్థితుల్లోనూ జోరందుకున్న సాగు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** ప్రతికూల పరిస్థితుల్లోనూ తెలంగాణలో వానాకాలం సాగు క్రమేపీ జోరందుకుంది. రాష్ట్రంలో గత వారం రోజులుగా అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు కురుస్తుండటంతో సాగు వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. సాగులో రాష్ట్రంలోనే ఆదిలాబాద్ టాప్‌లో ఉంది. ఇక్కడ అత్యధికంగా 97.41 శాతం మేర 5,30,802 ఎకరాల్లో విత్తులు వేశారు. ఇక అత్యల్పంగా 2.78 శాతం చొప్పున వనపర్తి జిల్లాలో కేవలం 6,326 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటి వరకూ 42,76,263 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో అత్యధికంగా 63.02 శాతం చొప్పున పత్తి 32,88,200 ఎకరాల్లో సాగు కాగా, 33.68 శాతం మేర 2,59.249 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. ఈ వానాకాలంలో ఇప్పటి వరకూ 21 శాతం లోటు వర్షపాతం చోటు చేసుకుంది. రాష్ట్ర సగటు సాధారణ వర్షపాతం 221.2 మిల్లీ మీటర్లు కాగా 174.1 మిల్లీ మీటర్లు నమోదైంది. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో సాధారణంగాను, 23 జిల్లాల్లో 20 నుండి 59 శాతం వరకూ లోటు వర్షపాతం నమోదైంది. రుతుపవనాలు ప్రవేశించిన జూన్ నెలలో సాధారణ వర్షపాతం 129.4 మిల్లీ మీటర్లు కాగా 44 శాతం లోటుతో 72.6 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. ముఖ్యంగా రుతుపవనాలు ప్రవేశించిన జూన్ నెలలో సాధారణ వర్షపాతం 129.4 మిల్లీ మీటర్లు కాగా 44 శాతం లోటుతో 72.6 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. కానీ ఈ నెలలో అడపాదడపా కురుస్తున్న వర్షాలకు వానాకాలం సాగు ఇప్పుడిప్పుడే జోరందుకుంటోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఈ సీజనులో 1,24,28,723 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి ఇప్పటి వరకూ 42,76,363 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, గత ఏడాది ఇదే సమయానికి 50,90,052 ఎకరాల్లో సాగు చేశారు. రుతుపవనాల రాక జాప్యం, వచ్చిన తరువాత కూడా వర్షాలు లేక ప్రతికూల పరిస్థితులతో సాగు

### 97 శాతంతో ఆదిలాబాద్ టాప్
### రాష్ట్రవ్యాప్తంగా 34 శాతం సాగు
### 42.76 లక్షల ఎకరాల్లో పడిన విత్తులు
### అత్యధికంగా 32 లక్షల ఎకరాల్లో పత్తి

ముందుకు సాగ లేదు. దీంతో గత ఏడాది కంటే 8 లక్షల ఎకరాల్లో పంటల సాగు తగ్గింది. ఇక రాష్ట్రంలో పత్తి సాధారణ విస్తీర్ణం 50,59,225 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 31,88,200 ఎకరాల్లో విత్తారు. ఇది గత ఏడాది కంటే దాదాపు 4.50 లక్షల ఎకరాలు తక్కువ. వరి, జొన్న, మొక్కజొన్న, కంది, పెసర, మినుము తదితర ఆహార ధన్యాలు అన్నీ కలిపి 11.35 శాతంగా 7,63,524 ఎకరాల్లో సాగయ్యాయి. ఇది గత ఏడాది కంటే 10 లక్షల ఎకరాలు తగ్గింది. సోయాబీన్, వేరుశెనగ, సన్‌ఫ్లవర్, ఆముదం తదితర ఆయిల్ పంటల సాగు విషయానికి వస్తే సాధారణ విస్తీర్ణం 5,19,531 ఎకరాలకు 3,20,823 ఎకరాల్లో సాగయ్యాయి. అలాగే సోయాబీన్ 3,19,170 ఎకరాల్లోను, మొక్కజొన్న 1,68,781 ఎకరాల్లోను, కంది 2,59,249 ఎకరాల్లోను విత్తారు. కాగా రాష్ట్రంలో 13 జిల్లాల్లో లక్ష ఎకరాలకు పైబడి వానాకాలం పంటలు సాగు చేశారు. మిగిలిన జిల్లాల్లో లక్ష ఎకరాల లోపు సాగయ్యాయి. రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లాలో 3,47,711 ఎకరాల్లోను, మంచిర్యాలలో 1,06,278 ఎకరాలు, నిర్మల్‌లో 2,05,318 ఎకరాలు, నిజామాబాద్‌లో 1,52,180 ఎకరాలు, కామారెడ్డిలో 1,37,240 ఎకరాలు, సంగారెడ్డిలో 3,81,257 ఎకరాలు, ఖమ్మంలో 1,16,379 ఎకరాలు, కొత్తగూడెంలో 1,10,839 ఎకరాలు, వికారాబాద్‌లో 2,28,495 ఎకరాలు, నారాయణ్‌పేట్‌లో 2,31,775 ఎకరాలు, నాగర్‌కర్నూల్ 1,46,558 ఎకరాలు, నల్లగొండలో 4,86,798 ఎకరాల్లో భువనగిరి జిల్లాలో 1,08,816 ఎకరాల్లో ఇప్పటి వరకూ వానాకాలం పంటలు సాగయ్యాయి. ఈ వారంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వానాకాలం సాగు కూడా జోరందుకుంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

# అన్ని అసెంబ్లీ సీట్లు వైఎస్సార్సీవే

## సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,జులై16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అన్ని అసెంబ్లీ సీట్లు గెలుచుకునే పరిస్థితి స్పష్టంగా ఉందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ప్రజలను మనపై పెట్టుకునే విశ్వాసానికి అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలో నాయకులు,కార్యకర్తలు సంఘటితంగా పరిశ్రమిం చాలన్నారు. ఆదివారం వైకాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా



నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ కో- ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ,పార్టీ పరిశీలకులతో ఈ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.ప్రజలు ప్రభు త్వానికి మద్దతుగా ఉన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పార్టీ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవ హరించాల న్నారు. దొంగఓట్ల తొలిగింపు, అర్హులైన వారిని ఓటర్లుగా చేర్చే విషయంలో చురుకుగా ఉండాల న్నారు. అసైన్డ్ భూములు,చుక్కల భూముల విష యంలో ప్రభుత్వం తీసుకున్న మేలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలన్నారు.

9 నెలల్లో ఎన్నికలు రాబోతున్న తరుణంలో పార్టీకి ప్రతిరోజు కీలకమే అన్నారు. పార్టీ పరిశీలకులు, ఎంఎల్ఏలకు,కోఆర్డినేటర్లుకు సంధానకర్తలుగా క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. వలంటీర్లను ఢీఫేమ్ చేయాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. వలంటీర్లుపై ప్రతి పక్షాలు చేస్తున్న విద్వేష, విషపూరిత ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. విపక్షాల నాయకుల రెచ్చ గొట్టే ప్రసంగాల విషయంలో సమన్వయంతో వ్యవహరించాలన్నారు .వలంటీరు వ్యవస్థను అవమాన పరుస్తూ పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారన్నారు.

# అడుగంటుతున్న జలాశయాలు!

≫ నమోదైంది. గత ఏడాదితో పోల్చితే 64శాతం తక్కువ వర్షం కురిసింది. 21 జిల్లాలో సాధారణ సగటు వర్షాపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. తెలంగాణలో 612 మండలాలు వుండగా 324మండలాలలో వర్షాభావ పరిస్థితి నెలకొంది. వరంగల్, భద్రాది, కొత్తగూడెం, ఆదిలాబాద్, నల్లగొండ, మేడ్చల్‌మల్కాజిగిరి, జగిత్యాల, జయశంకర్ ములుగు,యాదాద్రి, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, నాగర్‌కర్నూల్, హైదరబాద్, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, సూర్యపేట,మహబూబాబాద్, వనపర్తి, హనుమకొండ, కరీంనగర్ ఖమ్మం జిల్లాలో లోటు వర్షాపాతం నమోదైంది. ఇది ప్రధాన నదులు ఉపనదులు వాగులపై ప్రభావం చూపుతున్నది. ఎస్సారెస్పీకి ఆదివారం ఎగువ నుంచి 17496 క్యూసెక్కుల వరదనీరు వస్తున్నది.జులై రెండోవారం వరకు గోదావరి లో నీటి జాడలే కనపడలేదు. కష్ణానదికి ఆ మాత్రం కూడా నీటి వరద రావడంలేదు. ఇప్పటి వరకు కృష్ణానదికి వచ్చిన నీటి ప్రవాహాలను పరిగణలోకి తీసుకుటే 2002, 2003, 2014 సంవత్సరాల నాటి దుర్భిక్ష పరిస్థితులు ఎదురవుతాయా అనే భయాందోళన వ్యక్తం అవుతోంది. కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు జీవనాధారం కృష్ణానది. నైరుతి ఋుతుపనాల సీజన్ ఆరంభమై నేటికి 48 రోజులులైంది.

ఎగువన ఉన్న ఆల్మట్టికి కొద్దిపాటి వరద వచ్చింది.జులై పదివరకు క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి నీటి ప్రవాహాలు ఆల్మట్టి జలాశయంలోకి రాలేదు. 2014 జులై రెండో వారం వరకు ఆల్మట్టిలో 0.23 టిఎంసి నీరుమాత్రమే వచ్చిచేరింది. తరువాత 15రోజులకు ఆ సంవత్సవం 120 టిఎంసిల నీరు రావడంతో ఆగస్టులో దిగువకు నీరు విడుదల చేశారు. 2015 వర్షాకాలం నుంచి వరుస సంవత్సరాలలో ఆల్మట్టికి జులై రెండో వారం వరకు సగటున 27 టి ఎం సిల నీరు ఆల్మట్టి క్యాచ్‌మెంట్ ద్వారా నీరు వచ్చిచేరడం జరిగేది. కానీ ఈ ఏడు ఆ పరిస్థితి కనపడటంలేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణానది అత్యంత జీవనాధారమైది. శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి బహుళార్థక సాధక ప్రాజెక్టులతో పాటు నెట్టంపాడు, భీమా, కల్వకుర్తి, తెలుగుగంగా , గాలేరు-నగరి, హంద్రీ-నీవా తదితర ప్రాజెక్టుల పరిధిలో సాగునీరు తాగునీరు వసతి కల్పించడంలో కీలకమైనవి. శ్రీశైలం జూరాల నుంచి నెట్టంపాడు, భీమా, కల్వకుర్తి, తెలుగుగంగా , గాలేరు-నగరి, హంద్రీ-నీవా తదితర ప్రాజెక్టుల నీరు వచ్చిచేరుతుంది. బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం 811 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు కేటాయించారు. ఇందులో 450 టిఎంసిల నీరు కర్నాటక ప్రాజెక్టులనుంచి రావాలి. తెలుగు రాష్ట్రాలలో కృష్ణానదిపై ఉన్న మొదటి ప్రాజెక్టు జూరాల ప్రాజెక్టుకు గత ఏడాది 40గేట్లు ఇదే సమయానికి వరద రావడంతో ఎత్తినారు. దీని సామర్థ్యం చాలా తక్కువ దిగువన ఉండే శ్రీశైలం 215 టిఎంసిల సామర్థ్యం కలిగి ఉంటది. దీనిలోకి 100 టిఎంసిలు వస్తే జలవిద్యుత్ ఉత్పత్తి చేస్తూ సాగునీటి అవసరాలు తీర్చుతూ నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులకు భరోసా కలిగించే అవకాశం వుంటుంది. శ్రీశైలంకు గత 48రోజుల నుంచి 1.3 టి ఎంసి నీరు మాత్రమే వచ్చింది.శ్రీశైలంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైనా ఆల్మట్టిలో ఎంతో కొంత ప్రవాహం వుండేది. ఇపుడు నీరు అక్కడకు కూడా రాకపోవడంతో ఆందోళన తీవ్రమవుతున్నది.శ్రీశైలంకు 2015 జులై రెండోవారం వరకు 1.3 టిఎంసిలు వచ్చాయిఅపుడు ఆలమట్టిలో 45టిఎంసిల నీరు వుండేది. ఆ సంవత్సరం మొత్తంగా 73.75 టి ఎంసి వరదనీరు మాత్రమే శ్రీశైలంకు వచ్చింది. 2015 అతి తక్కువ నీరు శ్రీశైలం ప్రాజెక్టులోకి వచ్చిన సంవత్సరంగానిలిచి పోయింది. అంతకు ముందు 2002సంవత్సరం కూడా జులై మొదటి పక్షంకు 4.97 టిఎంసిలు నీరు 2003లో 3టి ఎంసిలు నీరు శ్రీశైలంలోకి వచ్చింది.

2002లో ఆగస్టులో 107 టిఎంసిలు, అక్టోబర్‌లో 67 టిఎంసిలు మొత్తం 223.94 టిఎంసిలు శ్రీశైలంలోకి వరద వచ్చిచేరింద. మరుసటి ఏడాది 2003లో ఆగస్టులో 43, సెప్టెంబర్ లో 39 అక్టోబర్ 38 టిఎంసిల నీరు మొత్తం కలిపి 156.8 టిఎంసిలు మాత్రమే వరదనీరు శ్రీశైలంలోకి వచ్చిచేరింది. ఇక గోదావరి నది పరివాహక ప్రాంతంలో వర్షాభావ పరిస్థితి వున్నా ప్రాజెక్టులో నీరు ప్రస్తుతం సాధారణ మట్టంలో నీరు వుంది. ఎగువన మహారాష్ట్రాలో ఉమ్మడి ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,వరంగల్ జిల్లాలో వర్షాభావం వున్నప్పటికి మేడిగడ్డనుంచి ప్రాణహిత గోదావరి జలాలు ఎత్తిపోస్తుండటంతో నీటి కొరత కనపడటంలేదు.

ఎస్సారెస్పీకి 17496 క్యూసెక్కుల నీరు బాబ్లీ ప్రాజెక్టును దాటుకుంటూ వదర వస్తుంది. 28.493 టిఎంసిలు మాత్రమే ఎస్సారెస్పీలో వుంది. అది కూడా రివ్స్ పంపింగ్ ద్వారా పంపినదే వుంది. కాళేశ్వరంలో నుంచి అలానీటిని పంపడం వల్ల డబ్బును వెచ్చించినంతగా నీరు చేరడంలేదు.మూడు రోజులకు ఒక టి ఎం సి నీరు మాత్రమే పంపింగ్ అవుతున్నది.

# ప్రాజెక్ట్ కె టైటిల్, గ్లింప్స్

## అమెరికాలో జూలై 20న, ఇండియాలో జూలై 21న విడుదల

రెబల్ స్టార్ ప్రభాకర్, క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్‌ల అత్యంత ప్రతిష్టాత్మక ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం, ప్రాజెక్ట్ కె అనేక ఆకర్షణలతో ఇప్పటికే దేశ వ్యాప్తంగా సందడి చేస్తోంది. ప్రాజెక్ట్ కె అత్యంత ఖరీదైన ఇండియన్ సినిమా, ఇండియన్ సూపర్‌స్టార్స్ ఈ చిత్రంలో అలరించనున్నారు. అమితాబ్‌బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ, ప్రభాస్‌తో స్కీన్ స్పేస్‌ను పంచుకోనున్నారు. ప్రాజెక్ట్ కె శాన్ డియాగో కామిక్=కాన్ 2023లో లాంచ్ 2023లో లాంచ్ అవుతున్న మొట్టమొదటి భారతీయ చిత్రం. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ కె టైటిల్, గ్లింప్స్



అక్కడ జరిగే ఈవెంట్‌లో భారత ప్రామాణిక కాలమానం (ఐఎస్‌టి)ప్రకారం జూలై 20న అమెరికాలో, జూలై 21న ఇండియాలో విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రభాస్, అమితాబ్ బచ్చన్‌లు పిడికిలి షేక్ చేయడం కనిపిస్తోంది. ఈ వేడుకకు ప్రభాస్, కమల్ హాసన్, దీపికా పదుకొనే , నాగ్ అశ్విన్, చిత్ర నిర్మాతలు హాజరు కానున్నారు. ప్రాజెక్ట్ కె వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న బహుభాషా సైన్స్ ఫిక్షన్ చిత్రం. ఈ చిత్రంతో సినిమా నిర్మాణ చరిత్రలో వైజయంతీ మూవీస్ సక్సెస్ ఫుల్‌గా యాభై ఏళ్ళు పూర్తి చేసుకుంటండుది. చాలా మంది సూపర్‌స్టార్లు, అగ్రశేణి, సాంకేతిక నిపుణులు కలిసి పనిచేస్తున్న ఇంత పెద్ద ప్రాజెక్ట్‌ను దేశం ఎన్నడూ చూడలేదు. దర్శకుడు నాగ్ అశ్విన్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రపంచ స్థాయి నిర్మాణ ప్రమాణాలతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టెక్నికల్‌గా ఈ సినిమా నెక్ట్స్ లెవల్‌లో ఉండబోతోంది. జనవరి 12, 2024న సంక్రాంతి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కీర్తి సురేష్, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ యాక్షన్ థ్రిల్లర్ పూజా కార్యక్రమం

ఒకే ఒక జీవితం, సుల్తాన్, ఖైదీ, ఖాకీ వంటి విలక్షణమైన, విజయవంతమైన చిత్రాలు అందించిన నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్‌పిక్చర్స్, కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో తెలుగు, తమిళ ద్విభాషా యాక్షన్ థ్రిల్లర్‌ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి నూతన దర్శకుడు గణేష్‌రాజ్ దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ ఫిమేల్ ఒరియంటెడ్ కథ ఎక్స యిటింగ్ స్కీన్ ప్లే, ట్విస్ట్‌లు, టర్న్‌లు, అత్యుత్తమ సాంకేతికతతో ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స పీరియన్స్‌ని ఇవ్వనుంది. కీర్తి సురేష్



సరికొత్త పాత్రలో ప్రేక్షకులు, అభిమానులని అలరించనున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఈ రోజు చెన్నూలో గ్రాండ్‌గా జరిగాయి. కీర్తి సురేష్, నిర్మాతలు ఎస్.ఆర్.ప్రకాష్‌బాబు, ఎన్.ఆర్. ప్రభు, దర్శకుడు గణేష్ రాజ్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చిత్రానికి మాధేష్ మాణికం, సినిమాటోగ్రాఫర్ కాగా, జె.వి.మణికంద, బాలాజీ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఆర్ట్స్ డైరెక్టర్ శక్తీ వెంకట్‌రాజ్, యాక్షన్ డైరెక్టర్‌గా పీసీ స్టంట్స్ పని చేస్తున్నారు. ఈ చిత్రం గురించి నిర్మాణ ఎస్.ఆర్.ప్రభు మాట్లాడుతూ ఈ చిత్రం థ్రిల్లింగ్ కథనం, అత్యుత్తమ సాంకేతికతతో సరికొత్త అనుభూతిని ఇస్తూ అందరినీ అలరిస్తుంది అన్నారు.

# విజయ్ దేవరకొండ, సమంత ఖుషి సినిమా షూట్ పూర్తి..

## శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు...సెప్టెంబర్ 1న వరల్డ్ వైడ్ రిలీజ్

విజయ్ దేవరకొండ, సమంత నటిస్తున్న చిత్రం ఖుషి, పాన్ ఇండియాగా రాబోతున్న ఈ మూవీ ని శివ నిర్వాణ తెరక్కిస్తున్నారు. ఈ సినిమా మీద ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాను సెప్టెంబర్ 1న రిలీజ్ చేయబోతున్నారు. షూటింగ్‌ను చకచకా చేస్తూ వచ్చిన చిత్రం ఇప్పుడు అప్డేట్ ఇచ్చింది. ఖుషి సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఈ



మేరకు మేకర్లు అప్డేట్ ఇచ్చారు. అలానే పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా షూటింగ్‌కు సమాంతరంగా జరుపుతూ వచ్చారు. ఇప్పటికే 70శాతం పనులు పూర్తయ్యాయి. హిషామ్ అబ్దుల్ వాహబ్ అందించిన రెండు పాటలు సోషల్ మీడియాలో శ్రోతలను అలరిస్తున్నాయి. ప్రేమికులంతా కూడా పాడుకునేలా రొమాంటిక్, మెలోడీ పాటలను రిలీజ్ చేసిన చిత్రయూనిట్...వాటితో అందరినీ ఆకట్టుకుంది. సెప్టెంబర్ 1న ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ్, మళయాల, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు.



# రెయిన్‌బో..తొలి షెడ్యూల్ పూర్తి

రష్మిక మందన ప్రధాన పాత్రలో రూపొందుతున్న తెలుగు తమిళ ద్విభాషా రోమాంటిక్ ఫాంటసీ ఎంటర్ టైనర్ రెయిన్‌బో. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈ చిత్రంలో దేవ్‌మోహన్ మరో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. నూతన దర్శకుడు శాంతరూబన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం తొలి షెడ్యూల్ షూటింగ్‌ని పూర్తి చేసుకుంది. కోడైకెనాల్‌లో తమిళనాడు పరిసర ప్రాంతాల్లో కీలక సన్నివేశాలన్ని చిత్రీకరించారు. ఇప్పుడు రెయిన్‌బో సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌కి సిద్ధమౌతోంది. త్వరలోనే సెకండ్ షెడ్యూల్ ప్రారంభమౌతుంది.

# తెలంగాణ మంత్రి తలసానిచే నా..నీ ప్రేమకథ..ట్రైలర్ లాంచ్

శ్రీనివాస్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం నా..నీ ప్రేమ కథ కారుణ్య చౌదరి కథానాయిక. పోత్నాక్ శ్రవణ్‌కుమార్ ఎంటర్ ట్రైన్‌మెంట్స్ పతాకంపై పోత్నాక్ శ్రవణ్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా తెలంగాణ సినిమాటో గ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నా..నీ ప్రేమ



కథ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ట్రైలర్ అద్భుతంగా ఉంది. హీరోగా దర్శకునిగా అముద శ్రీనివాస్ మంచి ప్రతిభను కనబరిచారు. ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమా ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకముంది. నటీనటులు అంతా మంచి ప్రతిభ కనబరిచారు అందరికీ శుభాభినందనాలు తెలిపారు.

## హీరో విశాల్, దర్శకుడు హరి కాంబినేషన్‌లో

# భారీ చిత్రం షూటింగ్ ప్రారంభం

తామిరభరణి, పూజై సూపర్ హిట్‌ల తర్వాత హీరో విశాల్, దర్శకుడు హరి కలసి చేస్తున్న భారీ చిత్రాన్ని స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సౌత్ సంయుక్తంగా నిర్మిస్తుంది. ఇన్వెనియో ఆరిజిన్ అలంకార్ పాండియన్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇంకా టైటిల్ పెట్టని ఈ సినిమా పూజా కార్యక్రమం ఈ రోజు గ్రాండ్‌గా జరిగింది. ఈ రోజు నుంచి



రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభమైయింది. చెన్నై, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో చిత్రీకరణ జరుపుకోనుంది. ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్, మ్యూజిక్ అందిస్తున్నారు. విశాల్‌కి ఇది 34వ సినిమా. స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్, జీ స్టూడియో సౌత్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఇన్వెనియో ఆరిజన్ అలంకార్ పాండియన్ సహానిర్మాత. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ఇంకా టైటిల్ ఖరారు కాలేదు. ఇంట్రస్టింగ్ రేసీ స్కీన్‌ప్లే తో చిత్రాలను తీయడంలో నిపుణుడు దర్శకుడు హరి. యాక్షన్ ప్యాక్డ్ పాత్రలు చేయడంలో విశాల్ పేరుపొందారు. ఇంతకు ముందు వీరి కలయికలో పూజై తామిరభరణి, చిత్రాల బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. ఈ కత్త చిత్రానికి ప్రముఖ నటీనటులు సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

# కమర్షియల్ అంశాలున్న మూవీ అన్నపూర్ణ ఫోటో స్టూడియో

చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన సినిమా అన్నపూర్ణ ఫోటో స్టూడియో మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు. ఈనెల 21న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను తెలియజేశారు నిర్మాత యష్ రంగినేని. వర్ధన్ దేవరకొండ గారి ద్వారా నాకు చెందు పరిచయం. చెందు దగ్గర మంచి కథ ఉంది వినమని ఆయనే చెప్పారు. చెందు చెప్పిన కథ నాకు బాగా నచ్చింది. మూడేండ్ల కిందట ఇదంతా జరిగింది. చెందు చెప్పిన కథలోని పల్లెటూరి నేపథ్యం, టర్న్‌లు, ట్విస్ట్‌లు నచ్చాయి. చెందు చెప్పిన కథలోని పీరియాడిక్ నేపథ్యం, కోనసీమ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ ఆకట్టుకుంది. మనం ఈ సినిమా చేస్తున్నాం అని అతనితో చెప్పాను. 2022ఆగస్టులో సినిమా షూటింగ్ ప్రారంభించాం. ఈ కథను సాధ్యమైనంత ఆసక్తికరంగా ఎలా చూపిద్దాం అని సినిమా ప్రారంభించేప్పుడు చెందుతో



**నిర్మాత యష్. రంగినేని**

డిస్కస్ చేశాను. ఆ వారం రిలీజయ్యే సినిమాల్లో మన సినిమాలో ఏదో ఒక కొత్తదనం ఉండాలి, అందుకు ఏం చేయాలో చర్చిం చాం. చెందు కథలోని స్కీన్ ప్లేను ఆసక్తికరంగా రాస్తారు. చెందు లాంటి దర్శకుడు దొరకడం మా లక్ అనుకోవాలి. ఎందుకంటే ఎంత బడ్జెట్‌లో సినిమా చేయాలని, వృథా ఖర్చు ఎలా తగ్గించాలి అనే విషయంలో అతనికి స్పష్టత ఉంది. చైతన్య రావ్ మంచి నటుడు, చూడ్డానికి బాగుంటాడు. ఈ సినిమాలో బాగా పర్మార్మ్ చేశాడు. గోదావరి యాసలో పర్ఫెక్ట్‌గా తన క్యారెక్టర్ చేశాడు. అలాగే లావణ్య కూడా బాగా నటించింది.

# ఇలాంటి వేడుకను నిర్వహించడం ఇదే మొదటి సారి

ప్రియదర్శి, కావ్య కళ్యాణ్‌రాజ్, సుధాకరరెడ్డి మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా బలగం. దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మించిన ఈ సినిమాకు వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి ప్రపంచ వ్యాప్తంగా వంద అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి. ఈ సందర్భంగా విశ్వ విజయ శతకం ఈవెంట్‌ను నిర్వహించారు. దిల్‌రాజు మాట్లాడుతూ...నేను ఎన్నో వంద రోజుల ఫంక్షన్‌లు చూశాను...వంద కోట్ల పోస్టర్‌ను చూశాను. కానీ మొదటి సారి

**బలగం.. విశ్వవిజయ శతకం ఈవెంట్‌లో దిల్‌రాజు**

ఇలా వంద అవార్డుల పంక్షన్‌ను చూస్తున్నాం. ఈ కథను మా దగ్గరకు తీసుకొచ్చిన వేణుకి, వేణుని మా దగ్గరికి తీసుకొచ్చిన ఈస్ట్ డిస్ట్రిబ్యూటర్ శివరాంకు థ్యాంక్స్. వేణు వెళ్ళి శివరాంకు కథ ఎందుకు చెప్పాడో...ఆయన నా దగ్గరకు ఎందుకు తీసుకొచ్చాడో..బలగం ఈ రోజు ఇంత పెద్ద హిట్ అయిందంటే కారణం వాళ్ళే. వేణుతో పని చేసిన టీంకు థ్యాంక్స్. సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. చిన్న సినిమా అయినా కూడా మనసుకు హత్తుకుని పని చేశారు. వాళ్ళందరికీ థ్యాంక్స్. నటనటులందరికీ థ్యాంక్స్. వాళ్ళంతా నటించలేదు. జీవించారు. అందుకే ఇంత అద్భుతమైన విజయం వచ్చింది. అందుకే వంద అంతర్జాతీయ అవార్డులు వచ్చాయని అన్నారు. హన్షిత మాట్లాడుతూ...నేను, అన్న కలసి స్టార్ట్ చేసిన ప్రొడక్షన్‌లో చేసిన మొదటి సినిమా బలగం. ఇంత పెద్ద విజయం సాధిస్తుందని అనుకోలేదు అని అన్నారు. వేణు యెల్దండి మాట్లాడుతూ, మూ



లాల్లోంచి రాసుకున్న కథ, అంతే సహజంగా తీయాలని అనుకున్నాను. అందుకే ప్రపంచంలో ఉన్న సినిమాలన్నీ చూశాను. అవార్డులు వచ్చిన సినిమాలు చూశాను. కానీ నా సినిమాకే వంద అవార్డులు వచ్చాయి. బలగం సినిమాకు మొదటి హీరో దిల్‌రాజు. ఆయన నమ్మడం వల్లే ఈ సినిమా స్టార్ట్ అయింది. నా దృష్టిలో ఆయనే హీరో. చిన్న సినిమాను నమ్మి పెద్ద ఎత్తున తీసుకెళ్ళారు. కావ్యా కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ...వంద రోజులు సినిమాలు ఆడటం అనేది మరిచిపోయాం. కానీ ఓ సినిమాకు వంద అవార్డులు రావడం అంటే మామూలు విషయం కాదు అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ...బలగం సినిమాతో అనుబంధం ఉన్న ప్రతీ ఒక్కరికీ థ్యాంక్స్. టీం వర్క్‌తోనే ఇలాంటి సక్సెస్ వస్తుందనేదానికి నిదర్శనం అన్నారు.

# స్పా తర్వాతా సంరక్షణ..



జుట్టురాలకుండా ఉండటానికి హెయిర్ స్పా ప్రయోజన కరమైన చికిత్స. ఇది దెబ్బతిన్న జుట్టును మరమ్మతు లు చేయడంలో సహాయపడుతుంది. అయితే చేయించుకున్న తర్వాతా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. స్పా చేయించుకున్నాక బయటకు వెళ్లేటప్పుడు దుమ్ము, ధూళి జుట్టుపై పడకుండా స్కార్ఫ్‌లను వాడండి.

పెద్దపళ్లు ఉన్న దువెన్నతో మాత్రమే దువ్వండి. వెంట్రుకలు తెగిపోకుండా, చిట్లిపోకుండా కాపాడుతుంది. స్పా తరువాత జుట్టు శుభ్రపరుచు కునేటప్పుడు షాంపూను కురులకు రాయకుండా నీళ్లలో కలపాలి. తక్కువ గాఢత కలిగిన కండిషనర్లను ఉపయోగించండి.

**ఇలా చేయొద్దు..** స్పా తర్వాత కనీసం రెండు మూడు రోజులు తలస్నానం చేయకూడదు. చేస్తే ప్రయోజనం ఉండదు. పోషకాలు అందవు.

- హెయిర్ స్టైలింగ్ సాధనాలను ఉపయోగించకూడదు. ఇవి కేశాలను మళ్లీ నిర్జీవంగా, పొడిగా మార్చేస్తాయి. సహజపద్ధతుల్లోనే జుట్టును ఆరబెట్టుకోవాలి. ఒకవేళ వీటిని ఉపయోగించాల్సి వస్తే అలోవెరా జెల్ లేదా కండిషనర్ ను రాశాక వాడొచ్చు.
- నూనెలు రాయకూడదు. ప్యాక్‌లు, మాస్క్‌లు వేయకూడదు. స్పా చూసిన సమయంలో కురులను డీప్‌కండిషనింగ్ చేస్తారు. కాబట్టి కొన్ని రోజులు వీటికి దూరంగా ఉండాలి. ❑

# చిరుధాన్యాలు.. సరిగానే తింటున్నారా?



వేడిని దూరం చేసి బరువును తగ్గిస్తాయి. దీర్ఘకాలిక అనారోగ్యాలు లేకుండా చేస్తాయి. చిరుధాన్యాలను ఎంచుకోవడానికి ఇలాంటి కారణాలెన్నో! అందుకే చాలామంది అమ్మాయిలు, మహిళలు తమ, ఇంట్లో వారి డైట్‌లో వీటిని చేరుస్తున్నారు. అయితే ఈ ప్రయోజనాలన్నీ దక్కాలంటే వాటిని సరైన పద్ధతిలో తీసుకోవాలంటున్నారు పోషకాహార నిపుణులు.

❖ ఒంటికి మంచిది అన్న మాట నిజమే కానీ.. కాలానికి తగ్గట్టుగా వీటి ఎంపికా ఉండాలి. ఉదాహరణకు మొక్కజొన్న తేలిగ్గా జీర్ణమవుతుంది. అయితే వేడినీ పుట్టిస్తుంది. కాబట్టి వేసవిలో దీనికి దూరంగా ఉండాలి. రాగి, కొర్ర జొన్న, సామలు, అరికెలను ఎంచుకుంటే చలవ చేస్తాయి. ❖ వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. గ్లుటెన్ ఉండదు. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎన్నో రకాల అనారోగ్యాలను దూరంగా ఉంచుతాయి. అయితే ఆరోగ్యానికి మంచిది కదాని పూర్తిగా వీటికే మారిపోవడం మంచిది కాదు. ఎసిడటీ, గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సంబంధ సమస్యలు వస్తాయి. అల్పాహారం వ్యాయామం తర్వాత స్నాక్స్. ఇలా తొలిరోజుల్లో కొద్దిమొత్తంలో తీసుకుంటూ క్రమంగా పెంచుకుంటూ వెళ్లడం ఉత్తమం.

❖ వీటిలోని గుణాలు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి, బరువును అదుపులో ఉంచుతాయి. అలాగని పూర్తిగా వివిధ చిరుధాన్యాలను తినేస్తే.. పప్పులో కాలేసినట్టే. తగ్గడం మాట అటుంచి, తీవ్ర పరిణామాలు ఎదురవొచ్చు. ఇంకా వీటిని బాగా నానబెట్టి, మొలక కట్టి తీసుకోవాలట. ఇవి కాలేయ, రొమ్ము క్యాన్సర్లను దూరం చేయగలవన్నదీ నిజమే. ❑



# తడిచిన బట్టల వాసన..

**వానకు తడిచిన బట్టల నుంచి వాసన రాకుండా ఇలా చేయండి..**

**ఇంటిప్స్...**

❖ వానా కాలంలో బట్టలను ఉతికాక కర్పూరం కలిపిన నీటిలో6 జాడించడం వల్ల దుస్తుల నుంచి దుర్వాసన రాకుండి ఉంటుంది.

❖ ఆరీ ఆరని దుస్తులను ఇస్త్రీ చేసినా అదోవిధమైన వాసన వస్తాయి. అందువల్ల దుస్తులు పూర్తిగా ఆరిన తర్వాతనే ఐరన్ చేయాలి.

❖ అల్మారాలో బట్టలను పెట్టేముందు అక్కడక్కడ కొన్ని కర్పూరం బిళ్లలు ఉంచాలి. దీనివల్ల చిమటల వంటి కీటకాలు చేరుండా ఉంటాయి. అంతే కాకుండా బట్టల్లో దుర్వాసన తొలగితుంది. ❑

# సత్కర్మఫలం



మంచి చేయబోతే చెడు జరిగిందంటారు కొందరు. మంచి చేస్తే మంచే జరుగుతుంది గానీ చెడు జరిగే అవకాశమే లేదు. కాకపోతే అప్పటికప్పుడు అది చెడుగా గోచరించవచ్చు అంతే. ఒక సారి శాతవాహనుడు వేటకు అడవిలోకి వెళ్ళాడు. త్రోవతప్పి ఏకాకి అవగా ఒక భిల్లు అతన్ని చూసి తన గుడిసెకు పిలుచుకొని పోయాడు. తనకైతాను వండుకొన్న ఆహారాన్ని రాజుగార్కి ఇచ్చి ఆకలి తీర్చాడు. నీరు ఇచ్చి ఆయన దప్పికను తీర్చాడు. గుడిసె చిన్న దవటం వల్ల రాజుగారికి అందులో నిద్రపోవటానికి చేతనైన ఏర్పాటు చేసి తాను బయట పడుకొన్నాడు. ఆ రాత్రంతా వర్షము కురిసింది. ఆ భిల్లు వర్షంలోనే పడుకొని అనారోగ్యం పాలై మరణించాడు. రాజు భిల్లునకు వైభవంగా అంత్యక్రియలు జరిపించాడు. దూరగ్రామంలో వున్న అతని భార్యను పిలిపించి ఆమె పోషణకు దండిగా ధనమిచ్చాడు. అయినా ఆయనకు మనశాంతి చిక్కలేదు. తన మూలంగా ఆ భిల్లు మరణించాడని తన ఆస్థానంలోని వరరుచికి చెప్పాడు. వరరుచి రాజును తనవెంట ఒక శ్రీమంతుని ఇంటికి తీసుకెళ్ళాడు. అప్పుడే ఆ శ్రీమంతునికి జన్మించిన శిశువును చూపించాడు. రాజు వింటుండగా వరరుచి ఆ నవ శిశువుతో నీవు ఎవరవు? ఎందు ఈ ఇంట్లో జన్మించావు? అని అడిగాడు ఆ శిశువు. నేనే ఆ భిల్లును. రాజుగార్కి చేసిన ఆ కాసింత సత్క్రియ వల్ల ఈ శ్రీమంతుని ఇంట్లో జన్మించానుని చెప్పాడు. ఇది శాతవాహనుని జీవితంలో జరిగిన సంఘటన దీని వల్ల ఏమి తెలుస్తుంది. మంచి పని చేసిన భిల్లుకే కాదు. ఆయన కుటుంబానికి మేలు కల్గింది. చెడుచేస్తే దాని ఫలితమూ అలాగే వుంటుందని గ్రహించి జీవించాలి.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# ఏకధాటిగా ఐదు రోజులు డాన్స్



డ్యాన్స్.. నిరంతరాయంగా ఎన్ని గంటలు చేయగలం? మహా అయితే గంట లేదా రెండు గంటలు! కానీ మహారాష్ట్రకు చెందిన పదహారేళ్ల సృష్టి సుధీర్ మాత్రం ఏక ధాటిగా ఐదు రోజులు నృత్యం చేసింది. ఎందుకో తెలుసా? గల గిన్నిస్ రికార్డును బద్దలు కొట్టడానికిః శాస్త్రీయ నృత్యంలో ఆరితేరిన ఆమె.. తన డ్యాన్స్ నైపుణ్యాల్ని, దేశ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయాలని కంకణం కట్టుకుంది. ఆ ఆలోచనతోనే ఏకంగా ప్రపంచ రికార్డుకే గురిపెట్టిన ఆమె.. ఇటీవే సఫలీకృతురాలైంది. 127 గంటలు ఏకధాటిగా డ్యాన్స్ చేసి.. 'లాంగెస్ట్ డ్యాన్స్ మారథాన్' (వ్యక్తిగత) విభాగంలో గిన్నిస్ రికార్డు సృష్టించింది. మరి, ఇంతటి సాహసం ఆమెకెలా సాధ్యమైంది? తెలుసుకుందాం..

సృష్టిది మహారాష్ట్రలోని లాతూర్. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతోన్న ఆమెకు చిన్న వయసు నుంచే కళలపై పట్టు ఎక్కువ. ముఖ్యంగా డ్యాన్స్, నటనపై మక్కువ చూపిన సృష్టి, రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో నిర్వహించిన నృత్య పోటీల్లో 70కి పైగా అవార్డులు గెలుచుకంది. అటు స్కూల్లోనూ, ఇటు పలు పోటీల్లోనూ ఏకపాత్రాభినయం చేస్తూ.. తన నటనతో సమాజంలోని వివిధ సమస్యలపై అందరిలో అవగాహన కల్పించేది.

**'లవని' డ్యాన్స్‌లో మేటి ...**సృష్టికి పలు భారతీయ శాస్త్రీయ, జానపద నృత్య కళల్లో ప్రవేశముంది. మహారాష్ట్రకు చెందిన జానపద నృత్య కళ అయిన 'లవని' అందులో ఒకటి. తొమ్మిది గజాల నౌవారీ చీర ధరించి.. సంప్రదాయబద్ధమైన పాటకు జానపద స్టెప్పులేయడం ఈ డ్యాన్స్ ప్రత్యేకత! ఈ నృత్య కళలో పట్టు సాధించిన ఆమె. రెండేళ్ల క్రితం ఇందులో అరుదైన రికార్డు సృష్టించింది. ఈ క్రమంలో ఏకధాటిగా 27 గంటల పాటు నృత్యం చేసి.. 'లాంగెస్ట్ లవనీ డ్యాన్స్ మారథాన్ (వ్యక్తిగత)' విభాగంలో 'ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్' కెక్కింది. గంటగంటకూ మూడు నిమిషాల విరామం తీసుకుంటూ అలుపు లేకుండా ఆమె చేసిన ప్రదర్శన అప్పట్లో వైరలైంది. ఆపై జాతీయంగా, అంతర్జాతీయంగా పలు డ్యాన్స్ ప్రదర్శనలతోనూ ఆకట్టుకుందీ మరాఠా డ్యాన్సర్.

**'గిన్నిస్' రికార్డే లక్ష్యంగా......** తన డ్యాన్స్ నైపుణ్యాల్ని తద్వారా దేశ శాస్త్రీయ నృత్య కళల ప్రాముఖ్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలన్న పట్టుదల సృష్టిలో ఎక్కువ. ఇదే ఆమెను ఇటీవల 'గిన్నిస్' రికార్డే లక్ష్యంగా బరిలోకి దిగేలా చేశాయి. స్థానికంగా తన కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ డ్యాన్స్ మారథాన్‌లో.. ఏకధాటిగా ఐదు రోజుల పాటు నృత్యం చేసింది సృష్టి. ఈ డ్యాన్స్ మారథాన్‌లో భాగంగా.. 127 గంటల పాటు కథక్ నృత్యాన్ని



ప్రదర్శించిందామె. తద్వారా 'లాంగెస్ట్ డ్యాన్స్ మారథాన్' విభాగంలో గత గిన్నిస్ రికార్డును బద్దలుకొట్టి.. సరికొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఈ రికార్డు నేపాల్‌కు చెందిన 18 ఏళ్ల అమ్మాయి బందానా పేరిట ఉంది.

**15 నెలల కృషికి ఫలితమిది !....**డ్యాన్స్‌పై ఎంత పట్టున్నా, సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో ఉన్నా.. రోజుల తరబడి నృత్యం చేయడమంటే మాటలు కాదు. నిద్ర, విశ్రాంతిని త్యాగం చేసి మరీ ఈ సాహసంచేయాల్సి ఉంటుంది. అయితే ఇందుకోసం 15 నెలల పాటు శ్రమించానంటోంది సృష్టి. 'దేశ నృత్య కళను విశ్వవ్యాప్తం చేసినందుకు సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ రికార్డు కోసమే ఎప్పట్నుంచో కలలు కంటున్నా. సుమారు 15 నెలల నుంచీ దీని కోసం సన్నద్ధమయ్యా. నిద్రను అదుపు చేసుకోవడానికి మా తాతయ్య సూచనలు మేరకు యోగనిద్ర సాధన చేశాను. రాత్రి 10కి పడుకొని ఉదయాన్నే 3 గంటలకు నిద్ర లేచేదాన్ని. రోజూ ఆరు గంటలు డ్యాన్స్ సాధన, మూడు గంటలు వివిధ రకాల వ్యాయామాలు సాధన చేశాను. ఇక ఈ 127 గంటల డ్యాన్స్ మారథాన్‌లో భాగంగా.. కొన్ని గంటలకోసారి ఐదు నిమిషాల పాటు విరామం తీసుకునేదాన్ని. అది కూడా అర్ధరాత్రి సమయంలోనే! రోజంతా ఉత్సాహంగా ఉండడానికి విరామ సమయాల్లో కొబ్బరి నీళ్లు, చాక్లెట్.. వంటివి తీసుకునేదాన్ని తొలి నాలుగు రోజులు ఎంతో యాక్టివ్‌గా ఉన్నా. కానీ ఐదో రోజు మాత్రం నీరసించిపోయా. శరీరం బిగుసుకు పోయినట్లు, కాళ్లలో నొప్పులు వేధించాయి. అయినా మానసిక స్థైర్యంతో లక్ష్యాన్ని పూర్తి చేశా. నేను చేసిన కఠోర సాధనే ఈ సమయంలో నాకు బాగా ఉపయోగపడింది. అలాగే నా విజయంలో అమ్మానాన్నలు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారం ఎంతో! అంటూ చెప్పుకొచ్చిందీ డ్యాన్సర్. ❑

## చెలి చిట్కా



గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి. ❑

# చినుకుల వేళ.. చిన్నారుల కోసం !





వర్షాకాలం వచ్చిందంటే మనకి తలనొప్పే! పిల్లలను నీటిలో తడవకుండా తీసుకురావాలని మనమెంత ప్రయత్నిస్తామో..వాళ్లంత తడవడానికి చూస్తారు. దీనికితోడు షూకి అంటే బురద, నానిన వాళ్లతో మనకొచ్చే తిప్పలు ఇంతా అంతా కాదు. ఈ రెయిన్ షూ తెప్పించండి. బురద అంటినా శుభ్రంగా కడిగేయొచ్చు. పిల్లల కాళ్లు నీటికి నానతాయన్న బెంగా ఉండదు. పైగా వాళ్లు మెచ్చేలా వివిధ డిజైన్లలోనూ దొరుకుతున్నాయి. బాగున్నాయి కదూ !















# పిల్లల ముందు ఇలా చేయొద్దు !

భార్యాభర్తల మధ్య గొడవలు సాధారణం. అలాగని ప్రతిసారీ పిల్లల ముందు గొడవ పడుతుంటే మాత్రం వారి చిన్ని మనసులపై ప్రతికూల ప్రభావం పడొచ్చని హెచ్చరిస్తున్నారు నిపుణులు.




**1. ఆ తర్వాతే..** తొలి గురువులు తల్లిదండ్రులే కాబట్టి.. వారి ప్రవర్తన, అలవాట్లను పిల్లలు అనుసరించే అవకాశం ఉంది. అందుకే, క్రమశిక్షణ మొదట మీరే అలవాటు చేసుకోవాలి. వారికి ఏం చెబుతున్నారో దాన్ని మొదట మీరు పాటించండి. వారి ముందు మాట తూలడం, దూషించడం, అసభ్యకరమైన పదాలు వాడటం వంటివి మానేయండి. ఎలాంటి సమస్యనైనా కూర్చుని పరిష్కరించుకోవచ్చనే విషయాన్ని వారికి అర్థమయ్యేలా చెప్పండి. కోపాన్ని, ఇతర భావోద్వేగాలను ఎలా అదుపు చేసుకోవాలో తెలియచెబితే చాలు.. ఈ తరహా ఒత్తిడికి దూరంగా ఉండగలరు.

**2. అబద్ధాలు వద్దు...** కొన్ని విషయాలను దాచడానికి పిల్లల ముందే అబద్ధాలాడటం, వారితోనూ వాటిని చెప్పించడం చేస్తుంటారు. ఒక్కసారి ఈ తీరు అలాటైతే ఈ విషయాన్ని చాలా తేలిగా తీసుకుంటారు. అంతేకాదు, వారు చేసే పొరపాట్లను కప్పిపుచ్చుకోవడానికి దీన్నే ఆయుధంగా వాడే ప్రమాదమూ ఉంది.

**3. ఆ ప్రవర్తన వద్దు..** కొందరు బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల ఎదుట ఒకలా.. వారి వెనుక మరోలా ప్రవర్తిస్తుంటారు. వారి పనుల్నీ, ఆహార్యాన్నీ, అలవాట్లనీ ఎగతాళి చేస్తుంటారు. దీనివల్ల వారికేమవుతుందో పక్కన పెట్టండి. ఈ తీరు మీ గౌరవాన్ని తగ్గించడమే కాదు. మీ పిల్లల్లో చెడు ఆలోచనలను నాటుతుంది. వారు భవష్యత్తులో మీ ద్గరా ఇలా చేసే అవకాశమూ ఉంది. ❑

# ఈ పదార్థాలతో పొట్ట ఆరోగ్యానికి చేటే..



మన శరీరంలో పొట్ట ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యం ఉంది పొట్టను సెకండ్ బ్రెయిన్ అని అంటుంటారు. ఎందుకంటే మన మెదడులో ఒక ఆలోచన వస్తే మొదట స్పందించేది పొట్ట మాత్రమే. అందుకే ఒత్తిడికి లోనైనప్పుడు కడుపు ఇబ్బందిగా మారుతుంది. ఎవరిమీదనైనా కోపం వస్తే ఎసిడిటీ వస్తుంది. కాబట్టి పొట్ట ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యమివ్వాలంటున్నారు నిపుణులు. అయితే మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలు పొట్ట ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని అంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందామా..

**చక్కెర పదార్థాలు...** పొట్టలో మంచి బ్యాక్టీరియాతో పాటు చెడు బ్యాక్టీరియా కూడా ఉంటుంది. మంచి బ్యాక్టీరియా తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో కీలకపాత్ర వహిస్తుంది. కానీ, చెడు బ్యాక్టీరియా వల్ల గ్యాస్ అల్సర్లు వంటి సమస్యలు వస్తుంటాయి. అయితే చక్కెర అధికంగా ఉండే పదార్థాలను తీసుకోవడం వల్ల పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియాకు నష్టం కలిగించి చెడు బ్యాక్టీరియా వృద్ధికి దోహదం చేస్తుంటుందని నిపుణులు అంటున్నారు. దీనివల్ల పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. కాబట్టి, పొట్టలోని బ్యాక్టీరియాను అస్తవ్యస్తం చేయగల సామర్థ్యం ఉన్న రిఫైన్డ్ షుగర్, చక్కెర అధికంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండడం మంచిదని సూచిస్తున్నారు.

**కృత్రిమ చక్కెరలు ..** చక్కెర అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచిది కాదన్న కారణంతో కొంతమంది వాటికి బదులుగా కృత్రిమ చక్కెరలను ఆహారంలో చేర్చుకుంటారు. అయితే ఇవి రోగ నిరోధక శక్తిపై ప్రభావం చూపిస్తుంటాయి. పొట్ట ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావం చూపించడమే కాకుండా పొట్టలోని మంచి బ్యాక్టీరియాను అసమతుల్యం చేస్తుంటాయి. కాబట్టి, వీటికి కూడా దూరంగా ఉండడం మంచిది.



**ఎక్కువగా ఫ్రై చేస్తే....** చాలామంది ఎక్కువగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలను తినడానికి మక్కువ చూపిస్తుంటారు. ఇవి జీర్ణమవ్వడానికి అధిక సమయం పడుతుంది. దానివల్ల పొట్ట ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావం చూపిస్తుంటాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండడం మంచిది.

**అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్....** కొంతమంది ప్యాకేజ్డ్ ఫుడ్ తినడానికి మక్కువ చూపిస్తుంటారు. ఈ ఆహార పదార్థాల్లో ఉప్పు, చక్కెర, కొవ్వు పదార్థాలు అధిక మోతాదులో ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల పొట్టలోని బ్యాక్టీరియాను అసమతుత్యం చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటికి కూడా దూరంగా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు.



# పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ అథ్లెట్

## లాంగ్‌జంప్‌లో రజతం సాధించిన మురళి




**న్యూఢిల్లీ:** బ్యాంకాక్ వేదికగా జరుగుతున్న ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు పలు పతకాలుసాధించారు. భారత స్టార్ లాంగ్‌జంపర్ మురళి శ్రీశంకర్‌కు ఈపోటీల్లో రజతం దక్కింది. తనఅద్భుతమైన ప్రదర్శనతో పతకంతోపాటు 2024 ప్యారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు బెర్త్ ఖరారుచేసుకున్నాడు. ఇలా ఖరారుచేసుకున్న తొలి భారత ట్రాక్ అండ్‌ఫీల్డ్ అథ్లెట్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో భారత అథ్లెట్లు ఒక స్వర్ణం, మూడు రజతాలు, ఒక కాంశ్యంతో కలిపి ఐదు పతకాలు సాధించారు. పురుషుల లాంగ్‌జంప్‌లో యు టాంగ్ లిన్ చైనీస్ తైపీ 89.40 మీటర్లు దూకి స్వర్ణం సాధిస్తే 24 ఏళ్ల మురళి 8.37 మీటర్లు దూకి రెండోస్థానంలోనిలిచాడు. ప్యారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలంటే 8.27 మీటర్లు జంప్‌చేయాలి. దాన్ని మురళి దాటేయడంతో ఆతనికి ఒలింపిక్స్ బెర్త్ ఖరారయింది. ఇక 4-400 మిక్స్‌డ్ రిలేలో రాజేశ్ ఐశ్వర్య, జాకోబ్, వెంకటేశన్‌తోకూడిన భారత బృందం అద్భుత ప్రదర్శనచేసింది. ఈరేసును కేవలం మూడు నిమిషాల 14.70 సెకన్లలోపూర్తిచేసి ఈ బృందం స్వర్ణం సాధించింది. అలాగే పురుషుల హైజంప్‌లో సర్వేష్ అనిల్ రజతంతో ఆకట్టుకున్నాడు. హెప్టాథ్లాన్‌లో స్వప్న బర్మన్ రజతం సాధించింది. పురుషుల 400 మీటర్ల హార్డిల్స్‌లో మూడోస్థానంలోనిలిచిన సంతోష్ కాంస్యపతకం సాధించాడు. 100 మీటర్ల హార్డిల్స్‌లో తెలుగు అథ్లెట్ యర్రా జిజ్యోతి స్వర్ణం సాధించింది. అదేజోరులో 200 మీటర్ల రేసులోకూడా ఫైనల్స్ చేరింది.

# పాక్‌జట్టుకు భారత్‌ముస్లింలు సైతం మద్దతు

## మాజీ క్రికెటర్ నవీద్ ఉల్ హాసన్

**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డే వరల్డ్‌కప్‌లో దాయాదులమధ్యపోరుపై ఉత్కంఠ పెరుగుతోంది. ఎవరు సత్తా చూపిస్తారు ఎవరు గెలుస్తారన్న అంచనాలు ఇప్పటికే బెట్టింగ్‌లోకి మారాయి. వన్డే వరల్డ్‌కప్‌లో ఇప్పటివరకూ భారత్ పాక్‌లు ఏడుసార్లు పోటీపడి అన్నింటా మెన్ఇన్‌బ్లూ విజయం సాధించింది. ఈసారి కూడా అదేరికార్డుకోసం చూస్తోంది. అక్టోబరు 15న అహ్మదాబాద్ మోడీ స్టేడియంలోజరిగే మ్యాచ్‌లో రసవత్తర పోటీ ఉంటుంది. అయితే ఈసందర్భంగా మాజీ క్రికెటర్‌రాణా నవీద్ ఉల్ హాసన్ మాట్లాడుతూ భారత్‌లో మ్యాచ్‌జరిగితే అక్కడి ముస్లింలు మాకే మద్దతిస్తారని వ్యాఖ్యలుచేసాడు.

ఇండియాలో మ్యాచ్‌జరిగితే కచ్చితంగా టీమిండియానే ఫేవరేట్ అవుతుందనడంలో సందేహంలతేదు. అయితే పాకిస్థాన్ జట్టుకూడా బలంగా ఉంది. టీమిండియాకి అక్కడప్రేక్షకుల సపోర్టు ఉండొచ్చు కానీ భారత్‌లోని ముస్లింలు మొత్తం తమ జట్టుకే మద్దతిస్తారని అనానడు. భారతముస్లింలు పాకిస్థాన్‌కు గతంలో కూడా చాలాసార్లు మద్దతిచ్చారు. నేను అక్కడ రెండు సిరీస్‌లు ఆడాను. హైదరాబాద్, అహ్మదాబాద్‌లో చాలామంది ముస్లింలు పాకిస్థాన్‌కు మద్దతిస్తారని 45 ఏళ్ల నవీద్ ఉల్ హాసన్ అనడం వివాదాస్పదం అయింది. ఏడేళ్లపాటు పాక్‌జట్టులో ఉన్న హాసన్ టీమిండియాతో 18 మ్యాచ్‌లు ఆడాడు.

# నువ్వు హ్యాపీనా నాన్నా!

## సెంచరీ తర్వాత తండ్రికి యశస్వీజైస్వాల్ ఫోన్

**రోసేరు(డొమినికా):** వెస్టిండీస్ తొలిటెస్టులో సెంచరీచేసి ఆతర్వాత కూడా అరంగేట్రంలోనే 171 పరుగులతో ఆకట్టుకున్న యువ బ్యాటర్ యశస్వీజైస్వాల్ జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. నిరుపేద కుటుంబంనుంచి వచ్చిన జైస్వాల్ ఈ ఘనతసాధిస్తే ఆ కుటుంబం ఎంత సంతోషిస్తుంటేప్రత్యేకించి చెప్పనవసరంలేదు.



టెస్టు అరంగేట్రంలో సెంచరీచేసిన 17వ భారత్‌క్రికెటర్‌గా నిలిచాడు. ఆతడి తండ్రి భూపేంద్ర స్పందిస్తూ ఉద్వేగభరితం అయ్యాడు. సెంచరీచేసిన ఉదయమే తనకు కాల్‌చేసాడని, ఇద్దరం కూడా ఏం మాట్లాడలేక కన్నీటిపర్యంతం అయ్యామని అన్నాడు. విండీస్‌లో మ్యాచ్‌ముగిసే సమయానికి భారత్‌లో టైమ్ తెల్లవారు ఝామున 2.30 గంటలు అవుతుంది. సెంచరీరోజున నాకు ఫోన్‌చేసాడు. కనీళ్లు ఆగేలుద. నేనుకూడా ఏడ్చేసాను చాలాసేపు జైస్వాల్ ఏమీ మాట్లాడలేకపోయాడు. చివరకు నువ్వు హ్యాపీనా నాన్నా అని అడిగాడని భూపేంద్ర చెప్పాడు. ఐపిఎల్‌తో గుర్తింపు తెచ్చుకున్న జైస్వాల్ ఈ ఏడాది సూపర్‌ఫామ్‌తో టీమిండియాలోకి దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుకూడా అందుకున్నాడు.



# మళ్లీ వస్తా.. వింబుల్డన్ సాధిస్తా

## కన్నీటితో గ్రీట్‌చేసిన రన్నరప్ జ్యాబేర్

**వింబుల్డన్:** టెన్నిస్‌క్రీడలో వింబుల్డన్ చరిత్రలో 60 ఏళ్ల తర్వాత ఛాంపియన్‌గా నిలుసూనంత అన్‌సీడెడ్ ప్లేయర్ 24 ఏళ్ల మార్కెటా వొంద్రుసోవా సరికొత్త రికార్డుసాధించింది. రన్నరప్‌గా నిలిచిన ట్యూనీషియా టెన్నిస్‌స్టార్ జ్యాబేర్ గత ఏడాదికూడా రెండోస్థానంలోనే నిలిచింది. తీవ్ర నిరాశచెందిన జాబెర్ మ్యాచ్ తర్వాత కోర్టులోనే తీవ్రంగా విలపించింది. గత ఏడాది వింబుల్డన్ ఫైనల్స్, తర్వాత జరిగిన యుఎస్ ఓపెన్ ఫైనల్‌లో జాబెర్ పరాజయం పాలయింది. ఈసారి వింబుల్డన్ సింగిల్స్‌టైటిల్‌ను సాధించాలన్న జ్యాబెర్ కల కలగానే మిగిలిపోవడంతో ఆమె కన్నీరుమున్నీరయింది. మ్యాచ్ తర్వాత ఆమె మాట్లాడుతూ ఎప్పటికైనా వింబుల్డన్ టైటిల్ సాధిస్తా. మరింత ఆత్మవిశ్వాసంతో మరోసారి వస్తా. ఎట్టిపరిస్థితుల్లోను వెనుకంజవేయనని మీకు వాగ్దానంచేస్తున్నా అంటూ కళ్లల్లోనుంచి వస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ చెప్పింది. ఛాంపియన్‌గా నిలిచిన వొంద్రుసోవాకు అభినందనలు తెలిపింది. టైటిల్‌కు చేరువగా వచ్చిన జ్యాబెర్‌కు ప్రేక్షకులు అండగా నిలిచారు. ఫైనల్‌లో జాబెర్ చూపించిన పోరాటానికి ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. దీనితో జ్యాబెర్ మరింతగా ఉద్వేగానికి లోనయింది.

# పాక్ శ్రీలంకసిరీస్‌లో చెలరేగిన ఏంజెల్లో మాథ్యూస్

**కొలంబో:** గాలే వేదికగా ఆదివారం ప్రారంభం అయిన శ్రీలంక పాకిస్థాన్ సిరీస్‌లో ఏంజెల్లో మాథ్యూస్, ధనంజయ డిసిల్వాలు రికార్డుసాధించారు. 2మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం శ్రీలంకలో పర్యటిస్తున్న పాకిస్థాన్ గాలే వేదికగా జరిగిన తొలిటెస్టులో ఒక మోస్తరుప్రదర్శన చేసింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆరువికెట్ల నష్టానికి 242 పరుగులుచేసింది. వెటరన్ ఆల్‌రౌండర్ ఏంజెల్లో మాథ్యూస్ 64, ధనంజయ డిసిల్వ 94 పరుగులుచేసి నాటౌట్ అర్థశతకాలతో రాణించారు. లంక ఇన్నింగ్స్‌లో నిషాన్ మధుష్క నాలుగు, కుశాల్ మెండిస్ 12, దినేశ్ చండీమాల్ ఒకే ఒక్కపరుగుతో విఫలం అయ్యారు. దిముత్ కరుణరత్నే 29, సధీర సమరవిక్రమ 36, ఓమోస్తరు స్కోర్లుచేసారు. పాక్ బౌఇలర్లలో షాహీన్ ఆఫ్రిది మూడు వికెట్లు




తీయగా నసీంషా అగ్రార్ అహ్మద్, అఘా సల్మాన్ తలో వికెట్‌తీసారు. వర్షం కారణంగా తొలిరోజు కేవలం 65.4 ఓవర్లు ఆటమాత్రమే సాధ్యం అయింది. తొలిరోజు ఆటలో మూడు వికెట్లు తీసిన షాహీన్ ఆఫ్రిది టెస్టుల్లో 100 వికెట్ల క్లబ్‌లో చేరాడు. 23 ఏళ్ల ఆఫ్రిది 26 టెస్టుల్లో 102 వికెట్లుతీసాడు. ఇక లంక ఆల్‌రౌండర్ ఏంజెల్లో మాథ్యూస్ దిగ్గజ క్రికెటర్ల జాబితాలోచేరాడు. పాక్ శ్రీలంకమధ్య టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసిన ఐదో ఆటగాడిగానిలిచాడు. కుమార సంగక్కర 2911, యూనిస్‌ఖాన్ 2286, జయవర్ధనే 1687, ఇంజమామ్ ఉల్‌హక్ 1559 వరుసగా నాలుగుస్థానాల్లో ఉన్నాడు. వీరి తర్వాత మాథ్యూస్ 1522పరుగులతో ఐదోస్థానంలోనిలిచాడు.

# బంగ్లాచేతిలో భారత్ ఉమన్ ధమాల్

## తొలిమ్యాచ్‌లో 40 పరుగుల తేడాతో బంగ్లా గెలుపు




**మీర్పూర్:** టి20 సిరీస్ గెలిచి జోరుమీదున్న టీమిండియా మహిళా జట్టుకు షాక్ తగిలింది. మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లాదేశ్ చేతిలో తొలి ఓటమి ఎదురయింది. ఢాకా వేదికగాజరిగిన మొదటి వన్డేలో భారత్‌పై బంగ్లాదేశ్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 44 ఓవర్లకు కుదించిన మ్యాచ్ డక్‌వర్త్ లూయీస్ పద్ధతిలో జరిగింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ 152 పరుగులకు ఆలౌట్ అయింద. ఇకెప్టెన్‌నిగర్ సుల్తానా 39, ఫర్గానా హక్ 27 పరుగులతో పర్వాలేదనిపించారు. భారత బౌఇలర్లు అమన్‌జోత్‌కౌర్‌నాలుగు, దేవికా వైద్య రెండు దీప్తిశర్మ ఒక వికెట్‌తీసారు.

153 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే దెబ్బతగిలింది. ఓపెనర్ స్మృతి మంధాన 11 పరుగులతో వేగంగా ఆడతామనియత్నించి పెవియన్‌కు పోయింది. కెప్టెన్ హర్మన్ ఐదు పరుగులకే విఫలం అయింది. ఇక దీప్తిశర్మ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. చివరికి భారత్ 35.5 ఓవర్లలోనే 113 పరుగులకే ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్ మరుపా అక్తర్ 4/29, రెబయాఖన్ 3/30తో వికెట్లు తీసారు. భారత్ పతనానికి కీలకంగా పనిచేసారు. నహీదా అక్తర్, సుల్తానాలు చెరో వికెట్‌తీసారు. దీనితో మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లా 1-0 ఆధిక్యంలోకి దూసుకువెళ్లింది. రెండో వన్డే మ్యాచ్ జులై 19న ఢాకా వేదికగాజరుగుతున్నది.

# ఉత్కర్ష్ బ్యాంకు ఐపిఒకు భారీ డిమాండ్..

**ముంబై, జులై 16:** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) భారీగా డిమాండ్ వచ్చింది. చివరి రోజు భారీ సంఖ్యలో ఐపిఒకు దరఖాస్తు చేసుకున్నారు. ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 101.91 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఉత్కర్ష్ ఎస్ఎఫ్‌బి ఈ సంవత్సరం 100 రెట్ల




కంటే ఎక్కువ సబ్‌స్క్రిప్షన్‌ను పొందిన రెండో ఐపిఒగా నిలిచింది. దీనికి ముందు ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ గత నెలలో 106.06 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. తదనంతరం ఈ స్టాక్ 94శాతం ప్రీమియంలో లిస్ట్ అయింది. గ్రే మార్కెట్లో ఉత్కర్ష్ ఎస్ఎఫ్‌బి షేర్లు దాని ఇష్యూ ధర రూ.25 ప్రీమియంతో ట్రేడవుతోంది. ఈ స్టాక్ జులై 24న లిస్ట్ అయ్యే అవకాశం ఉంది. 12,05,43,477 షేర్ల ఇష్యూ పరిమాణంతో పోలిస్తే ఉత్కర్ష్ ఎస్ఎఫ్‌బి 12,28,46,22,600 బిడ్‌లను అందుకుంది. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల 124.85 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ (ఎన్ఐఐలు) 81.64 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేసిన వాటా 72.10 రెట్లు బుక్ అయింది. ఉద్యోగులకు రిజర్వ్ చేసిన వాటా 16.58 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. అరిహంత్ కేపిటల్ మార్కెట్స్ 'లాంగ్ టర్మ్ కోసం సబ్‌స్క్రైబ్' రేటింగ్‌ను కేటాయించింది. కంపెనీ 2023లో అసాధారణమైన పనితీరును ప్రదర్శించింది. 'ఈ ఇష్యూ 1.12 రెట్లు అందుబాటులో ఉంది. దీర్ఘకాలిక దృక్పథంతో పాటు ఆరోగ్యకరమైన లిస్టింగ్ లాభాలతో ఇష్యూకి 'సభ్యత్వం వహించాలని' మేము ఇన్వెస్టర్లను సిఫార్సు చేస్తున్నాము. ఆశావాద మార్కెట్ సెంటిమెంట్‌లతో, పెట్టుబడిదారులు 25 శాతం కంటే ఎక్కువ లిస్టింగ్ లాభాలను పొందినట్లయితే, పేర్కొన్న రోజు లాభాలను బుక్ చేసుకోవాలని మేము సిఫార్సు చేస్తున్నామన్నారు.

# సెన్కో గోల్డ్ లిస్టింగ్ ఇన్వెస్టర్లకు బూస్ట్

**ముంబై, జులై 16:** ఇటీవల స్టాక్ మార్కెట్లోకి అడుగుపెడుతున్న అనేక ఐపిఒలు దుమ్ము రేపుతున్నాయి. ఇన్వెస్టర్లకు తొలిరోజు నుంచే ఊహించని లాభాలను అందిస్తున్నాయి. శుక్ర వారం మార్కెట్లో లిస్ట్ అయిన సెన్కో గోల్డ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు సంచలనాలు సృష్టిస్తున్నాయి. బిఎస్ఇలో కంపెనీ షేర్లు ఏకంగా 35.96 శాతం ప్రీమియంతో అంటే రూ.41 వద్ద జరిగింది. ఐపిఒలో షేర్లు ఎలాట్ అయిన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.114 లాభం వచ్చింది. దీనికి ముందు మార్కెట్లోకి వచ్చిన ఐడియా ఫోర్జ్, సైయంట్ కంపెనీల ఐపిఒలు కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తెచ్చిపెట్టాయి. సెన్కో గోల్డ్ ఐపిఒ 41.96 శాతం ప్రీమియంతో ట్రేడయింది. ఈ ఐపిఒ జులై 4న ప్రారంభమైంది. పెట్టుబడిదారులకు జులై 6, 2023 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. సెన్కో గోల్డ్ ఐపిఒ ధరను ఒక్కో షేరుకు రూ.301 నుంచి రూ.317గా కంపెనీ నిర్ణయించింది. సెన్కో గోల్డ్ ఐపిఒ లాట్ పరిమాణం 47 షేర్లుగా ఉంది. అందు వల్ల ఒక లాట్ షేర్ల కోసం అప్లై చేయడానికి రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,899 ఇన్వెస్ట్ చేశారు. సెన్కోగోల్డ్ ఐపిఒకు ప్రారంభ రోజు ఇన్వెస్టర్ల నుంచి పెద్దగా స్పందన రాలేదు. అయితే మరుసటి రోజు కొనుగోలు చేసేందుకు డిమాండ్ భారీగా కనిపించింది. ప్రారంభ రెండు రోజుల్లో సబ్‌స్క్రిప్షన్ వరుసగా 0.75రెట్లు, 2.85 రెట్లుగా నమోదైంది. ముఖ్యంగా సెన్కో గోల్డ్ ఐపిఒ చివరి రోజున 77.25 రెట్లు సబ్ స్క్రైబ్ చేయబడింది.




# విప్రో టెక్కీల జీతాల పెంపు వాయిదా

**ముంబై, జులై 16:** దేశంలోని టాప్ ఐటి కంపెనీ లు వరుసగా తమ తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగులు కంపెనీ ప్రకటించే హైక్స్ గురించి ఎదురుచూస్తున్నారు. అయితే కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయం టెక్కీలను నిరాశకు గురి చేస్తోంది. విప్రో తన ఉద్యోగుల జీతాల పెంపు నిర్ణయాన్ని 3వ త్రైమాసికానికి వాయిదా వేసినట్లు ప్రకటించింది. అంటే గతేడాది సెప్టెంబర్‌లో ఇచ్చిన జీతాల పెంపును ఈ యేడాది అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. విప్రో ఇప్పటికే సెప్టెంబర్‌లో డెలివరీని ఆలస్యం చేసింది. కానీ ఇప్పుడు దానిని డిసెంబర్ త్రైమాసికానికి వాయిదా వేసింది. విప్రో మేనేజ్‌మెంట్ తన లాభాల మార్జిన్ స్థాయిలను మెరుగు పరచడానికి, ఉద్యోగుల జీతాల ఖర్చులను తగ్గించడానికి ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదటి త్రైమాసికానికి ఉద్యోగులకు వారి వేరియబుల్ వేతనంలో 80శాతం పొందుతారని సీనియర్ హెచ్ఆర్ హెడ్ వెల్లడించారు. ఇది వివిధ టీమ్స్‌కి మారుతుంటుందని తెలుస్తోంది. విప్రో మొత్తం ఉద్యోగుల సంఖ్య మార్చి త్రైమాసికంతో పోలిస్తే జూన్ త్రైమాసికంలో దాదాపు 8,812 మందిని జోడించింది. దీంతో మొత్తం కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2,49,758కి చేరుకుంది. త్రైమాసిక కాలంలో విప్రో అట్రిషన్ రేటు 19.4 శాతం నుంచి 17.3 శాతానికి తగ్గింది. మార్కెట్లోకి ఇతర టెక్ దిగ్గజాలైన హెచ్‌సి ఎల్, ఇన్ఫోసిస్ కూడా జీతం పెంపు, వేరియబుల్ పే అమౌంట్ పై కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. జులై మొదటి వారంలో జీతాల పెంపుదల గురించి ఇన్ఫోసిస్ ఇంకా ప్రకటించ లేదు.




# స్విగ్గీ చేతికి లింక్ లాజిస్టిక్స్..

**ముంబై, జులై 16:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థగా ఉన్న స్విగ్గీ, తాజాగా మరో రిటైల్ లాజిస్టిక్స్ కంపెనీని కూడా కొనుగోలు చేసింది. దేశంలోని భారీ రిటైల్ మార్కెట్లోకి ఫుడ్ అగ్రిగేటర్ స్విగ్గీ ప్రవేశించనుంది. ఇందుకోసం రిటైల్ లాజిస్టిక్స్ కంపెనీ లింక్ లాజిస్టిక్స్ లిమిటెడ్‌ను కైవసం చేసుకుంది. అయితే ఎంత మొత్తానికి కొనుగోలుచేసిందో మాత్రం వెల్లడించ లేదు. సహ వ్యవస్థాపకులు, సిఇఒ శేఖర్ భేండే నేతృత్వంలోని లింక్ స్వతంత్ర కంపెనీగానే కొనసాగుతుందని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. బ్రాండ్-ఫస్ట్, టెక్-లీడ్ ఆపరేటింగ్ మోడల్‌తో రిటైల్ లాజిస్టిక్స్ విభాగంలో లింక్ ప్రత్యేక స్థానం సాధించింది. పలు ఎఫ్ఎంసిజి బ్రాండ్‌లతో విజయ వంతంగా దూసుకుపోతోంది' అని సిగ్గీ సిఇఒ శ్రీహర్ష మెజెటీ వెల్లడించారు. సప్లైచైన్, లాజిస్టిక్స్‌లో మా అనుభవంతో లింక్ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తద్వారా రిటైల్ కస్టమర్లు కూడా మెరుగైన సేవలు అందుకునే అవకాశం లభిస్తుందన్నారు.




## వాణిజ్యం

# క్షీణించిన ముడి చమురు ధరలు

**ముంబై, జులై 16:** అంతర్జాతీయ మార్కెట్లో శనివారం ముడి చమురు ధరలు కొంతమేరకు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడాయిల్, డబ్ల్యుటిఐ క్రూడాయిల్ రెండూ రెడ్ మార్క్‌లో ట్రేడవుతున్నాయి. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.91 శాతం భారీ క్షీణతతో 75.42 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.83 శాతం క్షీణతతో 79.87 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. కొన్ని నగరాల్లో మాత్రమే ధరల్లో మార్పులున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో పెట్రో డీజిల్ ధరలు తెలుసుకుందాం. చెన్నైలో పెట్రోల్ డీజిల్ ధర తగ్గింపు కనిపిస్తోంది. శనివారం పెట్రోల్‌పై 11 పైసలు, డీజిల్‌పై 9 పైసలు మేర తగ్గింది. పెట్రోల్ రూ.102.63, డీజిల్ ధర రూ.94.24చొప్పున లభిస్తున్నాయి. ఇది కాకుండా, దేశ రాజధాని ధరల్లో ఎలాంటి మార్పులు లేవు. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా నమోదయ్యాయి. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.106.31, డీజిల్ ధర రూ.94.27గా ఉంది. కోల్‌కతాలో కూడా ఇంధన ధరలు స్థిరంగా ఉన్నాయి. ఇక్కడ పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76గా ఉన్నాయి. ఇక హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82గా ఉంది.




# 22% క్షీణించిన భారత్ ఎగుమతులు!

**న్యూఢిల్లీ, జులై 16:** ఈ యేడాది జూన్ నెలకు సంబంధించి భారత్ సరుకుల ఎగుమతులు 22శాతం పడిపోయి రూ.2.71 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇది వరుసగా ఐదో నెలలో క్షీణత కావడం విశేషం. అలాగే దిగుమతులు 17.48శాతం తగ్గి రూ.4.36 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాలను విడుదల చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, సమీక్షించిన నెలలో సరుకుల వాణిజ్య లోటు స్వల్పంగా తగ్గి రూ.1.81 లక్షల కోట్ల నుంచి రూ.1.65 లక్షల కోట్లకు తగ్గింది. అంతకుముందు నెలలో సరుకుల ఎగుమతులు రూ.2.87 లక్షల కోట్లుగానూ, దిగుమతులు 4.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ప్రధాన మార్కెట్లలో డిమాండ్ మందగించడం, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో అధిక ద్రవ్యోల్బణం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల దేశ ఎగుమతులపై ప్రభావం కనబడిందని వాణిజ్య కార్యదర్శి తెలిపారు. ఇక గత నెలలో సేవల ఎగుమతులు రూ.2.22 లక్షల కోట్లు, దిగుమతులు 1.30లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయని గణాంకాలు పేర్కొన్నాయి.




# 39% పెరిగిన వంటనూనె దిగుమతులు!

**న్యూఢిల్లీ, జులై 16:** ఆర్థిక డిమాండ్ కారణంగా భారత వంటనూనెల దిగుమతి జూన్‌లో 39.31 శాతం పెరిగి 13.11 లక్షల టన్నులకు చేరుకుందని పరిశ్రమ సమాఖ్య సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోయేసియేషన్ (ఎస్ఇఎ) వెల్లడించింది. గతేడాది జూన్‌లో 9.41 లక్షల టన్నుల వంటనూనె దిగుమతులు జరిగాయి. దేశవ్యాప్తంగా వంటనూనె ధరలు గణనీయంగా తగ్గడంతో గిరాకీ తిరిగి పెరిగిందని, స్థానికంగా మెరుగైన లభ్యత ఉన్నప్పటికీ దిగుమతులు పెరిగాయని ఎస్ఇఎ తెలిపింది. సమీక్షించిన నెలలో ముడి పామాయిల్ దిగుమతులు 3.48 లక్షల టన్నుల నుంచి 4.66 లక్షల టన్నులకు చేరుకుంది. పామాయిల్‌లో ఆర్‌బిడి పామోలిన్ దిగుమతులు 85 వేల టన్నుల నుంచి 2.17 లక్షల టన్నులకు పెరిగాయి. అయితే పొద్దుతిరుగుడు నూనె దిగుమతులు 2.95 లక్షల టన్నుల నుంచి 1.90 లక్షల టన్నులకు తగ్గాయి. ఇక ఇండోనేషియా నుంచి పామాయిల్ దిగుమతులు 4.76 లక్షల టన్నులు పెరిగాయని, మలేషియా వాటా 1.54 లక్షల టన్నులుగా ఉందని ఎస్ఇఎ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.